సత్యం, సమర్థత, విశ్వసనీయత
WWW.SAKSHYAM.COM
# సాక్ష్యం
తెలుగు దినపత్రిక
సంపుటి: 17 | సంచిక: 148
పేజీలు: 08 | వెల: రూ.2:00
హైదరాబాద్ | మంగళవారం 26 మే 2026
Published from Hyderabad, Vijayawada.

## అట్టహాసంగా పద్మ పురస్కారాలు

**పలువురికి అవార్డులు అందచేసిన రాష్ట్రపతి**

**కార్యక్రమంలో ప్రధాని మోడీ, అమిత్ షాల హాజరు**



న్యూఢిల్లీ,మే25(సాక్ష్యం): భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో సోమవారం పద్మ అవార్డుల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. దేశంలోని

మిగతా 2 లో..



## ఎన్‌టీఏ తీరుపై సుప్రీం అసంతృప్తి

**గత ఘటనల నుంచి గుణపాఠం నేర్చుకోని ఎన్‌టిఎ**

**సుప్రీంకోర్టు ధర్మాసనం అసహనం**

**నీట్ ప్రవేశ పరీక్షాపత్రం లీక్ కేసు..**

న్యూఢిల్లీ,మే25(సాక్ష్యం): దేశవ్యాప్తంగా దుమారం రేపిన నీట్ ప్రశ్నపత్రం లీక్ వ్యవహారంపై సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఎన్ని ఆదేశాలు జారీ చేసినా.. గత పేపర్ లీక్ ఘటనల నుంచి నేషనల్

మిగతా 2 లో..



## తాజ్‌మహల్ సందర్శించిన మార్కో రుబియో

**గంటన్నరపాటు అక్కడ గడిపిన రుబియో జంట**

న్యూఢిల్లీ,మే25(సాక్ష్యం): అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో తాజ్‌మహల్ అందానికి ఫిదా అయ్యారు. భారత్ పర్యటనలో భాగంగా

మిగతా 2 లో..



## హైదరాబాద్ మెట్రోకు భారీ ఆర్థిక ఊరట

**రూ.13,600 కోట్ల రుణ సదుపాయానికి ఒప్పందం**

హైదరాబాద్,మే25(సాక్ష్యం): హైదరాబాద్ మెట్రో రైలుకు భారీ ఆర్థిక ఊరట చేకూరింది. ఇండియన్ రైల్వే ఫెనాన్స్ కార్పొరేషన్‌తో (ఐఆర్ఎఫ్‌సీ) హైదరాబాద్ మెట్రో కీలక రీఫైనాన్సింగ్ ఒప్పందం

మిగతా 2 లో..



# మొండిచేయి

- ధాన్యం సేకరణలో సహకరించని కేంద్రం
- ఈ యేడు మొక్కజొన్న అధికంగా దిగుబడి
- మద్దతు ధరలు పెంచి చేతులు దులుపుకుంటోంది
- కనీసం 30శాతం కూడా ధాన్యం సేకరించడం లేదు
- తెలంగాణలో విద్యారంగం పటిష్టతకు కఠిన చర్యలు
- లెఫ్ట్ నేతలతో భేటీలో సిఎం రేవంత్ వివరణ
- కార్మికుల కనీస వేతనం పెంచడంపై సీపీఐ అభినందన



హైదరాబాద్,మే25(సాక్ష్యం): కేంద్ర ప్రభుత్వం మద్దతు ధరలు పెంచడమే తప్ప పంటలను కొనుగోలు చేయడం లేదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఘాటుగా విమర్శించారు. కనీసం 30 శాతం ధాన్యం కూడా సేకరించడం లేదన్నారు. రాష్ట్రంలో రైతులు పండించిన ప్రతి గింజా కొనుగోలు చేస్తున్నామని చెప్పారు. రాష్ట్ర సచివాలయంలో సీపీఎం, సీపీఐ బృందాలు వేర్వేరుగా సీఎంతో సమావేశమయ్యాయి. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు నేతృత్వంలో ఆయా పార్టీ నేతలు సీఎం రేవంత్‌తో భేటీ అయ్యారు. సుదీర్ఘ కాలం పెండింగ్‌లో ఉన్న కార్మికుల కనీస వేతనాల పెంపు నిర్ణయం తీసుకోవడంపై నేతలు సీఎం రేవంత్‌కు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు, మూసీ ప్రక్షాళన, విద్యారంగ అంశాలపైనా వారి మధ్య చర్చ జరిగింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల కారణంగా హమాలీలు వారి స్వస్థలాలకు వెళ్లడంతో ఇక్కడ కొరత

మిగతా 2 లో..

**ఆడబిడ్డల ఆశీస్సులతోనే**

## ప్రజా ప్రభుత్వం

- కోటి మంది మహిళను కోటీశ్వరులను చేస్తాం
- ఆదానీ, అంబానీలను మించి పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి
- మహిళా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక మార్కెట్లు
- సోలార్ పవర్, పెట్రోల్ బంకుల ఏర్పాటుతో ఎదగాలి
- రుణపరిమితి రూ.5 లక్షల నుండి రూ.10 లక్షలకు పెంచుతున్నాం
- రైస్ మిల్లులు, గోడౌన్లు, ప్లాస్టిక్ పార్కులు ఏర్పాటుకు సహకారం
- మహిళా సంఘాలతో నేరుగా మాట్లాడిన సిఎం రేవంత్ రెడ్డి
- వర్చువల్‌గా 8వేల స్వయం సహాయక భవనాలకు శంకుస్థాపన

హైదరాబాద్,మే25(సాక్ష్యం): తెలంగాణ ఆడబిడ్డల ఆశీస్సులతోనే ఈ ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, 2034 నాటికి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే తమ అల్టిమేట్ టార్గెట్ అని సీఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. వారు ఆర్థికంగా ఎదిగి ఆదానీ, అంబానీలను మించాలని ఆకాంక్షించారు. తెలంగాణలో మహిళా సాధికారత, ఆర్థిక అభ్యున్నతే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం మరో

మిగతా 2 లో..

## బీఆర్ఎస్ వచ్చాక 24 గంటల తాగునీరిస్తాం

- ప్రతి ఇంటికీ మంచి నీరు అందించి తీరుతాం
- నగరంలో ఒక్క ఇందిరమ్మ ఇల్లు ఒక్కటూనా కట్టారా
- అలా చూపిస్తే రాజకీయాల నుంచి తప్పకుంటా
- సర్ ప్రక్రియతో జాగ్రత్తగా ప్రజలు ఉండాల్సిందే
- కూకట్‌పల్లి కార్యకర్తల భేటీలో బీఆర్ఎస్ నేత కేటీఆర్

హైదరాబాద్,మే25(సాక్ష్యం): బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే హైదరాబాద్ సిటీలో 24 గంటల తాగునీటిని సరఫరా చేస్తామని మాజీమంత్రి కెటిఆర్ అన్నారు. 24 గంటల కరెంట్ ఇచ్చిన తీరుగానే ప్రతి ఇంటికి మంచి నీరు అందిస్తామని స్పష్టం చేశారు. తెలంగాణకు 24 గంటల కరెంట్ ఇచ్చింది కేసీఆరే అని.. హైదరాబాద్ లో 24 గంటల తాగునీరు ఇచ్చేది కూడా కేసీఆరే అని వెల్లడించారు.



మిగతా 5 లో..

## నేషనల్ హైవే అథారిటీకి దక్కని ఊరట

**రైతులకు మద్దతుగా సుప్రీం తీర్పు**

న్యూఢిల్లీ,మే25(సాక్ష్యం): భూ వివాదంలో నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియాకు సుప్రీం కోర్టులో ఊరట దక్కలేదు. తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై 'స్టే' ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. భూములు కోల్పోయిన యజమానులు పెంచిన నష్ట పరిహారాన్ని విత్‌డ్రా చేసుకోవచ్చని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. తెలంగాణ హైకోర్టు ఆర్డర్‌పై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు ససేమిరా అంది. యాదాద్రి – వరంగల్ నేషనల్ హైవే భూసేకరణ వివాదంలో భూ యజమానులకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఈ నిర్ణయం తీసుకుంది. దీంతో హైకోర్టు ఆదేశాలు యథాతథంగా సుప్రీంకోర్టు ఉంచినట్లు అయింది.దాంతో రైతులకు భారీ ఉపశమనం

మిగతా 5 లో..

**నాలుగోసారి పెరిగిన**

# పెట్రో ధరలు

**పెట్రోల్‌పై రూ.2.61, డీజిల్‌పై రూ.2.71 పెంపు**



న్యూఢిల్లీ,మే25(సాక్ష్యం): దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు మళ్లీ పెరగడంతో ప్రజలపై ఆర్థిక భారం మరింత పెరిగింది. ప్రభుత్వ రంగ చమురు సంస్థలు తాజా ధరల సవరణలో భాగంగా లీటర్ పెట్రోల్‌పై రూ.2.61, డీజిల్‌పై రూ.2.71 పెంచినట్లు వెల్లడించాయి. ఈ సవరించిన ధరలు సోమవారం నుంచి దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చాయి. ముఖ్యంగా గత పది రోజుల వ్యవధిలో ఇది నాలుగోసారి ఇంధన ధరలు పెరగడం గమనించదగ్గ విషయం. వరుస ధరల పెరుగుదలతో ఇప్పటికే ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు ఈ తాజా పెంపు మరింత భారంగా మారింది. గత పది రోజుల్లోనే పెట్రోల్, డీజిల్ ధరలు కలిపి లీటరుకు సుమారు

మిగతా 5 లో..

అంతరాయం లేని బ్యాంకింగ్ సేవల కోసం
**మీ KYCని అప్-టు-డేట్ ఉంచండి**



**ఒకవేళ మీ KYC వివరాల్లో మార్పులేమీ లేకుంటే,**
పత్రం/ఆన్‌లైన్ బ్యాకింగ్/మొబైల్ బ్యాకింగ్/ఎటిఎం/మీ మొబైల్ నంబర్/ఇమెయిల్ ద్వారా మళ్లీ ఒకసారి KYC కోసం స్వీయ - ప్రకటనను మీ బ్యాంకు లేదా బిజినెస్ కరస్పాండెన్స్ (బిసి ల) వద్ద సమర్పించండి.

**ఒకవేళ మీ KYC వివరాల్లో మార్పులు జరిగి ఉంటే,**
కొత్తగా మార్పు చేయబడిన వివరాలతో కూడిన ఏదైన ఒక పత్రం యొక్క కాపీని సమర్పించండి అవి: ఆధార్/ఓటరు ఐడి కార్డ్/NREGA జాబ్ కార్డ్ / డ్రైవింగ్ లైసెన్స్ / పాస్‌పోర్ట్ / జాతీయ జనాభా రిజిష్టరు ద్వారా జారీ చేయబడిన పత్రం.




**మీరు మీ సమీప బ్యాంకు శాఖను సందర్శించడం ద్వారా కూడా మీ KYCని అప్-టు-డేట్ చేసుకోవచ్చు.**

మరిన్ని వివరాలకు సందర్శించండి,
https://rbikehtahai.rbi.org.in/KYC
అధికారక వాట్సాప్ నంబర్లు
99990 41935 / 99309 91935

జనహితానికై జారీ చేయునది
భారతీయ రిజర్వ్ బ్యాంక్
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

# సంపాదకీయం

## కాంగ్రెస్, ఆప్ ఎజెండాతో కాక్రోచ్ పార్టీ

భారత రాజకీయాల్లో యువత ప్రవేశించాలి. నేతల అక్రమాలను ప్రశ్నించాలి. అక్రమాలను నిలదీయాలి. అక్రమార్కులను ఎండగట్టాలి. పాచిపోయిన విధానాలను తూర్పారా పట్టాలి. ఈ దేశానికి ఏది అవసరమో దానిని ఎజెండగా ముందుకు తీసుకుని రావాలి. కానీ యువత ఎందుకనో అచేతనంగా ఉంటోంది. ఓటు వేయడానికే బద్ధకిస్తోంది. జెన్ జి అంటూ వార్తలు వస్తున్నా..గట్టిగా నిలబడి రాజకీయ అవినీతిని నిలదీయడం లేదు. రాజకీయ అక్రమాలను నిలదీయడం లేదు. కానీ కాక్రోచ్ జనతా పార్టీ పేరుతో ఆన్‌లైన్ వేదికగా పుట్టుకు వచ్చిన ఓ పార్టీకి కోట్లల్లో లైక్‌లు కొడుతూ..వస్తున్నారు. నిజంగానే ఈ పార్టీ పెట్టిన వారు..దీని లక్ష్యం గురించి ఆలోచిస్తే..అసలు విషయం బయటపడుతుంది. పక్కాగా కాంగ్రెస్, ఆప్ పార్టీల ఎజెండాతో ఇది అవతరించింది. ఇందులో ప్రధాన ఎజెండాలో ఉన్న ఐదు హామీలు కాంగ్రెస్, ఆప్‌లవే అని చెప్పాలి. ఈ రెండు పార్టీల సూత్రధారులుగా అభిజిత్ అన్న వ్యక్తి అమెరికా నుంచి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ద్వారా ప్రకటించిన ఈ పార్టీ కేవలం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత యువతను బొద్దింకలతో, పరాన్నజీవులతో పోల్చడం వల్లే జెన్‌జీ గొంతెత్తిందని ప్రచారం చేస్తున్నారు. అయితే ఇక్కడ జస్టిస్ సూర్యకాంత ఏ సమయంలో ఎవరిని ఉద్దేశించి, ఎందుకు బొద్దింకులు, పరాన్న జీవులు అన్నాడో తెలుసుకోకుండా ఇష్టం వచ్చినట్లుగా బొద్దింకల పార్టీ అంటూ ప్రకటించడం, దానికి గొర్రెల్లాగా మద్దతు తెలపడం దారుణం. ఇది ఓ రకంగా కోర్టు ధిక్కరణ కిందకు వస్తుంది. కొందరు ఫేక్ సర్టిఫికెట్లతో లాయర్లుగా, ఆర్టిఐ కార్యకర్తల్లాగా సమాజం మీద పడి పోతున్నారన్న సందర్భంగా జస్టిస్ట్ సూర్యకాంత బొద్దింకలు పదాన్ని వాడారు. నిజంగానే జెన్‌జీ పోరాటం చేయాల్సిన సామాజిక రుగ్మతలు ఉన్నాయి. పాలకుల దుష్ట పన్నాగాలను దునుమాడాలి. మన విద్యావ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నందుకు గొంతెత్తాలి. మన వైద్యారోగ్య రంగాన్ని ప్రైవేటుకు తాకట్టు పెట్టినందుకు నిలదీయాలి. స్వాతంత్రోద్యమ కాలంలోనూ, ఆ తరవాత కూడా యువత దేశంలో కీలక భూమిక పోషించింది. అసోంలో విదేశీ చొరబాట్లకు వ్యతిరేకంగా అస్సాగణపరిషత్ చేసిన పోరాటం అనన్యసామాన్యం. ఇలాంటివి ఎన్నో ఉదాహరణలు ఉన్నాయి. తెలంగాణ తొలిదశ, మలిదశలోనూ యువతే కీలక భూమిక పోషించింది. అయితే ఇవన్నీ పక్కన పెట్టి కేవలం కాంగ్రెస్, ఆప్ గేమ్ ప్లాన్‌లో యువత పడిపోవడం దౌర్భాగ్యం. నిజానికి చట్టసభల్లో అటు పార్లమెంటులోనూ,ఇటు అసెంబ్లీల్లోనూ కొన్ని కుటుంబాలే ఏళ్లుగా పట్టుకుని వేళ్లాడుతున్నాయి. ఆప్ చరిత్ర ఎవరికీ తెలియనిది కాదు. అన్నా హజారే అవినీతి వ్యతిరేక ఉద్యమాన్ని హైజాక్ చేసుకుని వచ్చిన అరవింద్ కేజ్రీవాల్ అవినీతిలో కూరుకుపోయారు. ప్రజల్లో కల్పించిన ఆశలను వమ్ముచేశారు. అన్నా హజరానేనే మోసం చేసి మనముందు ఇప్పుడు నిలబడ్డాడు. ఇకపోతే గబ్బిలాల్లాగా చట్టసభల్లో తరతరాలుగా కొందరే పట్టుకుని వేలాడుతున్నారు. ఒకే కుటుంబం నుంచి కొందరే పార్లమెంట్ లేదా, అసెంబ్లీల్లో ఉంటున్నారు. పార్లమెంటులో సోనియా, రాహుల్, ప్రియాంక ఉన్నారు. ఒకే కుటుంబం నుంచి వీరు ముగ్గురూ ఎందుకు ఉండాలి. అమిత్ షా కొడుకు ఏం అర్హత ఉందని బిసిసి అధ్యక్షుడయ్యారు. ఇలాంటివి ప్రశ్నించాలి. చంద్రబాబు కుటుంబంలో చంద్రబాబు, లోకేశ్, బాలకృష్ణ, శ్రీభరత్, పురందేశ్వరిలు మాత్రమే ఎందుకు ఉండాలి. తెలంగాణలో వెంకటస్వామి ఇద్దరు కొడుకులు వివేక్, వినోద్‌లు ఎమ్మెల్యేలుగా ఉన్నారు. వివేక కొడుకు వంశీ ఎంపిగా ఉన్నారు. వీరంతా ఎస్సీ రిజర్వ్ కేటగిరీలో ఎంపికయ్యారు. మల్లు భట్టివిక్రమార్క బ్రదర్స్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఆయన భార్య పద్మవతిలు కూడా ఒకే ఇంటినుంచి ఎమ్మెల్యేలుగా ఉన్నారు. వీరే నాయకులా..ఇక వేరే వారు లేరా. తెలంగాణ ఉద్యమంలో యువత బలిదానాలు చేస్తే...కెసిఆర్, ఆయన కొడుకు, కూతురు, అల్లుడు, ఇంకా కొందరు బంధువులు తెలంగాణను భ్రష్టు పట్టించి దోచుకున్నారు. ఇలాంటి ఉదాహరణలు కోకొల్లుగా ఉన్నాయి. జెన్‌జీ అని చెప్పకుంటున్న యువత వీటిని నిలదీయాలి. కొందరే ఎల్లకాలం ప్రజాప్రతినిధులుగా ఎందుకు ఉండాలో అడగాలి. ప్రస్తుత డిజిటల్ యుగంలో రాజకీయాలను విశ్లేషించే విధానం పూర్తిగా మారిపోయింది. గతంలో తీవ్రమైన చర్చలు, వీధిపోరాటాల ద్వారా సాగిన రాజకీయ నిరసన నేడు సామాజిక మాధ్యమాల వేదికగా జరుగుతున్నది. మీమ్స్, పొలిటికల్ సెటైర్ల రూపంలో సాగుతున్నది. ఈ క్రమంలో జెన్–జీ యువత సృష్టించిన సరికొత్త వ్యంగ్యాస్త్రమే 'కాక్రోచ్ జనతా పార్టీ'. ఇది నిజమైన రాజకీయ పార్టీ కాకపోయినా ప్రస్తుత రాజకీయ వ్యవస్థలోని లోపాలను, నాయకుల అవకాశవాదాన్ని ఎండగట్టే విధంగా సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నది. అయితే ముందే చెప్పినట్లు దీని ఎజెండా కేవలం కాంగ్రెస్, ఆప్ ఎజెండగా నిలవడమే పెద్ద లోపభూయిష్టంగా ఉంది. అసలు సమస్యలు వదిలి రిటైర్డ్ జడ్జిలని ఎంపిలుగా తీసుకో, ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను నిలదీస్తాం వంటివన్నీ కాంగ్రెస్ ఎజెండా. సుమారు 145 కోట్ల ఈ దేశ జనాభాలో 65శాతానికి పైగా జనాభా 35ఏండ్ల లోపు ఉన్నవారే. అంటే ప్రపంచంలోనే అత్యధిక యువతను కలిగిన దేశమిది. ఈ దేశ భవిష్యత్తును నిర్ణయించాల్సింది వీరే. వీరే ముందుండి నడపాల్సిన అసవరం ఉంది. అపారమైన శక్తి కలిగిన ఈ దేశ యువతను తప్పుదోవ పట్టించేలా అభిజీత్ దీప్కే సామాజిక మాధ్యమాల వేదికగా కాక్రోచ్ జనతా పార్టీ ఏర్పాటుకు ముందుకు రావడం, యువతను ఆకట్టుకోవడం చేశాడు. అంతవరకు మంచిదే అయినా, ఆయన గతమంతా ఆప్‌లో పనిచేసిన అనుభవాన్ని మరువ రాదు. అధికార బీజేపీ, ప్రతిపక్ష కాంగ్రెస్‌లకంటే కూడా 1.6 కోట్ల ఫాలోవర్స్‌తో దేశంలోనే అతిపెద్ద ఫాలోయింగ్ ఉన్నట్లుగా తేలింది. దేశంలో ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా, ఏ సిద్ధాంతం గెలిచినా.. కొందరు నాయకులు మాత్రం తమ పదవులను, ఉనికిని కాపాడుకోవటానికి రాత్రికి రాత్రే అధికార పార్టీలోకి మారిపోతుంటారు. సిద్ధాంతాలు, విలువలతో సంబంధం లేకుండా ఎల్లప్పుడూ అధికారంలో కొనసాగే అవకాశవాద, ఫిరాయింపు నాయకులను ఈ బొద్దింకల పార్టీ నిలదీయగలిగితే మంచిదే. మన దేశ యువతరం ఆలోచనలు ఎంత ఉన్నతంగా ఆలోచనాత్మకంగా ఉన్నాయనేదానికి వారి కార్యాచరణ ముఖ్యం. సమాజంలో పెరుగు తున్న అవినీతిని, రాజకీయ అస్థిరతను సంస్కరించేందుకు యువత నడుం బిగించాలి. ప్రజాస్వామ్యంలో పాలకులను ప్రశ్నించటానికి, విమర్శించటానికి ఆరోగ్యకర మైన వేదిక అవసరం ఉంది. దేశంలో నిరుద్యోగాన్ని పెంచిపోషిస్తున్న పాలకులను ఎంతమాత్రం క్షమించ రాదు. వారు ఏ పార్టీ వారైనా నిలదీయల్సిందే. ప్రజల ముందు దోషులగా నిలబెట్టాల్సిందే. నీట్ పరీక్షా పత్రం లీకేజీపై కూడా నిలదీయాల్సిందే. నేర చరిత్రలేని నాయకులు చట్టసభల్లో ఉండాలి. దేశం కోసం పాటుపడేవారంతా ప్రశ్నించటం నేర్చుకున్నప్పుడే భారత ప్రజాస్వామ్యం బలపడుతుంది. ప్రశ్నించడం మంచిదే అయితే, అనేక అంశాలను ప్రశ్నించడం ఎజెండాగా చేసుకుంటే మంచిది. అంతే తప్ప మరో రాజకీయ పార్టీ సృష్టించిన వేదిక ద్వారా చేయడం మాత్రం సరికాదు.

## ఎన్‌టీఏ తీరుపై సుప్రీం అసంతృప్తి

**మొదటిపేజీ తరువాయి..**

టెస్టింగ్ ఏజెన్సీ ఎలాంటి గుణపాఠాలు నేర్చుకోలేదని అత్యున్నత న్యాయస్థానం అసహనం వ్యక్తంచేసింది. ఈ వ్యవహారంపై ఎన్‌టీఏతో పాటు కేంద్రం, సీబీఐకి నోటీసులు జారీ చేసింది. ఈ ఏడాది మే 3వ తేదీన దేశవ్యాప్తంగా జరిగిన నీట్ యూజీ 2026 పరీక్షకు సంబంధించిన ప్రశ్నపత్రం లీకవడం వివాదాస్పదమైన సంగతి తెలిసిందే. అంతకుముందు 2024లోనూ ఈ పరీక్ష పేపర్ లీక్ చోటుచేసుకుంది. దీంతో ఏటా ఈ ప్రవేశ పరీక్ష నిర్వహిస్తోన్న ఎన్‌టీఏపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలోనే వైద్య విద్య ప్రవేశపరీక్ష నిర్వహణ కోసం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీకి బదులుగా ఓ స్వతంత్ర సంస్థను ఏర్పాటుచేయాలని కోరుతూ ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై సోమవారం విచారణ జరిపిన న్యాయస్థానం.. ఎన్‌టీఏ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసింది. 'ఎన్‌టీఏ తమ వైఫల్యాల నుంచి ఎలాంటి పాఠాలు నేర్చుకోకపోవడం విచారకరం. ఈ అంశం గతంలోనూ సుప్రీంకోర్టును చేరింది. అప్పుడు మానిటరింగ్ కమిటీని ఏర్పాటుచేశాం. ఆ కమిటీ కొన్ని ప్రతిపాదనలు చేయగా.. వాటిని ఎన్‌టీఏ అంగీకరించింది. మరి వాటి అమలు కోసం ఎలాంటి చర్యలు చేపట్టారో మేం తెలుసుకోవాలనుకుంటున్నాం. ఆ వివరాలకు సంబంధించి గురువారం లోగా అఫిడవిట్ దాఖలు చేయండని ధర్మాసనం ఎన్‌టీఏను ఆదేశించింది. దీంతో పాటు ఈ పిటిషన్‌పై తమ స్పందన తెలియజేయాలంటూ కేంద్రం, సీబీఐకి కూడా సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది.

# మొండిచేయి

**మొదటిపేజీ తరువాయి..**

ఏర్పడిందన్నారు. మరోవైపు ఎండల తీవ్రత కారణంగా మధ్యాహ్నం సమయంలో పని జరగడం లేదని చెప్పారు. ధాన్యం కొనుగోళ్లపై నిరంతరం సమీక్షిస్తున్నట్లు తెలిపారు. సన్నవడ్లకు రూ.500 బోనస్ ఇచ్చి.. మొక్కజొన్నను మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నామని తెలిపారు.

మూసీ నిర్వాసితులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, స్థానికంగానే నివాసాలు మంజూరు చేస్తామని సీఎం స్పష్టం చేశారు. ఈ విషయంలో పార్టీలు రాజకీయం చేయడం తగదన్నారు. మూసీ పునరుజ్జీవం చేసి అద్భుతమైన పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. మూసీ కాలుష్యం నల్గొండ జిల్లా ప్రజలకు జీవన్మరణ సమస్యగా మారిందని, అక్కడ ఎదురవుతున్న పరిస్థితులను వివరించారు. ప్రభుత్వ విద్యను ప్రక్షాళన చేస్తున్నామని సీఎం చెప్పారు. విద్యా రంగంలో చేపడుతున్న కార్యక్రమాలను ఈ సందర్భంగా వారికి వివరించారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌ను ఏర్పాటు చేస్తున్నామని చెబుతూ.. రంగారెడ్డి జిల్లా ఆరుట్ల పాఠశాలను ఒకసారి సందర్శించాలని సీపీఎం నేతలను రేవంత్ కోరారు. నాణ్యమైన విద్య అందించే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామని.. దానిలో భాగంగా విద్యార్థులకు నాణ్యమైన బ్రేక్‌ఫాస్ట్, భోజనం అందిస్తున్నామని తెలిపారు.





## ఆడబిడ్డల ఆశీస్సులతోనే
# ప్రజా ప్రభుత్వం

**మొదటిపేజీ తరువాయి..**

చారిత్రాత్మక ఘట్టానికి శ్రీకారం చుట్టింది. ప్రజా పాలన, ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న మహిళా వారోత్సవాల సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సెక్రటేరియట్ నుంచి వర్చువల్ విధానంలో ఏకంగా 8,000 స్వయం సహాయక మహిళా సంఘాల భవనాలకు ఒకేసారి శంకుస్థాపన చేశారు. ఒకే రోజు ఇంత భారీ స్థాయిలో మహిళా భవనాలకు పునాది రాళ్లు వేయడం దేశంలోనే ఒక సంచలన నిర్ణయమని ముఖ్యమంత్రి అభివర్ణించారు. ఈ ఉన్నత స్థాయి వర్చువల్ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు సీతక్క, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస రెడ్డిలతో పాటు కీలక అధికారులు, మహిళా కమిషన్ చైర్మన్ గద్వాల్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా కోటీశ్వరులను చేసేందుకు ప్రభుత్వం రూపొందించిన భారీ రోడ్‌మ్యాప్‌ను ప్రకటించారు. రాష్ట్ర అభివృద్ధి మహిళల పురోగతితోనే ముడిపడి ఉందని నమ్మిన ప్రభుత్వం తమదని సీఎం స్పష్టం చేశారు. సాధారణంగా సోలార్ ఎనర్జీ అంటే అదానీ, అంబానీ వంటి కార్పొరేట్ దిగ్గజాలు గుర్తొస్తారని, కానీ తెలంగాణలో మహిళా సంఘాల ద్వారానే 1,000 మెగావాట్ల సోలార్ ఎనర్జీ ప్లాంట్లను ఏర్పాటు చేయిస్తున్నామని వెల్లడించారు. అలాగే రిలయన్స్ వంటి సంస్థలు చేసే పెట్రోల్ బంక్ వ్యాపారాలను సైతం ఇకపై మహిళా స్వయం సహాయక సంఘాల చేతుల్లో పెట్టబోతున్నామన్నారు. మహిళల వ్యాపార సామర్థ్యాన్ని పెంచేందుకు వీలుగా బ్యాంక్ లింకేజీ లోన్ల పరిమితిని రూ.5 లక్షల నుండి రూ.10 లక్షలకు పెంచుతున్నట్లు సీఎం ప్రకటించారు. ఇప్పటివరకు రూ.60 వేల కోట్ల బ్యాంక్ లింకేజీ లోన్లు అందించామని, సున్నా వడ్డీ రుణాల కోసం ప్రభుత్వం ఇప్పటికే రూ.1,390 కోట్లు చెల్లించిందని గుర్తు చేశారు. పెద్ద పెద్ద వ్యాపారులు అప్పులు ఎగ్గొట్టి పారిపోతున్న ఈ రోజుల్లో.. మహిళలు మాత్రం తీసుకున్న ప్రతి రూపాయిని నిక్కచ్చిగా చెల్లిస్తూ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. మహిళలు కేవలం చిన్న చిన్న వ్యాపారాలకే పరిమితం కాకుండా పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఇందుకోసం మండలాల్లో రైస్ మిల్లులు, గోడౌన్లు, ప్లాస్టిక్ పార్కులు ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వం 100 ఎకరాల వరకు ప్రభుత్వ భూములను కేటాయించడానికి సిద్ధంగా ఉందన్నారు. ఆడబిడ్డలు ప్రతి గింజకూ జవాబుదారీగా ఉంటారని, అందుకే ఇకపై మిల్లులు, గోడౌన్లలో ధాన్యం స్టాక్స్ పెట్టకుండా, మహిళా సంఘాలే నేరుగా వడ్లు కొనుగోలు చేసి బియ్యాన్ని ప్రభుత్వానికి ఇచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. దీనికోసం సున్నా వడ్డీతో బ్యాంక్ లింకేజీ రుణాలను మంజూరు చేస్తామన్నారు. కార్పొరేట్ మార్కెట్ రంగంలోకి మహిళలను తీసుకెళ్లేందుకు 'మహిళా శక్తి సూపర్ బాజార్ల'ను ఏర్పాటు చేయబోతున్నట్లు సీఎం వెల్లడించారు. ఈ సూపర్ బాజార్లలో రాష్ట్ర ప్రభుత్వం కూడా భాగస్వామిగా ఉంటుందని, పట్టణ ప్రాంతాల్లో వీటి ఏర్పాటు కోసం ప్రభుత్వ భూములను చాలా తక్కువ ధరకే లీజుకు ఇస్తామని చెప్పారు. ఇవి దేశంలోనే బెస్ట్ సూపర్ బాజార్లుగా, డీమార్ట్, బిగ్ బాజార్ల కంటే మిన్నగా క్వాలిటీ వస్తువులతో కస్టమర్లను ఆకట్టుకోవాలని ఆకాంక్షించారు. గత ప్రభుత్వం ఇచ్చిన చీరలు నాణ్యత లేక పంట పొలాల్లో పిట్టలను కొట్టడానికి ఉపయోగపడ్డాయని, కానీ తమ ప్రభుత్వం ఇస్తున్న ఇందిరమ్మ చీరలతో ఆడబిడ్డలు పాలపిట్టల్లా కనిపిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. త్వరలోనే పట్టణ ప్రాంతాల్లో కూడా చిలుక పచ్చ రంగులో ఇందిరమ్మ చీరలను పంపిణీ చేస్తామన్నారు. మహిళల అభ్యున్నతిని అడ్డుకోవాలని కొందరు కుట్రలు చేసి, ఉచిత బస్సు ప్రయాణం వద్దంటూ రెచ్చగొట్టినా వెనక్కి తగ్గలేదన్నారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కోసం ఇప్పటివరకు రూ.10 వేల కోట్లను ప్రభుత్వమే సంస్థకు చెల్లించిందని స్పష్టం చేశారు. మహిళలను బస్సులకు యజమానులను చేయాలనే లక్ష్యంతో 1,000 బస్సులను కొనుగోలు చేసి ఆర్టీసీకి అ÷–దదెకు ఇచ్చేలా ప్రోత్సహిస్తున్నామని, అందులో భాగంగానే జూన్ 5న పరేడ్ గ్రౌండ్స్ వేదికగా 553 బస్సులను ప్రారంభించబోతున్నామని సీఎం వివరించారు. ఇదే సమయంలో సొంత చెల్లెళ్లను ఇళ్ల నుంచి వెళ్లగొడుతున్న ప్రస్తుత రాజకీయ పరిణామాలపై ఆయన పరోక్షంగా స్పందిస్తూ, బయటకు వెళ్లగొట్టబడిన చెల్లెలు ఎలా శాపనార్థాలు పెడుతుందో అందరం చూస్తున్నామన్నారు.

## అట్టహాసంగా పద్మ పురస్కారాలు

**మొదటిపేజీ తరువాయి..**

వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన ప్రముఖులకు భారత ప్రభుత్వం.. దేశ అత్యున్నత పౌర పురస్కారాలైన పద్మవిభూషణ్, పద్మభూషణ్, పద్మశ్రీలను ప్రదానం చేసింది. ఈ ఏడాది మొత్తం 131 మందికి ఈ పురస్కారం దక్కగా.. వారిలో ఐదుగురు పద్మవిభూషణ్, 13 మంది పద్మభూషణ్, 113 మంది పద్మశ్రీలకు ఎంపికయ్యారు. తొలుత సోమవారం 60 మందికి ఈ పురస్కారాలు అందచేశారు. కార్యక్రమానికి ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షా తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణకు చెందిన ముగ్గురు ప్రముఖులు ఈ పురస్కారాల్ని అందుకోవడం రాష్ట్రానికి గర్వకారణంగా నిలుస్తోంది. వైద్య రంగంలో విశిష్ట సేవలందించిన ప్రముఖ వైద్యుడు జి.వెంకట్రావుకు, క్యాన్సర్ వైద్య సేవల్లో విశేష కృషి చేసిన డాక్టర్ పి.విజయ్ ఆనంద్ రెడ్డికి పద్మ గౌరవం లభించింది. అలాగే కూచిపూడి నృత్యకారిణి దీపికా రెడ్డికి పద్మ అవార్డు దక్కింది. అవార్డు గ్రహీతలను రాష్ట్రపతి అభినందిస్తూ.. దేశాభివృద్ధికి వివిధ రంగాల్లో వారు అందించిన సేవలు భావితరాలకు ఆదర్శమని పేర్కొన్నారు.



## ముఖ్యమంత్రితో పలువురు భేటీ

హైదరాబాద్,మే25(సాక్ష్యం): సెక్రటేరియట్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పలువురు కలిశారు. ఇటీవల ఎంపికైన వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు, వైస్ చైర్మన్లు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. తమను ఎంపిక చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సెక్రటేరియట్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని అమెరికన్ తెలుగు అసోసియేషన్ ప్రతినిధులు కలిశారు. ఈ సందర్భంగా పలు అంశాలను వారు ప్రస్తావించారు. వీరితో మంత్రి జూపల్లి కృష్ణారెడ్డి, ఎమ్మెల్యే యెన్నెం శ్రీనివాసరెడ్డిలు ఉన్నారు.



## హైదరాబాద్ మెట్రోకు భారీ ఆర్థిక ఊరట

**మొదటిపేజీ తరువాయి..**

కుదుర్చుకుంది. రూ.13,600 కోట్ల రుణ సదుపాయానికి సంబంధించిన ఈ ఒప్పందంపై సోమవారం ఢిల్లీలో సంతకాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఐఆర్‌ఎఫ్‌సీ సీఎండీ మనోజ్ కుమార్




దూబే, తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావు సమక్షంలో ఈ ఒప్పంద ప్రక్రియ పూర్తయింది. హైదరాబాద్ మెట్రోకు దీర్ఘకాలిక ఆర్థిక బలం చేకూర్చే కీలక అడుగుగా ఈ ఒప్పందాన్ని అధికారులు అభివర్ణించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో పట్టణ రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎస్ రామకృష్ణ రావు తెలిపారు. హైదరాబాద్ దేశ ఆర్థిక వృద్ధికి కీలక కేంద్రంగా ఎదుగుతోందని, మెట్రో కనెక్టివిటీ విస్తరణతో ట్రాఫిక్ రద్దీ తగ్గి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుతాయని పేర్కొన్నారు. ఈ ఒప్పందం ప్రకారం ప్రస్తుతం ఉన్న రుణాలను రీ÷నాన్స్ చేసేందుకు రూ.13,600 కోట్ల రుణం మంజూరు చేయనున్నారు. నాన్ కన్వర్టిబుల్ డిబెంచర్లు, కమర్షియల్ పేపర్లు, వర్కింగ్ కాపిటల్ రీ÷నాన్సింగ్ కోసం ఈ నిధులను వినియోగించనున్నారు. 20 ఏళ్ల కాలపరిమితితో త్రైమాసిక చెల్లింపుల విధానంలో ఈ రుణ సదుపాయం ఇవ్వనున్నారు. రీ÷నాన్సింగ్ ద్వారా హైదరాబాద్ మెట్రోపై ఉన్న ఆర్థిక భారం తగ్గడమే కాకుండా, భవిష్యత్తులో విస్తరణ ప్రణాళికలకు కూడా ఆర్థిక వెసులుబాటు కలగనుంది. మరో కీలక పరిణామంగా, లార్సెన్ అండ్ టూబ్రో నుంచి ఎల్అండ్‌టీ మెట్రో రైల్ హైదరాబాద్ లిమిటెడ్ వందశాతం యాజమాన్యం తెలంగాణ ప్రభుత్వానికి బదిలీ కానుంది. దీంతో హైదరాబాద్ మెట్రో రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోని ప్రధాన ప్రజా రవాణా ఆస్తిగా మారనుంది. ఈ సందర్భంగా భారత ప్రభుత్వం, ఐఆర్‌ఎఫ్‌సీ, ఎల్అండ్‌టీ, హైదరాబాద్ మెట్రో రైలు బృందాలకు సీఎస్ రామకృష్ణరావు కృతజ్ఞతలు తెలిపారు. హైదరాబాద్‌కు సమర్థవంతమైన, సుస్థిరమైన ప్రజా రవాణా వ్యవస్థను విస్తరించడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎస్ స్పష్టం చేశారు.

## తాజ్‌మహల్ సందర్శించిన మార్కో రుబియో

**మొదటిపేజీ తరువాయి..**

ఆగ్రాలోని తాజ్‌మహల్‌ను కొద్ది సేపటి క్రితం సందర్శించారు. ఆయనతో పాటు భార్య జెనెట్ రుబియో, భారత్‌లోని అమెరికా రాయబారి సెర్జియో గోర్ కూడా తాజ్‌మహల్‌ను సందర్శించారు. ఈ నేపథ్యంలో తాజ్ వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. తాజ్ మహల్ వద్ద దాదాపు గంటన్నర పాటు గడిపిన రుబియో దంపతులు సందర్శకుల పుస్తకంలో ప్రత్యేక సందేశం రాశారు. 'ప్రపంచంలోనే గొప్ప సంపదను సందర్శించేందుకు మాకు అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు' అంటూ రుబియో దంపతులు సంతోషం వ్యక్తం చేశారు. మార్కో రుబియో నాలుగు రోజుల పాటు భారత్‌లో పర్యటించేందుకు వచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పటికే ఆయన కోల్‌కతా, న్యూఢిల్లీ పర్యటనలు పూర్తి చేసి, ప్రధాని నరేంద్ర మోదీ, విదేశాంగ మంత్రి జైశంకర్‌తో కీలక చర్చలు జరిపారు . మంగళవారం జరగబోయే క్వాడ్ దేశాల విదేశాంగ మంత్రుల సమావేశంలో పాల్గొంటారు. అనంతరం భారత పర్యటనను పూర్తి చేసుకుని అమెరికాకు పయనమవుతారు.



## న్యాయవాది హత్య కేసులో స్కార్పియో స్వాధీనం

### లోతుగా విచారిస్తున్న పోలీస్ బృందాలు

హైదరాబాద్,మే25(సాక్ష్యం): హైదరాబాద్ మాసబ్‌ట్యాంక్ వద్ద కారు ఢీకొన్న ఘటనలో న్యాయవాది ఖాజా మొయినుద్దీన్ మరణించిన ఘటనలో నిందితులను పట్టుకోవాలని ఆయన కుమారుడు నగర్ పోలీస్ కమిషనర్‌ను కోరారు. తనకున్న అనుమానలతో ఆధారాలను వివరించారు. తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆయన శనివారం తుదిశ్వాస విడిచారు. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు కీలక ఆధారాలను సేకరిస్తున్నారు. బెంగళూరు హైవేపై హత్యకు ఉపయోగించిన 'స్కార్పియో' వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. భూ తగాదాలే ఈ ఘటనకు ప్రధాన కారణమని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించినట్లు తెలుస్తోంది. పోలీసుల వివరాల ప్రకారం, ఇంటి నుంచి బయటకు వచ్చిన ఖాజా మొయినుద్దీన్‌ను నిందితులు వాహనంతో ఢీకొట్టి హత్య చేసినట్లు గుర్తించారు. ఈ కేసు దర్యాప్తులో భాగంగా స్కార్పియో వాహనాన్ని ఇటీవల స్వాధీనం చేసుకున్న పోలీసులు, ఆ కారును గతంలో విక్రయించిన వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. అయితే, తాను ఆ వాహనాన్ని ఆరు నెలల క్రితమే అమ్మేశానని వాహన యజమాని పోలీసులకు తెలిపినట్లు సమాచారం. ప్రస్తుతం ఆ వాహనం ఎవరి వద్ద ఉందన్న దానిపై అధికారులు లోతుగా ఆరా తీస్తున్నారు. ఇప్పటికే ఈ కేసుకు సంబంధించి కల్వకుర్తికి చెందిన వినయ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. కేసుకు సంబంధించిన మరికొంతమంది అనుమానితుల కోసం కూడా గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. పూర్తి వివరాలు దర్యాప్తు అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉంది.

## చిరంజీవితో ఎగ్జిబిటర్ల సమావేశం

### ఇరు పక్షాల నుంచి వివరాల సేకరణ
### ఇది పెద్ది సినిమాకు మాత్రమే కాదన్న దిల్ రాజు

హైదరాబాద్,మే25(సాక్ష్యం): పర్సంటేజీ విధానంలో సినిమాల ప్రదర్శన అనేది కేవలం 'పెద్ది'కి సంబంధించింది మాత్రమే కాదని, ఇండస్ట్రీకిచెందినదని తెలంగాణ ఎఫ్‌డీసీ ఛైర్మన్, నిర్మాత దిల్‌రాజు అన్నారు. రెండు రోజుల్లో దీనికి పరిష్కారం లభిస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. సోమవారం అగ్ర కథానాయకుడు చిరంజీవిని



తెలంగాణ ఛాంబర్ ఎగ్జిబిటర్లు, నిర్మాతలు దిల్ రాజు, సురేశ్‌బాబు, కేఎల్ నారాయణ, అల్లు అరవింద్ తదితరులు కలిశారు. దాదాపు గంటకు పైగా ఆయనతో సమావేశమయ్యారు. సినిమాలు ప్రదర్శించే విషయంలో ఎగ్జిబిటర్లు, థియేటర్ యజమానులు కోరుతున్న పర్సంటేజీ విధానం సహా పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా పర్సంటేజీ విషయంలో ఏదో ఒక స్పష్టమైన నిర్ణయానికి రావాలని ఇటు నిర్మాతలు, అటు ఎగ్జిబిటర్లకు చిరంజీవి సూచించినట్లు సమాచారం. రాబోయే చిత్రాలకు ఇబ్బంది లేకుండా అందరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకోవాలని అన్నట్లు తెలుస్తోంది. చిరంజీవితో సమావేశం అనంతరం నిర్మాత దిల్‌రాజు మాట్లాడుతూ..పర్సంటేజీ విధానంపై ఎగ్జిబిటర్లు అన్ని విషయాలను చిరంజీవిగారికి వివరించారు. ఆయన సానుకూలంగా విన్నారు. వారం కిందట ఛాంబర్ ఏర్పాటు చేసిన కమిటీ నుంచి మరిన్ని వివరాలు తెప్పించుకుని పరిశీలిస్తానన్నారు. రెండు రోజుల్లో ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుంది. అందుకు సంబంధించిన వివరాలను ఛాంబర్ అధికారికంగా ప్రకటిస్తుందని అన్నారు. ఎగ్జిబిటర్ల సమస్యలను చిరంజీవి సానుకూలంగా విన్నారు. సింగిల్ స్క్రీన్ సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చాం. 'ఇన్ని ఇబ్బందులు ఉన్నాయా అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఛాంబర్ ఏర్పాటు చేసిన కమిటీని కూడా పిలిచి మాట్లాడాతానని అన్నారు. మేము కూడా ఎగ్జిబిటర్లతో కూర్చొని మాట్లాడి తుది నిర్ణయం తీసుకుంటాం అని తెలంగాణ ఎగ్జిబిటర్ల కార్యదర్శి శ్రీధర్ అన్నారు.



# పరస్పర అవగాహనతోటే కృష్ణా జలాల వినియోగం

- రెండు రాష్ట్రాల త్రాగునీటి అవసరాలపై కలిసి పోయే విదంగా చర్యలు
- మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి
- అంతర్‌రాష్ట్ర సమన్వయంతో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం
- రైతాంగం సాగునీటి అవసరాలకు చర్చలలో పూర్తి ప్రాధాన్యత

హైదరాబాద్,మే25(సాక్ష్యం): నీటివినియోగంపై ఉభయ రాష్ట్రాలకు సానుకూలంగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. రెండు రాష్ట్రాల ప్రయోజనాలను పరిరక్షణకు అనుకూలంగా ఉండే విధంగా రెండు రాష్ట్రాల మధ్యన ఒడంబడిక కుదుర్చుకుంటామని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణా-కర్ణాటక రాష్ట్రల మధ్యన కృష్ణా జలాల వినియోగం, త్రాగు,సాగునీటి అవసరాలపై కర్ణాటక రాష్ట్ర చిన్ననీటి తరహా శాఖామంత్రి బోసురాజు రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి తో డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్ సచివాలయంలో సోమవారం రోజు భేటి అయ్యారు. భేటీలో రాష్ట్ర ఎక్సయిజ్ శాఖామంత్రి జూపల్లి కృష్ణారావు, పశుసంవర్ధక, క్రీడల శాఖామంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర ప్రణాళికా శాఖా సంఘం వైస్ చైర్మన్ జీ. చిన్నారెడ్డి రాయచూరు లోకసభ సభ్యులు జీ. కుమార్ నాయక్,నాగర్ కర్నూల్ లోకసభ సభ్యులు మల్లు రవి లతో పాటు రాయచూరు రూరల్ శాసనసభ్యులు బసన్నగౌడ ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి,మేఘారెడ్డి, శివకుమార్ రెడ్డి,వంశీకృష్ణ,రాష్ట్ర నీటిపారుదల శాఖా ప్రధాన కార్యదర్శి ఇ. శ్రీధర్,సహాయ కార్యదర్శి కే. శ్రీనివాస్, ఇ. ఎన్.సి రమేశ్ బాబు,కర్ణాటక రాష్ట్ర చిన్నతరహా నీటిపారుదల శాఖా కార్యదర్శి బి.కే పవిత్ర తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కృష్ణా జలాలను రెండు రాష్ట్రాల వినియోగంపై పరస్పర అవగాహనతో స్నేహపూర్వక వాతావరణంలో చర్చలు నిర్వహించామన్నారు. భవిష్యత్తులో అనుసరించ బోయే విధానాలు ఉభయ రాష్ట్రాలకు ప్రయోజనాకారిగే ఉండేలా నిర్ణయం తీసుకున్నామన్నారు. తెలంగాణా రాష్ట్ర ప్రయోజనాలకు భంగం వాటిల్ల కుండా ఉండేలా అనుసరించాల్సిన ప్రతిపాదనలను కర్ణాటక చిన్న నీటి తరహా శాఖామంత్రి బోసురాజు కు సమగ్రంగా వివరించినట్లు ఆయన తెలిపారు.కృష్ణా నదిపై ప్రతిపాదిత బ్యారేజ్ నిర్మాణానికి సంబంధించిన సాంకేతికత అంశాలపై విస్తృతంగా చర్చించినట్లు ఆయన వెల్లడించారు. తెలంగాణా సాగునీటి, త్రాగునీటి హక్కులు పరిరక్షణ భవిష్యత్ అవసరాలకు అనుసరించాల్సిన విధి విధానలపై ప్రాథమిక చర్చలు జరిపినట్లు ఆయన తెలిపారు. అంతర్ రాష్ట్ర సమన్వయంతో త్రాగునీటి సమస్యకు శాశ్వతంగా పరిష్కారానికి రూపొందించిన ప్రతిపాదనలు కర్ణాటక ముందుంచినట్లు ఆయన చెప్పారు.

కృష్ణా నది జలాశయాల వినియోగంపై జరిగిన ఉభయ రాష్ట్రాల చర్చలలో తెలంగాణా రైతాంగం సాగునీటి అవసరాలకు పూర్తి స్థాయిలో ప్రాధాన్యత ఇచ్చి చర్చించినట్లు ఆయన తెలిపారు.సాగునీటి, త్రాగునీటి విషయంలో రాష్ట్ర హక్కులకు భంగం వాటిల్ల కుండా ఉభయ రాష్ట్రాలకు సానుకూలంగా ఉండే విదంగా కృష్ణా జలాల వినియోగం పై కూలంకషంగా రెండు రాష్ట్రాల మధ్య చర్చలు జాతిగాయని ఆయన తెలిపారు. రెండు రాష్ట్రాల మధ్యన జరిగిన చర్చలను ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డికి వివరించి సమిష్టి నిర్ణయం తీసుకుంటామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## ఇప్పటికే 12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

- మిగతా ధాన్యం కూడా కొనడానికి ప్రభుత్వం సిద్ధం
- కేంద్రం తీరుతోనే ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బందులు
- బీజేపీ తీరుపై మండిపడ్డ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం,మే25(సాక్ష్యం): దేశంలో అన్నిరకాల పంటలను తమ ప్రభుత్వం మాత్రమే కొనుగోలు చేస్తోందని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. వరిధాన్యం కొనుగోళ్లు ఆలస్యం కావడానికి ప్రధాన కారణం కేంద్ర ప్రభుత్వమేనని ధ్వజమెత్తారు. ఇప్పుడు సిగ్గులేకుండా బీజేపీ నేతలు బస్సుయాత్రలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. పశ్చిమాసియా యుద్ధ ప్రభావంతో కనీసం గన్నీ బ్యాగులు తీసుకురాలేని పరిస్థితి ఉందని అన్నారు. కేందప్రభుత్వ దుర్మార్గమైన విధానాల కారణంగానే రైతాంగం కష్టాల్లో ఉన్నారని తెలిపారు. కనీసం డీజిల్ ఇవ్వకపోవటంతో ఎక్కడికక్కడా ధాన్యం రవాణా ఆగిపోయిందని అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ నేతలకు రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని ధ్వజమెత్తారు. అటు సాగర్ ఆయకట్టు.. ఇటు సీతారామ ఆయకట్టుతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కృష్ణా గోదావరి జలాలతో సస్యశ్యామలం కాబోతోందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. పలు సంస్థలను నిర్వీర్యం చేశారని ఫైర్ అయ్యారు.



తెలంగాణలో 12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని.. ఇంకా కొంటామని స్పష్టం చేశారు. సోమవారం యాతాలకుంట టన్నెల్‌ను మంత్రి పరిశీలించారు. యాతాలకుంట టన్నెల్ వద్ద అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడారు. ఖమ్మం జిల్లాకు గోదావరి జలాలు అందాలనేది తన చిరకాల వాంఛ అని మంత్రి తుమ్మల ఉద్ఘాటించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాల్లో గోదావరి పరీవాహక ప్రాంతం ఎక్కువ అని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాకు గోదావరి ఆయకట్టు దక్కలేదని చెప్పుకొచ్చారు. తెలంగాణలో చివరి ప్రాంతమైన ఖమ్మానికి గోదావరి జలాలు అందలేదని ప్రస్తావించారు. ఎక్కువ భూభాగం ఎన్నెస్పీ కెనాల్ పైభాగం.. కింద భాగంలో గోదావరి ఉండటంతో నీరు అందలేదని అన్నారు. తాను తెలుగుదేశం పార్టీలో నీటిపారుదల శాఖ మంత్రిగా పనిచేసి.. అప్పటి ముఖ్యమంత్రిని.. ఖమ్మానికి గోదావరి జలాలు అందించాలని కోరానని ప్రస్తావించారు. నల్గొండ ఎ÷-లోరైడ్ పీడిత ప్రాంతానికి మాజీ సీఎం ఎన్టీఆర్ లిఫ్ట్ ఇరిగేషన్‌కు అవకాశం ఇచ్చారని తెలిపారు. గోదావరిపై మొట్టమొదట దేవాదుల ప్రారంభించామని చెప్పుకొచ్చారు. గోదావరిపై ఎత్తిపోతల పథకాలకు తప్ప మరో అవకాశం లేదని మంత్రి తుమ్మల తెలిపారు. గోదావరిపై 1998లో దుమ్ముగూడెం ప్రతిపాదన తీసుకువచ్చామని వివరించారు. ఆనాడు దుమ్ముగూడెం వద్ద రాజీవ్ సాగర్ - ఇందిరా సాగర్ వరకు ప్రారంభించిన పంపులు మోటార్లకే పరిమితమయ్యాయని అన్నారు. దుమ్ముగూడెం శ్రీరామచంద్రుడు నడయాడిన ప్రాతంలో సీతారామ ప్రారంభించామని చెప్పుకొచ్చారు. ఆ ప్రభుత్వంలో కేవలం పంప్‌హౌస్ నిర్మాణ పనులకే పరిమితమయ్యాయని అన్నారు. యాతాలకుంట టన్నెల్ ద్వారా సత్తుపల్లి ట్రంక్‌కు నీరు ఇవ్వబోతున్నామని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో ఈ టన్నెల్ పూర్తి చేయడానికి కూడా నిర్ణయం తీసుకోలేదని మంత్రి తుమ్మల అన్నారు. ఇది తన జీవిత ఆశయమని.. లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలని సీఎం రేవంత్‌రెడ్డికి చెప్పానని ప్రస్తావించారు. రేవంత్‌రెడ్డి మొదటిసారి రాజీవ్ లింక్ కెనాల్‌కు అనుమతి ఇచ్చారని అన్నారు. ఆరునెలల్లో రాజీవ్ లింక్ కెనాల్ పూర్తి చేశామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి యాతాలకుంట టన్నెల్‌కు అనుమతి ఇచ్చారని వెల్లడించారు. 15 నెలల్లో రెండు కిలోమీటర్ల పొడవు టన్నెల్ నిర్మాణం జరిగిందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. యాతాలకుంట టన్నెల్ పనులు చేపట్టిన ఏజెన్సీ, అధికారులను మంత్రి తుమ్మల అభినందించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా గోదావరి జలాలతో సస్యశ్యామలం కాబోతోందని.. ఇది తన రాజకీయ కోరిక అని వ్యాఖ్యానించారు. తనను ఆశీర్వదించిన రైతాంగాన్ని ఆదుకోవాలన్నదే తన ఆశయమని ఉద్ఘాటించారు. ఆగష్టు 15వ తేదీలోగా లైనింగ్ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. 35 సంవత్సరాల క్రితమే డొక్కా సీతమ్మ అక్విడెక్ట్ కట్టామని ప్రస్తావించారు. రైతుల త్యాగానికి ఫలితంగా నష్టపరిహారం ఇచ్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఒప్పించానని తెలిపారు.

# పలు ప్రాంతాల్లో ఈదురుగాలుల వర్షం

### రోహిణి ప్రవేశంతో మండుటెండలు మరింత తీవ్రం
### పలు జిల్లాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు

హైదరాబాద్,మే25(సాక్ష్యం): తెలంగాణలోని పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. హైదరాబాద్‌లోని వనస్థలిపురం, హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్ ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన మోస్తరు వర్షం పడింది. ఘట్‌కేసర్‌లో వడగళ్ల వర్షం కురిసింది. మెదక్, సూర్యాపేట జిల్లాల్లోనూ వర్షం కురిసింది. దీంతో ఎండల తీవ్రతతో ఉక్కిరిబిక్కిరవుతున్న ప్రజలకు కాస్త ఉపశమనం కలిగింది. మెదక్



పట్టణంలో ఈదురుగాలులతో కూడిన వర్షం కురవడంతో రోడ్లు జలమయమయ్యాయి. గంగినేని థియేటర్ వద్ద నీరు నిలిచిపోవడంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. మెదక్ మార్కెట్ యార్డులో ధాన్యం బస్తాలు తడిచిపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలోని ర్యాలమడుగులో ఈదురుగాలుల తీవ్రతకు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ పడిపోయింది. మంభోజిపల్లిలో 3 విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. సూర్యాపేట జిల్లా పాలకవీడులో ఈదురుగాలులు ధాటికి చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. దీంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఇకపోతే రోహిణి కార్తె సోమవారం నుంచే ప్రారంభం అయ్యింది. దీంతో తెలంగాణ వ్యాప్తంగా ఎండలు మండిపోతున్నాయి. రోహిణీ కార్తె ప్రవేశించిన వేళ భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తూ ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాడు. తెలంగాణ ప్రణాళికా సంఘం మే 25న విడుదల చేసిన గరిష్ట ఉష్ణోగ్రతల వివరాల ప్రకారం.. రాష్ట్రంలోని మెజారిటీ జిల్లాల్లో పగటి ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో నమోదయ్యాయి. చాలా ప్రాంతాల్లో ఎండ తీవ్రత 45 డిగ్రీల నుండి ఏకంగా 46.5 డిగ్రీల సెల్సియస్‌కు చేరడంతో జనం ఇళ్ల నుండి బయటకు రావడానికే భయపడుతున్నారు. ఉదయం 9 గంటల నుంచే మొదలవుతున్న ఎండ తీవ్రత, మధ్యాహ్నానికి నిప్పుల కొలిమిని తలపిస్తోంది. రాష్ట్రంలోనే అత్యధికంగా కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో అత్యధికంగా 46.5 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. దీనితో పాటు సూర్యాపేట, మంచిర్యాల జిల్లాల్లో 46.4 డిగ్రీలు, నల్గొండ, ఖమ్మం, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో 46.3 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. పెద్దపల్లి, హనుమకొండ జిల్లాల్లో 46.2 డిగ్రీలు, జగిత్యాలలో 46.1 డిగ్రీలు, జయశంకర్ భూపాలపల్లి, నిర్మల్, మహబూబాబాద్ జిల్లాల్లో 45.9 డిగ్రీలుగా ఎండ తీవ్రత నమోదైంది. వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, యాదాద్రి భువనగిరి, సిద్దిపేట, జనగామ, రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో కూడా ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల మార్కును దాటేసి రెడ్ అలర్ట్ పరిధిలోకి వచ్చేశాయి.

రాష్ట్ర రాజధాని హైదరాబాద్ విషయానికి వస్తే.. నగరంలో 42.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా, చుట్టుపక్కల ఉండే మేడ్చల్-మల్కాజ్‌గిరిలో 42.4, రంగారెడ్డిలో 43.1, సంగారెడ్డిలో 42.1 డిగ్రీల చొప్పున ఎండలు ఉన్నాయి. కేవలం నారాయణపేట, వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాల్లో మాత్రమే నిన్నటి ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల కంటే తక్కువగా నమోదై కాస్త ఉపశమనం కలిగించాయి. అయితే, రాబోయే మూడు రోజుల వాతావరణ ముందస్తు సూచనలు కూడా ఏమాత్రం ఆశాజనకంగా లేవు. రానున్న రోజుల్లో ఖమ్మం, సూర్యాపేట, నల్గొండ, భద్రాద్రి కొత్తగూడెం లాంటి జిల్లాల్లో ఎండలు మరింత ముదిరి 45.7 డిగ్రీల వరకు వెళ్లే ప్రమాదం ఉందని అధికారులు అప్రమత్తం చేశారు. ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలంతా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యం గా మధ్యాహ్నం వేళల్లో ప్రయాణాలు తగ్గించుకోవాలని వాతావరణ శాఖ సూచించింది.

बैंक ऑफ इंडिया Bank of India BOI

అస్సెట్ రికవరీ బ్రాంచ్
10-1-1199/2, పిటిఐ బిల్డింగ్, 3వ అంతస్తు, ఎ.సి. గార్డ్స్,
హైదరాబాద్-500004, ఫోన్: 08919422100, 9160006393.
ఇ-మెయిల్: AssetrecoveryBranch.Telangana@bankofindia.bank.in

SARFAESI యాక్ట్, 2002 మరియు అందులో రూపొందించిన రూల్స్ క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ప్రకటన (రూల్ 8(6)లోని నిబంధనను రెఫర్ చేయండి)

SARFAESI చట్టం, 2002 క్రింద మరియు దాని క్రింద రూపొందించిన నిబంధనల క్రింద అమ్మకం అధికారాలు వినియోగించుకొనుచూ **బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకముదారు ఈ అమ్మకం ప్రకటన జారీ చేయుటకు పూర్తి అధికారాలు కలిగి ఉన్నారు. సెక్యూర్డ్ క్రెడిటార్ **బ్యాంక్ ఆఫ్ ఇండియాకు** తనఖాపెట్టిన/చార్జ్ చేసిన దిగువ తెలిపిన స్థిరాస్తులు నిర్మాణాత్మక/భౌతిక స్వాధీనతను **బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి చేపట్టారని అవి **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే" "అక్కడ ఏముందో అది" "అక్కడ ఏమున్నా సరే"** పద్ధతి మీద దిగువ తెలిపిన రుణగ్రహీతలు మరియు హామీదారులు/తనఖాదారుల నుంచి సెక్యూర్డ్ క్రెడిటార్ **బ్యాంకు ఆఫ్ ఇండియాకు** బకాయి ఉన్నారు. దిగువ బకాయిలను రాబట్టుకోవడానికి **29-06-2026న** ఇ-వేలం ద్వారా విక్రయించబడతాయని రుణగ్రహీతలు మరియు హామీదారులకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

1) ఆస్తి కొనుగోలుకు సంబంధించి ఏదైనా ఇతర విచారణ కొరకు లేదా ఇందుకు సంబంధించి అన్ని ఇతర విషయములు (నియమ నిబంధనలలో తెలిపిన విధముగా వారి ఆన్‌లైన్ బిడ్ దాఖలు చేయుటకు మినహాయించి) కొరకు మరియు బిడ్డులో పాల్గొనేందుకు ఏదైన విచారణల కొరకు పైన తెలుపబడిన బ్రాంచ్‌ను సంప్రదించవలసినదిగా సాధారణ ప్రజానీకాన్ని మరియు ఆసక్తి గల కొనుగోలుదారులకు సూచించడమైనది. **2)** సాధారణ ప్రజానీకమును/ఆసక్తి గల కొనుగోలుదారులను హెచ్చరించడమేమనగా థర్డ్ పార్టీలవారి వ్యయప్రయాసాల మేరకు లేదా ఇందుకుసంబంధించి ఏదేని థర్డ్ పార్టీతో సాధారణ ప్రజలు/ఆసక్తి కొనుగోలుదారులు లావాదేవీలు జరుపుట/ఏదేని వ్యవహరించుట కొరకు బ్యాంకు వారు బాధ్యులు మరియు జవాబుదారి కూడా కారు. **3)** ఆస్తిపై విజేత బిడ్డరు ద్వారా చెల్లించవలసిన బకాయి మొత్తమునకు సంబంధించి తెలియజేయునది ఏమనగా బిడ్డింగ్ ప్రక్రియ (నియమ నిబంధనల ప్రకారము)లో కోట్ చేసిన వారి ఆఖరి బిడ్ మొత్తము ప్లస్ వర్తించు పన్నులు (టిడిఎస్, స్టాంప్‌డ్యూటీ, చార్జీలు/అమ్మకము సర్టిఫికెట్ రిజిస్ట్రేషన్ నిమిత్తము రుసుములను బిడ్డరే విడివిడిగా భరించవలెను). **4)** బ్యాంకుకు తెలియనందున ఏదైన ఎస్ఆర్ఓ వద్ద ఆస్తి రిజిస్ట్రేషన్ యొక్క ఏవైన నిషేధములున్ననూ కొనుగోలుదారులను సదరు ఆస్తికి సంబంధించి వారంతటవారే బాధ్యత వహించవలెను. **5)** బిడ్డు దాఖలు పూర్వమే ఆస్తిపై, ఆస్తి పన్ను, విద్యుత్, నీటి, వెల్‌ఫేర్ అసోసియేషన్ నిర్వహణ, బకాయిలు లేదా ఏవైనా ఇతర బకాయిలు, ఏవైన మున్సిపల్ క్లయిములు/ప్రభుత్వ/ఏదైనా చట్టబద్ధ వాటి గురించి ఆసక్తి గల బిడ్డర్లు వారంతటవారే సమాచారం సేకరించుకోవలెను. **6)** ఔత్సాహిక బిడ్డర్లు సదరు ఇ-వేలం ఆస్తి/లు లకు సంబంధించి భవిష్యత్తులో ఏవైనా వాజ్యములు తలెత్తినచో అట్టి వాజ్యముల తీర్పునకు లోబడి వేలం నిర్వహించబడును. **7)** ఔత్సాహిక బిడ్డర్లు బిడ్డు దాఖలు పూర్వమే తగువిధముగా/స్వతంత్రముగా విచారణ నిర్వహించుకోవలెను.

**అమ్మకం తేది & సమయం: 29.06.2026న ఉ॥ 11.00 గం.ల నుండి సా॥ 5.00 గం.ల వరకు**
**(అమ్మకం ముగిసేంత వరకు అపరిమిత పొడిగింపులతో)**

| క్ర.సం. | రుణగ్రహీతలు మరియు హామీదారుల వివరాలు రావలసిన బకాయి |
|---|---|
| 1. | **1. శ్రీ సిహెచ్. వెంకట సత్యనారాయణ రాజు, తండ్రి సిహెచ్. సత్యనారాయణ రాజు,** ఇంటి నెం. 1-40/ఎ, ఘట్‌పల్లి గ్రామం, మహేశ్వరం మండలం, రంగారెడ్డి జిల్లా-500008. **2. శ్రీమతి పూర్ణిమ చింతలపాటి, భర్త సిహెచ్. సత్యనారాయణ రాజు,** ఇంటి నెం. 1-40/ఎ, ఘట్‌పల్లి గ్రామం, మహేశ్వరం మండలం, రంగారెడ్డి జిల్లా-500008. **బకాయి మొత్తం: రూ. 15,54,828.23** ప్లస్ క్రెడిట్ సదుపాయాలకు సంబంధించి **30.06.2016** నుండి ఒప్పంద రేటు ప్రకారం వడ్డీ, ఖర్చులు, వ్యయాలు మొ॥గు॥ అదనము. |
| | **స్థిరాస్తి వివరణ:** శ్రీ సిహెచ్. వెంకట సత్యనారాయణ రాజు పేరున ఉండి తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం మం॥, ఘట్‌పల్లి గ్రా॥ మరియు గ్రామ పంచాయతీ, సర్వే నెంలు. 68/ఎ, 68/ఇ, 68/ఇఇ, 68/యు మరియు 68/యుయు లలో "సైబర్ మెడోస్" లేఅవుట్‌లో 500 చ॥గ॥లు లేదా 418 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాట్ నెం. 13 యావదాస్తి. **సరిహద్దులు ఈ క్రింది విధంగా ఉన్నాయి: ఉత్తరం:** ప్లాట్ నెం. 14, **దక్షిణం:** సదాత్ మరియు బ్రదర్స్ యొక్క భూమి, **తూర్పు:** ప్లాట్ నెం. 19, **పడమర:** 30 అడుగుల వెడల్పు రోడ్డు, **సేల్ డీడ్ నెం. 223/2015 తేది: 12.01.2015, ఎస్ఆర్ఓ: మహేశ్వరం (ఆర్.ఓ.) ఎంఓడి: 2847/2015 తేది: 29.06.2015, ఎస్ఆర్ఓ: మహేశ్వరం (ఆర్.ఓ.). స్వాధీనత: లాంఛనముగా.** |
| | **రిజర్వు ధర: రూ. 22.10 లక్షలు, బయానా (ఇ.ఎం.డి): రూ. 2.21 లక్షలు, బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 0.50 లక్షలు** |

**నియమ నిబంధనలు:** 1) ఆస్తి వివరముల కొరకు **https://baanknet.com/eauction-psb/x-login** ను దర్శించండి. 2) వేలము అమ్మకము/బిడ్డింగ్ వెబ్‌సైట్ **https://baanknet.com/eauction-psb/x-login** ద్వారా "ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ బిడ్డింగ్" ప్రక్రియ ద్వారా మాత్రమే నిర్వహించబడును. 3) ఆసక్తి గల బిడ్డర్లు పోర్టల్ **https://baanknet.com/eauction-psb/bidder-registration** వద్ద వారి పేర్లను ఒకసారి నమోదు చేసుకోవలెను మరియు యూజర్ ఐడి & పాస్‌వర్డ్ పొందవలెను. అవి సదరు పోర్టల్‌పై ఆన్‌లైన్ ఇ-వేలములో పాల్గొనుటకు అనుమతించబడును. బయానాను వారి వ్యాలెట్‌కు డిపాజిట్ చేయబడును. (4) ఏ సమయములోనైన ఈ బిడ్డు మొత్తం రిజర్వు ధరకు మించి మరియు మొదటి బిడ్డు పెంపుదల మొత్తానికి మించి ఉండవలెను మరియు ఇ-వేలం పొల్గొనుట కొరకు బయానా కొరకు వారి వ్యాలెట్‌లో తగినంత బ్యాలెన్స్ ఉండవలెను మరియు పైన తెలిపిన పోర్టల్‌లో ఆన్‌లైన్ ప్రొసీజర్ ద్వారా బిడ్డు దాఖలు చేయవలెను. 5) కొగోరు బిడ్డర్లు ఇ-వేలములో పాల్గొనెందుకు మరియు రిజిస్టర్ చేసుకునేందుకు చెల్లుబాటగు ఇ-మెయిల్ అడ్రస్ & మొబైల్ నెంబరును కలిగియుండవలెను. 6) ఇ-వేలము అమ్మకములో భాగముగా మరియు వారి బిడ్ల దాఖలుకు ముందు ఇ-వేలము అమ్మకము యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు మా వెబ్‌సైట్ **https://bankofindia.co.in/Tender** ను దర్శించవలసినదిగా బిడ్డర్లకు సూచించడమైనది. 7) అమ్మకము సెక్యూర్ క్రెడిటార్ **బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారి వెబ్‌సైట్ **https://baanknet.com/eauction-psb/home** లో ఏర్పాటు చేసిన సవివరమైన నియమ నిబంధనలకు లోబడియుండును. 8) సంబంధిత బ్రాంచ్ వారి ముందస్తు అనుమతితో ఆస్తి తనిఖీ, సంప్రదించు వివరములు పైన పేర్కొనబడినవి. (9) కొనుగోలుదారు అమ్మకం క్రింద ఏవైన భూములను మార్క్ చేయుటకు బ్యాంకు వారికి హక్కులు లేవు.

**గమనిక: విజేత బిడ్డరు బయానాతో కలుపుకొని అమ్మకము ధరలో 25%ను అదే రోజు లేదా మరుసటి పనిదినమునకు మించకుండా చెల్లించవలెను మరియు కేసును బట్టి అమ్మకము ధరలో మిగిలిన బ్యాలెన్స్ మొత్తమును అమ్మకము ఖరారు/అంగీకరించిన 15 రోజులలోగా వారికి తెలియజేయబడును. ఒక వేళ 25% మొత్తము చెల్లించుటలో విఫలమైనచో లేదా పైన తెలిపిన నిర్ణీత గడువులోగా బ్యాలెన్స్ మొత్తము చెల్లించుటలో విఫలమైనచో బిడ్డర్లకు ఎటువంటి తదుపరి నోటీసు లేకుండా ఈ బిడ్డుకు సంబంధించి బిడ్డర్ల ద్వారా చెల్లించిన అన్ని మొత్తములు రద్దగును, జప్తు చేసుకోబడును మరియు బిడ్డర్లు సదరు ఆస్తిపై ఎటువంటి క్లయిము చేసుకోలేరు లేదా మొత్తములో ఏదైన భాగమును తిరిగి అమ్మబడును మరియు విజేత బిడ్డరు ద్వారా చెల్లించిన మొత్తముపై ఎటువంటి వడ్డీ చెల్లించరు మరియు ఎటువంటి పరిస్థితులలోను బిడ్డర్లు ద్వారా వడ్డీ చెల్లింపుపై ఎటువంటి క్లయిములకు తావులేదు.**

తేది: 22-05-2026, ప్రదేశం: హైదరాబాద్
సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా

# విశాఖ ఉక్కును అమ్మి భూములు కొట్టేయాలనుకున్నారు

## మాజీ సిఎం జగన్‌పై అచ్చన్న సంచలన వ్యాఖ్యలు

శ్రీకాకుళం,మే25: విశాఖ ఉక్కును నిర్వీర్యం చేయాలని గత వైసీపీ ప్రభుత్వం చూసిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు విమర్శించారు. విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేసి.. ఆ విలువైన భూములను ఆక్రమించుకోవాలని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ కుట్ర పన్నారని పేర్కొన్నారు. అధికార దాహంతో ఉక్కు భూములను ఆక్రమించాలని వైఎస్ జగన్ చూశారని మండిపడ్డారు. తన స్వార్థం కోసం వైఎస్ జగన్ ఎవరినైనా బలి చేస్తారన్నారు. సోమవారం శ్రీకాకుళంలో మంత్రి కె. అచ్చెన్నాయుడు విలేకర్లతో మాట్లాడుతూ.. విశాఖ ఉక్కు పరిరక్షణకు ఆంధప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నడుం బిగించారని తెలిపారు. ఈ ఉక్కు పరిశ్రమ కోసం కేంద్రాన్ని ఒప్పించి రూ.15 వేల కోట్ల నిధులను సీఎం చంద్రబాబు మంజూరు చేయించారని గుర్తు చేశారు. సీఎం చంద్రబాబు ఓ బ్రాండ్ అని అభివర్ణించారు. సీఎం చంద్రబాబు విజన్‌కు ఆకర్షితులైన పారిశ్రామిక దిగ్గజాలు ఆంధప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపుతున్నాయన్నారు. గూగుల్, రిలయన్స్, మిట్టల్ వంటి దిగ్గజ సంస్థలు రాష్ట్రం వైపు చూస్తున్నాయని చెప్పారు. గత వైసీపీ పాలనలో కమీషన్ల కోసం పారిశ్రామికవేత్తలను వేధించడమే కాకుండా.. భయభ్రాంతులకు గురి చేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి వైసీపీని శాశ్వతంగా పాతాళానికి పంపుతామని స్పష్టం చేశారు. వైసీపీ హయాంలో పెట్టుబడులు పెట్టడానికి వచ్చిన వారు.. రాష్ట్రానికి దండం పెట్టి వెనుదిరిగారన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో నీకెంత – నాకెంత అన్నట్లుగా పాలన సాగేదని వివరించారు. ప్రజాస్వామ్యంలో గొడ్డలి పార్టీకి స్థానం లేదని కుండబద్దలు కొట్టారు. అధికారం కోసం సొంత బాబాయినే అడ్డంగా నరికేశారని వైఎస్ జగన్‌పై మంత్రి అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పదవుల కోసం వారు అక్కర్లేదు

## పార్టీ కోసం, ఎపి అభివృద్ధి కోసం పనిచేయండి
## ఎదుటి వారి విమర్శలను సహించడానికి లేము
## అవసరమైతే తాట తీస్తాం: పవన్ హెచ్చరిక

అమరావతి,మే25: పదవులు వచ్చిన తర్వాత చాలా మంది జనసేన నాయకులు మెత్తబడి పోయారని, అలాంటి నాయకులు జనసేనకు అవసరం లేదని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. 'మీ ఎదుగుదల కోసం నన్ను వాడుకోవద్దు. శత్రువులు బయట ఎక్కడో లేరు.. మన పార్టీలోనే ఉన్నారు' అంటూ పవన్ కీలక వ్యాఖ్యలు చేశారు. జనసేనలో ఉండగలిగేవాళ్లు మాత్రమే పార్టీలో ఉండండి అని



స్పష్టం చేశారు. తాను టీడీపీ కోసం కాదు.. రాష్ట్రం కోసం సర్దుకుపోతున్నా.. అంటూ వ్యాఖ్యానించారు. ఇకపై జనసేన కట్టుదిట్టంగా వ్యవహరిస్తుందని, వ్యక్తిగతంగా విమర్శిస్తే అదే స్థాయిలో బదులిస్తామని పవన్ కల్యాణ్ హెచ్చరించారు. ఇకపోతే కుల రాజకీయాలు, ప్రత్యర్థి పార్టీల విమర్శలు, పార్టీ అంతర్గత పరిస్థితులపై జనసేన పార్టీ సమావేశంలో ఆ పార్టీ అధినేత, ఆంధప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్.. కీలక వ్యాఖ్యలు చేశారు. తమిళనాడులో రాజకీయాలు చాలా సాఫీగా సాగిపోయాయని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. అక్కడి రాజకీయాలను చూస్తే అసూయ కలిగేంత సులభంగా జరిగాయని అన్నారు. తాను పదేపదే కులం గురించి మాట్లాడుతున్నానని కొందరు విమర్శిస్తున్నారని పేర్కొన్న పవన్.. తాను ఎప్పుడైనా కుల నాయకుడినని చెప్పానా? మిగతా పార్టీ నేతలు కులం గురించి మాట్లాడటం లేదా? అంటూ ప్రశ్నించారు. కులాలను రెచ్చగొట్టే మనస్తత్వం సమాజానికి మంచిది కాదని సూచించారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో జరిగిన చర్చలపై కూడా ఆయన స్పందించారు. 'నేను అమిత్ షాతో మాట్లాడిన విషయాలు బయటవాళ్లకు ఎలా తెలుస్తాయి? ఏపీ బీజేపీ నేతలు ఎందుకు స్పందించలేదు? వైసీపీ నేత జైలుకెళ్లాలని నేను ఎందుకు కోరుకుంటాను? ఒక నాయకుడు జైలుకెళ్తే జనసేన ఎదుగుతుందా?' అంటూ వ్యాఖ్యానించారు. కేంద్ర హోంమంత్రితో రాష్ట్ర అభివృద్ధి అంశాలపైనే మాట్లాడతాం.. ఇలాంటి ఆరోపణలు చేయడం వ్యవస్థను అవమానపరచడమేనని పవన్ అన్నారు. తాను అమిత్ షాను కలిసింది ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసమేనని స్పష్టం చేశారు. 'నేను అన్నింటికీ తెగించే రాజకీయాల్లోకి వచ్చాను. శత్రువు బలంగా ఉన్నప్పుడే ఎదుర్కొంటా.. బలహీనులను కాదు' అని వ్యాఖ్యానించారు. 'మాకు కూడా కోపాలు, బాధలు ఉంటాయి. చూస్తూ ఊరుకుంటామని అనుకోవద్దు. దేనికైనా ఒక హద్దు ఉంటుంది.. భరిస్తాం.. సహిస్తాం.. అవసరమైతే తాట తీస్తాం' అంటూ పవన్ హెచ్చరించారు.

# తిరుపతి పశు విశ్వవిద్యాలంలో చిరుత

## అటవీ అధికారులతో ఆరా తీసిని డిప్యూటి సిఎం

అమరావతి,మే25: తిరుపతి శ్రీ వేంకటేశ్వర పశు వైద్య విశ్వవిద్యాలయంలో చిరుత సంచారంపై ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖల మంత్రి పవన్ కల్యాణ్ ఆరా తీశారు. ప్రస్తుతం చిరుత ఎక్కడ ఉంది? పట్టుకోవడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారనే అంశాలపై అటవీ శాఖ ఉన్నతాధికారులతో రాజమండ్రి నుంచి పవన్ ఫోన్‌లో సమీక్షించారు. చిరుత ప్రస్తుతం గదిలో నక్కి ఉందని.. సిబ్బంది ఇప్పటికే ఆ ప్రదేశానికి చేరుకున్నట్లు అధికారులు తెలిపారు. నిర్దేశిత మార్గదర్శకాలకు అనుగుణంగా అప్రమత్తంగా వ్యవహరించాలని, చిరుతకు ఎలాంటి హాని కలగకుండా సురక్షితంగా పట్టుకుని తిరిగి అటవీ ప్రాంతంలో విడిచిపెట్టేందుకు తక్షణం చర్యలు చేపట్టాలని పవన్ దిశానిర్దేశర చేశారు. జూ సిబ్బంది సహకారం తీసుకోవాలని డిప్యూటీ సీఎం సూచించారు. రెస్క్యూ సందర్భంగా విద్యార్థులు, విశ్వవిద్యాలయం సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. చిరుత సంచారంపై ప్రజలు ఎలాంటి ఆందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని, భద్రతా చర్యలు కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని పవన్ కళ్యాణ్ తెలిపారు. ఈ విషయాన్ని డిప్యూటీ సీఎంవో సోషల్ మీడియా ఎక్స్‌లో పోస్ట్ చేసింది.

# రతన్ టాటా హబ్ ద్వారా స్టార్టప్‌లకు ప్రోత్సాహం

**వంద యూనికార్న్ సంస్థల ఏర్పాటు లక్ష్యం**

**విలేజ్ టూ గ్లోబల్ మా ప్రభుత్వ నినాదం**

**దేశ ఆర్థిక వ్యవస్థకు సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలలే ఊతం**

**విజయవాడ ఎంఎస్ఎంఈ గ్రోత్ సమ్మిట్ లో చంద్రబాబు**

అమరావతి,మే25:
రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా స్టార్టప్‌లను ప్రోత్సహిస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు.

ఏపీ నుంచి వంద యునికార్న్ సంస్థలు ఏర్పాటు చేయాలని తాము లక్ష్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు. వచ్చేది నాలెడ్జ్ ఎకానమీ అని.. దీనిని అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. విలేజ్ టు గ్లోబల్ మార్కెట్ అనేది తమ ప్రభుత్వ నినాదమని ఉద్ఘాటించారు. ఒక పరిశ్రమ వ్యర్థాలు.. మరో పరిశ్రమకు ముడి సరుకుగా మారుతుందని వివరించారు. సర్క్యులర్ ఎకానమీ వ్యవస్థ, ఎంఎస్ఎంఈ ఎకో సిస్టమ్ తయారు కావాలని ఆకాంక్షించారు. సోమవారం విజయవాడలో ఎంఎస్ఎంఈ గ్రోత్ సమ్మిట్ – 2026 జరిగింది.

ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. దేశ ఆర్థిక వ్యవస్థకు సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈలు) వెన్నెముక అని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ రంగం యువత కలలకు వేదికని చెప్పారు. విజయవాడలో నిర్వహించిన ఎంఎస్ఎంఈ గ్రోత్ సమిట్‌లో స్టాళ్లను సందర్శించి, స్టార్టప్ సంస్థలు తయారు చేసిన ఉత్పత్తులను పరిశీలించారు.

అనంతరం 38 పారిశ్రామిక పార్కులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయం తర్వాత ఎక్కువమందికి ఉపాధి కల్పిస్తున్న రంగం ఎంఎస్ఎంఈ అని అన్నారు. మహిళా ఉత్పత్తులను ప్రపంచానికి పరిచయం చేసేది ఎంఎస్ఎంఈలే. ఇవి సరికొత్త ఆలోచనలకు వేదిక కావాలి. ఈ వేదిక ద్వారా అనేక ఒప్పందాలకు శ్రీకారం చుట్టాం. రాష్ట్రంలో




కోటి ఎంఎస్ఎంఈలు ప్రారంభం కావాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ప్రత్యేక రాయితీలు ఇస్తున్నాం. 175 ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నాం. రాష్ట్రంలో 550 ఇండస్ట్రియల్ పార్కులు ఉన్నాయి. నియోజకవర్గానికి ఒకటి చొప్పున 175 ఎంఎస్ఎంఈ పార్కులు వస్తున్నాయి. ఇవి సరికొత్త ఆలోచనలకు వేదికలు కావాలని చంద్రబాబు అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరిట ఓ కళావేదికను ఇవాళ ప్రారంభించుకుని ఎంఎస్ఎంఈ సమ్మిట్ – 2026 నిర్వహిస్తున్నామని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. 4.4 ఎకరాల్లో 1.45 చదరపు అడుగుల స్థలంలో ఈ కన్వెన్షన్ సెంటర్ నిర్మించామని తెలిపారు. ఓ చిన్న ఆలోచనను పెద్ద పరిశ్రమగా మార్చే అవకాశం ఎంఎస్ఎంఈలకు మాత్రమే ఉందని ప్రస్తావించారు. దేశంలో వ్యవసాయం తర్వాత ఎక్కువ ఉద్యోగాలు కల్పిస్తున్న రంగం ఇదేనని చెప్పుకొచ్చారు. ఏపీలో వనరులు వినియోగించుకునేలా ఎంఎస్ఎంఈలకు అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. ఎంఎస్ఎంఈ పాలసీతో పాటు ప్రైవేటు పారిశ్రామిక పార్కుల పాలసీలు తీసుకువచ్చామని సీఎం పేర్కొన్నారు. ఈ సమ్మిట్ ద్వారా స్టార్టప్‌లు, పారిశ్రామిక యూనిట్‌లు, నిపుణులు, బ్యాంకులు ఒకే వేదికపైకి వచ్చాయని వివరించారు. వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్‌ప్రెన్యూర్ కింద పెద్ద ఎత్తున పారిశ్రామిక యూనిట్‌లు ఏర్పాటు కావాలని సూచించారు. రూ.500 కోట్ల మేర పారిశ్రామిక ప్రోత్సాహకాలు కూడా ఇప్పటికే విడుదల చేశామని చెప్పుకొచ్చారు. రూ.200 కోట్లతో క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ కూడా ప్రారంభిస్తున్నామని వివరించారు. ప్రతీ నియోజక వర్గంలో ఒక ఏంఎస్ఎంఈ పారిశ్రామిక పార్క్ ఏర్పాటు చేయాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని సీఎం చంద్రబాబు తెలిపారు. ఇవాళ శంకుస్థాపన చేసిన 38 పార్కులతో పాటు వందపార్కులకు ఇప్పటికే శంకుస్థాపన చేశామని ప్రస్తావించారు. ఎలాంటి వివాదాలు లేకుండా ఈ పారిశ్రామిక పార్కులకు భూములు ఇచ్చిన రైతులకు ధన్యవాదాలు తెలిపారు. ప్రైవేటు పారిశ్రామిక పార్కులకు కూడా ఇన్సెంటివ్స్ ఇస్తామని స్పష్టం చేశారు. శ్రీసిటీ విజయవంతమైన పారిశ్రామిక పార్క్ అని చెప్పుకొచ్చారు. రూ.28 వేల కోట్ల కార్పస్ ఫండ్ డ్వాక్రా మహిళల సంఘాల వద్ద ఉందని తెలిపారు. ఈ ఏడాది 5 లక్షల మంది డ్వాక్రా సంఘాల మహిళలను ఎంటర్‌ప్రెన్యుర్లుగా మారుస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. కార్యక్రమంలో మంత్రులు టిజి భరత్, డోలా బాలవీరాంజనేయ స్వామి, శ్రీనివాస్, ఎంపి కేశినేని చిన్ని, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాలకు 10కోట్ల మంది

## అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు ఉండాలి
## రాజమహేంద్రిలో అధికారులతో పవన్ సమీక్ష

రాజమండ్రి,మే25:
గోదావరి పుష్కరాలకు సుమారు 10 కోట్ల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నామని, అందుకు



తగిన విధంగా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశించారు. గోదావరి పుష్కరాల–2027 ఏర్పాట్లపై పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఈ క్రమంలో పుష్కరాల ఏర్పాట్లపై రాజమహేంద్రవరం కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు శాఖల అధికారులు, కూటమి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పనులు ఎలా జరుగుతున్నాయని అధికారులను అడిగి డిప్యూటీ సీఎం తెలుసుకున్నారు. ఈ క్రమంలో అధికారులకు పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో అధికారుల పనితీరుపై డిప్యూటీ సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. ఏడాది వ్యవధిలో రూ.8,600 కోట్లతో చేపట్టాల్సిన పనులకు ఇంకా డీపీఆర్‌లు ఎందుకు సిద్ధం కాలేదని ప్రశ్నించారు. ఒకే సంవత్సరంలో 7 వేల పనులను ఎలా పూర్తి చేస్తారని నిలదీశారు. ముఖ్యంగా పుష్కరాల నిర్వహణలో టూరిజం శాఖ నుంచి సరైన సన్నద్ధత ఎందుకు కనిపించడం లేదని మందలించారు. ఇష్టానుసారంగా ఖర్చు పెడదామని అనుకుంటే కేంద్రప్రభుత్వం నిధులు ఇవ్వదని స్పష్టం చేశారు. ప్రణాళికాబద్ధంగా, నాణ్యతతో పనులు చేయాలని దిశానిర్దేశర చేశారు. హడావిడిగా పాచిపోయిన సిమెంట్‌తో పనులు చేస్తే అవి కూలిపోతాయని హెచ్చరించారు. గత పుష్కరాల్లో జరిగిన తొక్కిసలాట వంటి ఘటనలు మళ్లీ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని పవన్ కల్యాణ్ సూచించారు. గోదావరి పుష్కరాలు అంటే కేవలం రాజమండ్రికే పరిమితం కాదని, 6 జిల్లాల్లోని 274 పంచాయతీల్లో ఏర్పాట్లు చేయాల్సి ఉంటుందని పవన్ కల్యాణ్ తెలిపారు. అన్ని ప్రాంతాల్లో భక్తులకు సమాన సౌకర్యాలు కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. పుష్కరాల పనుల సన్నద్ధతపై రాష్ట్ర కేబినెట్‌లో చర్చిస్తామని వెల్లడించారు. కేంద్ర నిధుల కోసం ప్రధానమంత్రి నరేంద్రమోదీ వద్దకు వెళ్లే సమయంలో అన్నివిధాలుగా సిద్ధంగా ఉండాలని అధికారులకు సూచించారు. గోదావరి నదిలో భక్తులు మురికినీళ్లలో స్నానం చేయడం సరికాదని పేర్కొన్నారు. గోదావరి కాలుష్య నివారణకు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పర్యావరణ పరిరక్షణతో పాటు పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. గోదావరి పుష్కరాలను



విజయవంతం చేయడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు, అన్ని శాఖలు సమన్వయంతో కలిసి పనిచేయాలని పవన్ కల్యాణ్ దిశానిర్దేశర చేశారు. అలాగే, తూర్పుగోదావరి జిల్లా అధికారులతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో గోదావరి నది కాలుష్యానికి కారణాలపై ఆరా తీశారు. క్లీన్ కృష్ణా, గోదావరి మిషన్ పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పరిశ్రమ వ్యర్థాలు ఎట్టి పరిస్థితుల్లోనూ నదుల్లో కలవకూడదని హుకుం జారీ చేశారు. పరిశ్రమ వ్యర్థాలపై పీసీబీ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కలుషిత నీరు సాగునీటి కాలువల్లో కలవకుండా చర్యలు చేపట్టాలని మార్గనిర్దేశర చేశారు. మురుగునీటిని శుద్ధి చేశాకే నదులు, కాలువల్లో కలపాలని సూచించారు. మురుగునీటి హాట్ స్పాట్లు ఎక్కడెక్కడ ఉన్నాయో గుర్తించాలని నిర్దేశిరచారు. కాలుష్య నివారణకు కలెక్టర్లు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పంచాయతీల్లో మురుగునీరు ఎందుకు శుద్ధి చేయట్లేదని ప్రశ్నించారు. మురుగునీటిని నేరుగా పంట కాలువల్లో ఎందుకు కలిపేస్తున్నారని నిలదీశారు. నదిలో, తాగునీటిలో మురుగునీటిని కలపడం సరికాదని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# అధికారంలోకి వస్తామని పగటి కలలు

## కులాల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయ పబ్బం
## జగన్ తీరుపై మండిపడ్డ ఎమ్మెల్యే ధూళిపాళ్ల

గుంటూరు,మే25: కులాల మధ్య చిచ్చుపెట్టడమే వైకాపా నేతల పని అని పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర అన్నారు. వైకాపా హయాంలో బడుగువర్గాలపై దాడులు చేశారని అన్నారు. గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా వ్యతిరేక చర్యల వల్లే సార్వత్రిక ఎన్నికల్లో ఆ పార్టీని 11 సీట్లకు పరిమితం చేశారని విమర్శించారు. ప్రజల తీర్పు



చూసిన తర్వాత కూడా వైకాపా నేతల్లో మార్పు రాలేదు. వివాదాలు సృష్టించి యువతను కేసుల్లో ఇరికిస్తున్నారు. మళ్లీ అధికారంలోకి వస్తామని పగటి కలలు కంటున్నారని మండిపడ్డారు. ఐదేళ్ల పాలనలో ప్రజాస్వామ్య వ్యవస్థలను ధ్వంసం చేశారు. జడ్జిలు, వాళ్ల కుటుంబసభ్యులపైనా దుష్ప్రచారం చేశారు. మాట వినలేదని అనేక మందిని హత్య చేశారు. ప్రజలు అధికారం ఇవ్వలేదనే అక్కసుతో దాడులకు పాల్పడుతున్నారు. ఎక్కిడికి వెళ్లినా డ్రామాలు ఆడటమే వైకాపా నేతల పని అని ధూళిపాళ్ల అన్నారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కులాల మధ్య చిచ్చుపెట్టడమే జగన్ అండ్ కో పని అని ధ్వజమెత్తారు. వైసీపీ హయాంలో బడుగువర్గాలపై దాడులు చేశారని ఆరోపించారు. ప్రజల తీర్పు చూసిన తర్వాత కూడా వైసీపీ నేతల్లో మార్పు రాలేదని ఎమ్మెల్యే ధూళిపాళ్ల ÷ర్ అయ్యారు. వివాదాలు సృష్టించి యువతను పలు కేసుల్లో ఇరికిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ అండ్ కో మళ్లీ అధికారంలోకి వస్తామని పగటి కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. ఐదేళ్ల పాలనలో ప్రజాస్వామ్య వ్యవస్థలను ధ్వంసం చేశారని ఆరోపించారు. జడ్జిలు, వాళ్ల కుటుంబసభ్యులపైనా కూడా దుష్ప్రచారం చేశారని ఆగ్రహించారు. జగన్ అండ్ కో మాట వినలేదని అనేకమందిని హత్య చేశారని ఆరోపించారు. ప్రజలు అధికారం ఇవ్వలేదనే అక్కసుతోనే ఈ దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. ఎక్కడికి వెళ్లినా డ్రామాలు ఆడటమే వైసీపీ నేతలు పనిగా పెట్టుకున్నారని సెటైర్లు గుప్పించారు. మొక్కజొన్న రైతన్నలకు న్యాయం చేయాలని అడిగితే తప్పు లేదని.. కానీ రైతుల పేరుతో దీక్ష పెట్టి తనపై, సంగం డెయిరీపై వైసీపీ నేతలు విమర్శలు చేశారని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ దుయ్యబట్టారు. గత 15 ఏళ్లుగా డెయిరీ అవసరాల కోసం మొక్కజొన్న కొంటున్నామని ప్రస్తావించారు. ప్రభుత్వాలపై ఆధారపడి తాము వ్యాపారం చేయటం లేదని స్పష్టం చేశారు. మొక్కజొన్న కొనాలంటే కేందప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని అన్నారు. మొక్కజొన్న త్వరగా కొనాలని సీఎం చంద్రబాబు కేంద్రానికి లేఖ రాశారని చెప్పుకొచ్చారు. జగన్ రాజకీయ లబ్ది కోసం అన్నదాతలపై మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. మహిళలను రోడ్లపైకి రెచ్చగొట్టి పంపించి వారిపై కేసులకు కారణం అయ్యారని అన్నారు. అంబటి మురళి తన రాజకీయ అవసరాల కోసం మహిళలను రెచ్చగొడుతున్నారని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ప్రధాని మోడీ విధానాలే దేశానికి శాపం

మీడియా సమావేశంలో వీహెచ్ విమర్శలు

హైదరాబాద్,మే25(సాక్ష్యం): ప్రధాని నరేంద్ర మోదీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్లే దేశం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయిందని.. తెలంగాణ ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గాంధీ భవన్‌లో సోమవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశంలో ప్రస్తుతం నెలకొన్న పెట్రోల్ కొరత, విపరీతమైన ధరల పెరుగుదల, అంతర్జాతీయ పరిణామాలు, దేశ ఆర్థిక పరిస్థితిపై ఆయన మీడియాతో మాట్లాడుతూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. వీ.హెచ్ మాట్లాడుతూ.. 'దేశంలో సామాన్యుడు ఎక్కడికి వెళ్లినా పెట్రోల్ బంకుల్లో 'నో స్టాక్' బోర్డులు దర్శనమిస్తున్నాయి. ఇది కేంద్ర ప్రభుత్వ ఘోర వైఫల్యానికి నిదర్శనం. మోదీ నిర్ణయాల వల్ల ఆయన స్నేహితులు అంబానీ, అదానీ లాభపడుతున్నారు. ప్రధాని మోదీ నిరంతరం జపించే 'సబ్ కా సాత్-సబ్ కా వికాస్' అనేది కేవలం ఎన్నికల నినాదంగానే మిగిలిపోయింది. ఆచరణలో మాత్రం అది 'అందరినీ ఇబ్బంది పెట్టే' విధానంగా మారింది. యుద్ధాన్ని ఆపేందుకు మోదీ ఎందుకు ప్రయత్నం చేయలేదు? మోదీకి ట్రంప్ ఫ్రెండ్ అని అంటారు కదా ట్రంప్‌కి చెప్పి యుద్ధాన్ని ఆపవచ్చు కదా. దేశ ఆర్థిక పరిస్థితి కుంగి పోతోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నిరంతరం హెచ్చరిస్తున్నా పట్టించుకోవడం లేదు. ఎన్నికల్లో ఎలా గెలవాలో తెలిసిన అమిత్ షాకి ఆర్థిక సంక్షోభాన్ని ఎలా ఎదుర్కోవాలో తెలియడం లేదా?' అని అన్నారు.

## ప్రైవేట్ ఆయిల్ గోదాంలో మంటలు

అగ్నిప్రమాదంలో పేలిపోయిన ఆయిల్ బ్యారెళ్లు

చెన్నై,మే25(సాక్ష్యం): తమిళనాడు రాజధాని చెన్నై పరిధిలోని మణలి ప్రాంతంలో సోమవారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. లక్ష్మీనగర్‌లోని ఒక ప్రైవేట్ ఆయిల్ గోదాంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. గోదాంలో భారీగా నిల్వ ఉంచిన ఆయిల్ బ్యారెళ్లు వరుసగా పేలిపోయాయి. ఈ ప్రమాదంలో ఒక మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. గోదాంలో దాదాపు లక్ష లీటర్ల ముడి చమురు (క్రూడ్ ఆయిల్) నిల్వ ఉన్నట్లు సమాచారం. మంటల తీవ్రతకు ఆయిల్ బ్యారెళ్లు పెద్ద శబ్దాలతో పేలుతూ, దాదాపు 60 అడుగుల ఎత్తు వరకు పైకి ఎగిరిపడ్డాయి. ప్రమాద స్థలం నుంచి దట్టమైన నల్లటి పొగ మైళ్ల దూరం వరకు వ్యాపించడంతో మణలి, దాని పరిసర ప్రాంతాలు దట్టమైన పొగతో నిండిపోయాయి. స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురై ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. సమాచారం అందుకున్న వెంటనే మణలి, ఎన్నూర్, మాధవరం ప్రాంతాల నుంచి భారీగా ఫైర్ ఇంజిన్లు రంగంలోకి దిగాయి. అయితే, ఆయిల్ బ్యారెళ్లు నిరంతరాయంగా పేలుతుండటంతో అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. ఆరు గంటలుగా సిబ్బంది మంటలను అదుపు చేసేందుకు శతవిధాలా ప్రయత్నిస్తున్నారు. సాధారణ నీటితో ఆయిల్ మంటలు అదుపు కాకపోవడంతో, రసాయన నురుగు కలిపిన నీటిని ఉపయోగించి మంటలను అణచివేసేందుకు రెస్క్యూ టీమ్స్ రంగంలోకి దిగాయి. ఈ ప్రమాదంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కనీస భద్రతా ప్రమాణాలు, ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోకుండానే నివాస ప్రాంతాలకు సమీపంలో ఇలాంటి ప్రమాదకరమైన ఆయిల్ గోదాంలను నిర్వహిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ప్రస్తుతానికి ప్రమాద స్థలంలో ఉద్రిక్త పరిస్థితి కొనసాగుతుండగా, పోలీసులు కేసు నమోదు చేసి ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలపై దర్యాప్తు జరుపుతున్నారు. ఈ ప్రమాదంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కనీస భద్రతా ప్రమాణాలు, ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోకుండానే నివాస ప్రాంతాలకు సమీపంలో ఇలాంటి ప్రమాదకరమైన ఆయిల్ గోదాంలను విచ్చలవిడిగా నిర్వహిస్తున్నారని ఆరోపిస్తున్నారు.

## తమిళనాడులోనూ రైతుల రుణమాఫీ

**కోఆపరేటివ్ బ్యాంకు రుణాల మాఫీ ప్రకటన**
**50వేల వరకు రుణమాఫీకి సిఎం విజయ్ ఆదేశం**

చెన్నై,మే25(సాక్ష్యం): తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ రైతులకు ఉపశమనం కలిగించే కీలక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు కోఆపరేటివ్ బ్యాంక్ నుంచి తీసుకున్న పంట రుణాలను మాఫీ చేస్తున్నట్టు సోమవారంనాడు ప్రకటించారు. ప్రభుత్వం ప్రకటించిన రుణ మాఫీ ప్రకారం రూ.50,000 వరరూ పంట రుణాలు తీసుకున్న సన్నకారు



రైతులకు పూర్తిగా రుణ మాఫీ చేస్తారు. రూ.50 వేలకు పైబడి తీసుకున్న రుణాలకు 50 శాతం మాఫీని ప్రకటించారు. ముఖ్యమంత్రి విజయ్ నేతృత్వంలో సచివాలయంలో జరిగిన ఉన్నత స్థాయి సమీక్షా సమీపంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆ ప్రకారం 2025 మే 1 నుండి 2026 ఫిబ్రవరి 28 మధ్యకాలంలో సహకార బ్యాంకుల్లో తీసుకున్న రుణాలకు మాత్రమే తాజా రుణమాఫీ వర్తిస్తుంది. ప్రభుత్వ నిర్ణయంతో 14.22 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరుతుందని, రాష్ట్ర ఖజానాపై రూ.2,044 కోట్ల భారం పడుతుందని విజయ్ తెలిపారు. కావేరీ నదిపై కర్ణాటక ప్రతిపాదిత మేకేదాటు ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వ ఏవిధంగా స్పందించాలనే దానిపై కూడా ముఖ్యమంత్రి విజయ్ ఉన్నత స్థాయి సమావేశంలో చర్చించారు. కర్ణాటక ప్రతిపాదనను తమిళనాడు వ్యతిరేకిస్తూ వస్తోంది. ప్రాజెక్టు నిర్మాణంతో రాష్ట్రాలకు రావాల్సిన జలాలపై ప్రభావం పడుతుందని, రైతులకు నష్టం జరుగుతుందని తమిళనాడు ప్రభుత్వ వాదనగా ఉంది. కర్ణాటకలో ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఇటీవల భూమిపూజ జరగడం, ఈ వివాదంపై లీగల్ స్టాటస్‌ను విజయ్ సమావేశంలో అధికారులు సమీక్షించారు. కోర్టు అభిప్రాయాలను పరిగణనలోకి తీసుని సమగ్ర సంప్రదింపుల అనంతరం తీసుకోవాల్సిన లీగల్ చర్యలను వేగవంతం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. మంత్రి ఎన్.ఆనంద్, ఆధవ్ అర్జున, ఆర్.నిర్మల్‌కుమార్, అడ్వకేట్ జనరల్ విజయ్ నారాయణ్ తదితర అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## నాలుగోసారి పెరిగిన
# పెట్రో ధరలు



మొదటిపేజీ తరువాయి..

రూ.8 వరకు పెరిగినట్లు అంచనా. తాజా పెంపుతో ఢిల్లీలో పెట్రోల్ ధర లీటరుకు రూ.102.12, డీజిల్ రూ.95.20కు చేరింది. హైదరాబాద్‌లో పెట్రోల్ రూ.115.58, డీజిల్ రూ.103.74గా నమోదవగా, విజయవాడలో పెట్రోల్ ధర రూ.117.19, డీజిల్ రూ.104.88కు పెరిగింది.

ఇంధన ధరల పెరుగుదలకు ప్రధాన కారణంగా అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరల పెరుగుదలని నిపుణులు పేర్కొంటున్నారు. పశ్చిమాసియా ప్రాంతంలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు, చమురు సరఫరాపై నెలకొన్న అనిశ్చితి కారణంగా గ్లోబల్ మార్కెట్‌లో క్రూడ్ ఆయిల్ ధరలు ఎగబాకుతున్నాయి. ఈ ప్రభావాన్ని చమురు మార్కెటింగ్ సంస్థలు నేరుగా వినియోగదారులపై మోపుతున్నాయని విశ్లేషకులు అంటున్నారు. ఇంధన ధరల పెరుగుదల ప్రభావం కేవలం వాహనదారులకే పరిమితం కాకుండా రవాణా ఖర్చులు, నిత్యావసర సరుకుల ధరలపై కూడా పడే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. అంతర్జాతీయ పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారితే భవిష్యత్తులో కూడా ఇంధన ధరలు పెరిగే అవకాశాలు ఉన్నాయని భావిస్తున్నారు.

# బీఆర్ఎస్ వచ్చాక 24 గంటల తాగునీరిస్తాం

మొదటిపేజీ తరువాయి..

కాంగ్రెస్ పరిపాలన గురించి అవగాహన ఉంది కాబట్టే నగర ప్రజలు ఒక్క సీటు కూడా ఇవ్వలేదని మాజీ మంత్రి అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ కార్యకర్తలకు స్పెషల్ ఇంటెన్సివ్ రివ్యూపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రత్యేక ప్రజెంటేషన్ ఇచ్చారు. సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్ కట్టిన ఫ్లై ఓవర్లు, ఆసుపత్రులు, భవనాలను ఓపెన్ చేస్తూ తామే చేశామనీ అబద్దాలు చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. గతంలో కేవలం అభివృద్ధిపైన మాత్రమే దృష్టి సారించామని.. ఈసారి అధికారంలోకి వచ్చాక పార్టీకి అండగా ఉన్న కార్యకర్త, నాయకుడికి తగిన అవకాశం, గౌరవం



కల్పిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్, బీజేపీ నమోదు చేసిన దొంగ ఓట్లు, డూప్లికేట్ ఓట్ల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ఏ ఒక్కరి ఓటు కోల్పోకుండా బీఆర్ఎస్ శ్రేణులు పనిచేయాలని నేతలకు కేటీఆర్ దిశానిర్దేశర చేశారు. కేసీఆర్ ఒక్క రూపాయికే నల్లా కనెక్షన్ ఇచ్చి ఇంటింటికీ మంచినీటి గోస తీర్చారని కేటీఆర్ తెలిపారు. ఏడాదిన్నరలోనే కేసీఆర్ 24 గంటల కరెంటు ఇచ్చారని పేర్కొన్నారు. 2028లో మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో 24 గంటలు మంచినీళ్లు ఇస్తామని తెలిపారు. వ్యవసాయం, పరిశ్రమలకు కేసీఆర్ 24 గంటల కరెంటు ఇచ్చారని కేటీఆర్ తెలిపారు. 24 గంటలు మంచినీళ్లు ఇచ్చేది కూడా కేసీఆరే అని స్పష్టం చేశారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం దివాళా తీసిందని కేటీఆర్ తెలిపారు. ఇందిరాపార్క్ దగ్గర సెంట్రింగ్ కార్మికులు ఆందోళన చేస్తున్నారని పేర్కొన్నారు. సెంట్రింగ్ వర్కర్లు, నిర్మాణ రంగ కార్మికులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. మళ్లీ రాబోయేది కేసీఆర్.. గులాబీ జెండానే అని చెప్పారు. బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే మిమ్మల్ని ఆదుకుంటామని అన్నారు. సెంట్రింగ్ కార్మికులకు బీమాతో పాటు ఇతర సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తాం.. సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. కూకట్‌పల్లిలోని 15 డివిజన్లలో కొత్త అధ్యక్షులను నియమిస్తామని కేటీఆర్ తెలిపారు. జూన్‌లో బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు ప్రారంభిస్తామని పేర్కొన్నారు. కూకట్‌పల్లిలో కార్పొరేటర్లు నిబద్ధత కలిసిన సైనికుల్లా పనిచేశారని అన్నారు. ఎవరైతే ప్రజల చుట్టూ తిరుగుతారో.. వాళ్లకే కార్పొరేట్ టికెట్లు ఇస్తామని పునరుద్ఘాటించారు. ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని బీఆర్ఎస్ నాయకులకు పిలుపునిచ్చారు. సర్వేల ఆధారంగా కార్పొరేటర్లకు టికెట్లు కేటాయిస్తామని చెప్పారు. డిజిటల్ పద్ధతిలో పార్టీ సభ్యత్వ నమోదు చేపడుతున్నామని తెలిపారు. సభ్యత్వ నమోదు తర్వాత కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సర్‌పై అవగాహన కల్పిస్తామని చెప్పారు. తెలంగాణలో 3.39 కోట్ల ఓటర్లు ఉన్నారని అన్నారు. రాష్ట్రంలో 35,985 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. మన పార్టీ తరఫున బూత్ లెవల్ ఏజెంట్లను ఏర్పాటు చేసుకున్నామని చెప్పారు. ప్రతి ఓటు విలువైనదే.. నా పోలింగ్ బూత్ నా బాధ్యత అనే స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో పేదలు సుఖంగా జీవించారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. తమ హయాంలో ఏ ఒక్కరినీ ఇబ్బంది పెట్టలేదని చెప్పారు. పేదలు తెలియక ప్రభుత్వ భూముల్లో ఇళ్లు కట్టుకుంటే జీవో 58, 59 కింద పట్టాలు ఇచ్చామని అన్నారు. రెండున్నర లక్షల మంది పేదలకు పట్టాలు ఇచ్చిన మహానాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. హైదరాబాద్ నగరంలో ఒక్క ఇందిరమ్మ ఇల్లు కట్టినట్లు చూపిస్తే నేను శాశ్వతంగా రాజకీయ సన్యాసం తీసుకుంటానని సవాలు విసిరారు. ఇందిరమ్మ రాజ్యం అంటూ శనివారం, ఆదివారం నాడు ఇండ్లు కూలగొట్టారని కేటీఆర్ మండిపడ్డారు. కూకట్‌పల్లిలో బుచ్చమ్మ ఇంటికి హైడ్రా అధికారులు నోటీసులు అంటించారని.. ఇల్లు పోతుందనే భయంతో ఆ మహిళ ఆత్మహత్య చేసుకుందని తెలిపారు. హైదరాబాద్‌లో ఒక్క ఇల్లు కట్టలేదు.. కానీ కూలగొట్టిన ఇండ్లు వేలల్లో ఉన్నాయని పేర్కొన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం అంటే ఇండ్లు కూలగొట్టే ప్రభుత్వమని ఎద్దేవా చేశారు. గుంపు మేస్త్రీ అంటే ఇళ్లను కట్టాలి కానీ రేవంత్ రెడ్డి మాత్రం ఇళ్లను కూలగొడుతున్నాడని మండిపడ్డారు. దేశం మొత్తం కాంగ్రెస్ దరిద్రాన్ని వదిలించు కున్నారని.. తెలంగాణలో మాత్రం ఆ దరిద్రాన్ని తెచ్చుకున్నామని అన్నారు. దొంగ గ్యారంటీ కార్డులతో కొంప ముంచారని మండిపడ్డారు. కేసీఆర్ కల్యాణ లక్ష్మికి రూ.లక్ష ఇస్తే.. కాంగ్రెస్ వాళ్లు అదనంగా తులం బంగారం ఇస్తామని అన్నారని గుర్తుచేశారు. రెండున్నరేళ్లలో కాంగ్రెస్ ఒక్క రూపాయి అయినా పెన్షన్ పెంచిందా అని కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లయ్యిందని.. ఒక్కరికైనా రూ.2500 వచ్చాయా అని అడిగారు. కోడలుకు రూ.2500 ఇస్తామన్నాడని.. అత్తకు 4వేల పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చాడని తెలిపారు. ఇలా ప్రతి వర్గానికి శఠగోపం పెట్టారని అన్నారు. కేసీఆర్ హైదరాబాద్‌లో 350 బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేశారని కేటీఆర్ తెలిపారు. టీ హబ్ పేరిట డయాగ్నోస్టిక్ సెంటర్లు ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. నిజాం కట్టిన ఆస్పత్రులు తప్ప కాంగ్రెస్ ఒక్క ఆస్పత్రి కట్టలేదని అన్నారు. కేసీఆర్ హయాంలో నగరానికి నాలుగు వైపులా 4వేల పడకలతో టిమ్స్ పేరుతో 4 ఆస్పత్రుల నిర్మాణం చేపట్టామని తెలిపారు. కేసీఆర్ నిర్మాణం చేస్తే రేవంత్ రెడ్డి కత్తెర పట్టుకుని తిరుగుతున్నాడని విమర్శించారు.

# దుర్భర పరిస్థితుల్లో తెలంగాణ రైతులు

## ధాన్యం కొనుగోళ్లపై ప్రభుత్వం అబద్దాలు
## ఎన్సాన్‌పల్లి ఐకెపి సెంటర్ సందర్శించిన హరీష్ రావు

సిద్దిపేట,మే25(సాక్ష్యం): ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రైతులు అరిగోస పడుతున్నారని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. యూరియా, సాగునీరు, కరెంట్ సరఫరా, పండిన పంట కొనుగోలులో ప్రభుత్వం పూర్తిగా ఫెయిల్ అయ్యిందన్నారు. రైతులు ఇంత బాధపడటం మొట్టమొదటి సారి



చూస్తున్నామన్నారు. సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్ పల్లి గ్రామంలోని ఐకేపీ సెంటర్లో వరి ధాన్యాన్ని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ.. గతంలో ఈ ప్రభుత్వం ఉన్నా ఇట్లాంటి దుర్భర పరిస్థితులు ఎదురు కాలేదని చెప్పుకొచ్చారు. 'ఉత్తమ్ నీది నోరా మోరా.. మొన్న 90 లక్షల మెట్రిక్ టన్నులు కొంటాం అని చెప్పి ఇప్పుడు 70 లక్షల మెట్రిక్ టన్నులు కొంటాం అనడం ఎంతవరకు సబబు' అని ప్రశ్నించారు. కేంద్రంపై నెపం నెట్టడం కాదని.. కేంద్రం మెడలు వంచి ధాన్యం కొనాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. కోటి మెట్రిక్ టన్నుల ధాన్యంలో 70 లక్షలు కొంటే మిగతా ధాన్యాన్ని రైతులు ఏం చేసుకోవాలని మాజీ మంత్రి ప్రశ్నించారు. తాలు పెడితే తోలు తీస్తా అని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నారని.. సిద్దిపేట నియోజకవర్గంలో క్వింటాల్‌కు 5 కిలోలు తరుగు తీస్తున్నారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతులు ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వానికి కనికరం లేకుండా పోయిందని విమర్శించారు. రోహిణి కార్తె వచ్చినా కళ్లాల్లోనే ధాన్యం, రైతులు ఉన్న పరిస్థితి నెలకొందన్నారు. ఇప్పటిదాకా ప్రభుత్వం 50 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే కొన్నదని తెలిపారు. రైతులు గుండెలు బాదుకుంటున్నా ఈ ప్రభుత్వానికి కళ్లు కనబడటం లేదంటూ విమర్శలు గుప్పించారు. వరి కుప్పలపైనే రైతులు ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 12 మంది రైతులు ప్రాణాలు వదిలారని హరీశ్ రావు తెలిపారు. 'మిషన్ మోడ్‌లో వడ్లు కొనాలని రేవంత్ అంటున్నారు. నీది మిషన్ మోడ్ కాదు.. కమిషన్ మోడ్. నిన్న కేబినెట్ మీటింగ్‌లో ధాన్యం కొనుగోలుపై అధికారులకు ఆదేశాలు ఇస్తారని రైతులు ఆశించారు. రైతుల ఆశలు నిరాశ అయ్యాయి. 45 రోజుల్లో మొత్తం రైతుబంధు వేస్తానని చెప్పి 60 రోజులు గడిచినా వేయలేదు. రేవంత్ రెడ్డి కేవలం పేపర్ టైగర్ మాత్రమే... దేవుని మీద ఒట్టు పెట్టి మాట తప్పిన రకం నువ్వు. ఢిల్లీ ట్రిప్పులు మాని.. లారీల ట్రిప్పులు పెంచు. ఒకటి, రెండు రోజుల్లో మార్పు రాకుండే స్వయంగా నేనే కలెక్టరేట్ ఎదుట నిరవధిక ధర్నా చేపడతా. వేలాది మంది రైతులతో రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్‌లను దిగ్బంధిస్తాం. రాజకీయ విమర్శలు మాని పరిష్కార మార్గాలు చూడండి' అంటూ మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

## నేషనల్ హైవే అథారిటీకి దక్కని ఊరట

మొదటిపేజీ తరువాయి..

కలిగినట్లు అయింది. అలాగే అధికారులు పెంచిన నష్టపరిహార మొత్తాన్ని విత్‌డ్రా చేసుకోవచ్చని రైతులకు వెల్లడించింది. నగదు విత్‌డ్రా చేసుకుంటే తర్వాత రికవరీ కష్టమన్న ఎన్‌హెచ్ఏఐ వాదనను ఈ కేసు విచారణ జరుపుతున్న సుప్రీంకోర్టు ధర్మాసనం




తోసిపుచ్చింది. కేవలం ఆర్థిక భారాన్ని సాకుగా చూపి భూ బాధితులకు అందాల్సిన న్యాయమైన పరిహారాన్ని ఆపలేరని స్పష్టం చేసింది. కోర్టు విధించిన షరతులకు లోబడి పెరిగిన పరిహారం మొత్తాన్ని తెలంగాణ భూయజమానులు విత్‌డ్రా చేసుకోనున్నారు.

## పెట్రో ధరల పెంపు ఎవరి కోసం

**ఎవరి లాభంకోసం ధరలు పెంచుతున్నారు**
**కేంద్రం తీరుపై మండిపడ్డ మల్లికార్జున ఖర్గే**

న్యూఢిల్లీ,మే25(సాక్ష్యం): రోజురోజుకు పెరుగుతోన్న ఇంధన ధరల పై కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే ఆందోళన వ్యక్తంచేశారు. ఈ రోజువారీ దోపిడీ వల్ల ఎవరు లాభపడుతున్నారని ప్రశ్నించారు. సామాన్యుల పొదుపును తగలబెట్టడానికి మోదీ ప్రభుత్వం పెట్రోల్ చల్లుతోందని విమర్శించారు. 2014లో రూ.71.41 ఉన్న లీటర్ పెట్రోల్ ధరను మోదీ సర్కారు 2026 నాటికి రూ.102.12కు చేర్చిందని ఎద్దేవా చేశారు. రెండు వారాల లోపే పెట్రోల్, డీజిల్ ధరలను పెంచడం ఇది నాలుగోసారి అని.. ఈ రోజువారీ ఇంధన దోపిడీ ఇంకా ముగిసిపోలేదన్నారు. గత 12 ఏళ్లలో మోదీ ప్రభుత్వం ఇంధనంపై రూ.43 లక్షల కోట్లు దోచుకుందని దుయ్యబట్టారు. పెట్రోల్, డీజిల్ ధరలు నాలుగోసారి పెరగడంతో ఈరోజు హెచ్‌పీసీఎల్, బీపీసీఎల్, ఐఓసీ షేర్లు వరుసగా 5.8, 4.44, 3.90 శాతం పెరిగాయన్నారు. ప్రజల అవసరాల కంటే లాభానికే ప్రాధాన్యం ఇవ్వడం భాజపా నైజమన్నారు. ఇంధన ధరల పేరుతో రైతుల నుంచి ఎంఎస్ఎంఈల వరకు, సమాజంలోని ప్రతి వర్గం భాజపా దోపిడీ భారాన్ని మోస్తోందన్నారు. దేశవ్యాప్తంగా నేడు మరోసారి భారీగా పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయి. లీటర్ పెట్రోల్‌పై రూ.2.84, డీజిల్‌పై రూ.2.86 చొప్పున ప్రభుత్వ రంగ చమురు సంస్థలు పెంచాయి. పెంచిన ధరలు ఇవాళ ఉదయం 6 గంటల నుంచి అమల్లోకి వచ్చాయి. కాగా ఇప్పటికే మూడు విడతలుగా పెట్రోల్, డీజిల్ ధరలను పెంచిన విషయం తెలిసిందే. దీంతో దిల్లీలో పెట్రోల్ ధర రూ.102.12, డీజిల్ రూ.95.20కు చేరింది. హైదరాబాద్‌లో లీటర్ పెట్రోల్ ధర రూ.115.58, డీజిల్ ధర రూ.103.74గా ఉంది.

## సొంత చెల్లెలు, బావ ఫోన్లు ట్యాప్ చేసిన ఘనుడవు

**ఇందిరమ్మ ఇళ్లు ఉంటున్న వారిని అడిగితే తెలుస్తుంది**
**కెటిఆర్ సవాల్‌కు మంత్రి పొంగులేటి ప్రతిసవాల్**

హైదరాబాద్,మే25(సాక్ష్యం): సొంత చెల్లి, బావ ఫోన్‌లు కూడా ట్యాప్ చేసిన కేటీఆర్‌కు ఇందిరమ్మ పేరు పలికే అర్హత కూడా లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఇందిరమ్మ ఇండ్లపై కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి సవాల్ విసిరారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విమర్శలు గుప్పించారు. అధికారంలోకి వచ్చిన తొలి రెండున్నర సంవత్సరాల్లోనే రాష్ట్రంలో 4.5 లక్షల ఇండ్లు నిర్మిస్తున్నాం. ఇందిరమ్మ పాలన అంటే ఏంటో



గ్రామాల్లోకి వెళ్లి ఇందిరమ్మ ఇండ్లు కట్టుకున్న కుటుంబాలను అడిగితే తెలుస్తుంది కేటీఆర్ అంటూ సవాల్ చేశారు. ఫామ్‌హౌస్‌లలో ఉంటే ఏం తెలుస్తుందన్నారు. జూన్ 1న మరో 2.5 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టనున్నారు. హైదరాబాద్ పరిధిలోని మూడు కార్పొరేషన్లలో లక్ష ఇందిరమ్మ ఇండ్లు నిర్మించబోతున్నామని మే 23న జరిగిన మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించాం. రాజకీయ సన్యాసం తీసుకుంటా అంటున్న డ్రామారావు గారు... అసెంబ్లీ ఎన్నికల్లో మిమ్మల్ని ఓడగొట్టి, లోక్‌సభ ఎన్నికల్లో మీకు సున్నా సీట్లు ఇచ్చి, కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ సిట్టింగ్ స్థానాల్లో కూడా మిమ్మల్ని ఓడగొట్టిన ప్రజలంతా.. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ కు సున్నా ఇచ్చేందుకు సిద్దంగా ఉన్నారు. మీరు ప్రత్యేకంగా రాజకీయ సన్యాసం తీసుకోనక్కర్లేదు! రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడగదు. డబుల్ బెడ్ రూం ఇండ్లు లేని గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ ఓట్లు అడగకూడదు. సవాల్‌కు సిద్ధమేనా కేటీఆర్ అని అన్నారు.

## లాలాగూడలో ఘనంగా వేసవి శిబిరం ముగింపు కార్యక్రమం



ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ సీనియర్ నాయకులు కిషోర్ యాదవ్



**సికింద్రాబాద్, మే 25 (సాక్ష్యం):** సికింద్రాబాద్ నియోజకవర్గంలోని ఆర్య నగర్ కమ్యూనిటీ హాల్లో అప్సా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు నిర్వహించిన వేసవి శిబిరం ముగింపు కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు కిషోర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై పాల్గొని మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలను చేపడుతున్న అప్సాకు కృతజ్ఞతలు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్య సమాజ్ కమిటీ సభ్యులు నాగరాజు, అప్సా స్వచ్ఛంద సేవా సంస్థ ఆక్టివిస్ట్ బాలమణి టీచర్, బస్తీ మహిళలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. చిన్నారుల్లో సృజనాత్మకత, క్రమశిక్షణ, సామాజిక అవగాహన పెంపొందించడంలో ఇలాంటి వేసవి శిబిరాలు కీలక పాత్ర పోషి స్తాయని సికింద్రాబాద్ మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిషోర్ యాదవ్ అన్నారు. విద్యతో పాటు సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాల్లో కూడా పిల్లలను ప్రోత్సహించడం వారి సమగ్ర అభివృద్ధికి ఎంతో దోహద పడుతుందని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, స్టేషనరీ సామగ్రిని పంపిణీ చేశారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడగా, చిన్నారులు వివిధ కార్యక్రమాల ద్వారా తమ ప్రతిభను ప్రదర్శించారు.

### హెచ్ఎంటీ నగర్

## పెద్ద చెరువు సుందరీకరణ పనులకు వేగం

**రూ.37.5 కోట్లతో చేపట్టిన పనులను పర్యవేక్షించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**ఉప్పల్, మే 25 (సాక్ష్యం):** రూ.37.5 కోట్ల వ్యయంతో చేపట్టిన హెచ్ఎంటీ నగర్ పెద్ద చెరువు సుందరీకరణ పనుల్లో భాగంగా చెరువు అలుగు తొలగింపు పనులు సోమవారం చేపట్టారు. ఈ పనులను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక నాయకులు, కాలనీ ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, అలుగు





తొలగింపు పనులతో చెరువులోని నీరు బయటకు వెళ్లి త్వరలోనే చెరువు పూర్తిగా ఖాళీ అవుతుందని తెలిపారు. అనంతరం సుందరీకరణ పనులు వేగంగా ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. చెరువు ఖాళీ కావడం, సుందరీకరణ పనులు ప్రారంభం కానుండటంపై నాచారం డివిజన్ పరిధిలోని పలు కాలనీల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, త్వరలోనే పటేల్‌కుంట చెరువు సుందరీకరణ పనులను కూడా ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్‌తో పాటు హెచ్ఎంటీ నగర్, బాపూజీ నగర్, సరస్వతి నగర్, ఇందిరా నగర్, శ్రీ రాఘవేంద్ర నగర్, అన్నపూర్ణ కాలనీ తదితర ప్రాంతాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వ్యభిచార గృహాలపై చీతా ఫోర్స్ మెరుపు దాడి



**ఆర్మూర్ సాక్ష్యం న్యూస్ మే 25:** నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐ. పి. ఎస్ ఆదేశాల మేరకు, నిజామాబాద్ నగరంలో అసాంఘిక కార్యకలాపాల నిర్మూలన లక్ష్యంగా సిసిఎస్, ఏసీపీ ఇంచార్జ్ మస్తాన్ అలీ ఆధ్వర్యంలో ఆదివారంచీతా ఫోర్స్ సిబ్బంది విస్తృత స్థాయి ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నారు ఈ క్రమంలో నాల్గవ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వినాయక్ నగర్, తెలంగాణ పార్క్ పక్కన గల ఓ ఇంటిలో వ్యభిచార కార్యకలాపాలుజరుగుతున్నాయనే విశ్వసనీయసమాచారంతో చీతా ఫోర్స్ సిబ్బంది ఆకస్మికంగా మెరుపు దాడి నిర్వహించారు. పోలీసులు ఇంటిని పూర్తిగా తనిఖీ చేయగా అక్కడ వ్యభిచార కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు గుర్తించారు.దాడి సందర్భంగా అక్కడి నుండి మొత్తం 7 మొబైల్ ఫోన్లు, ముగ్గురు విటులు, 5 మంది విటురాళ్లు, సుమారు రూ.4,870 నగదు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం పట్టుబడిన వారిని, స్వాధీనం చేసుకున్న వస్తువులను తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం 4టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ కి అప్పగించారు.పట్టణ పరిధిలో చట్ట విరుద్ధ కార్యకలాపాలు, వ్యభిచార కేంద్రాలు, మత్తు పదార్థాల అక్రమ రవాణా, జూదం వంటి అసాంఘిక చర్యలపై నిరంతరం కఠిన చర్యలు కొనసాగుతాయని పోలీసులు హెచ్చరించారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచించారు.అలాగే యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి, సమాజ శాంతి భద్రతలకు సహకరించాలని పోలీస్ అధికారులు విజ్ఞప్తి చేశారు.

# రవీంద్రభారతిలో ఘనంగా అవార్డుల ప్రదానోత్సవం

**● సమాచార హక్కు చట్టం సాధన కమిటీకి "బెస్ట్ ఎన్జీవో ఆఫ్ ది ఇయర్ ● 2026" పురస్కారం అందజేత**

**హైదరాబాద్: మే 25 (సాక్ష్యం)** తెలంగాణ సమాజంలో సమాచార హక్కు చట్టం - 2005 మరియు పౌర హక్కుల రక్షణకై, పారదర్శకతకై నిరంతరం శ్రమిస్తున్న "సమాచార హక్కు చట్టం సాధన కమిటీ (రాఇజాజ)" కి దక్కిన అరుదైన గౌరవం నిన్న రవీంద్రభారతి వేదికగా సాకారమైంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ నుండి ఈ ఏడాదికి గానూ ఎంపికైన ప్రతిష్ఠాత్మక "బెస్ట్ ఎన్జీవో ఆఫ్ ది ఇయర్ - 2026 అవార్డును కమిటీ ప్రతినిధులు అత్యంత వైభవంగా అందుకున్నారు. హైదరాబాద్‌లోని ప్రముఖ సాంస్కృతిక వేదిక రవీంద్రభారతిలో జరిగిన ఈ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం ఘనంగా, విజయవంతంగా ముగిసింది. సంస్థ జాతీయ చైర్మన్ డాక్టర్ చంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షులు సూర స్రవంతి లతో పాటు కమిటీ ముఖ్య నాయకులు, ప్రతినిధులు ఈ పురస్కారాన్ని స్వీకరించారు. ఈ చారిత్రాత్మక క్షణంలో భాగస్వాములు అయ్యేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జాతీయ, రాష్ట్ర, జిల్లా, మరియు గ్రామ స్థాయి కమిటీ సభ్యులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. అవార్డును అందుకున్న అనంతరం



రవీంద్రభారతి ప్రాంగణం కమిటీ సభ్యుల హర్షధ్వానాలు, అభినందనలతో మిన్నంటింది.

**ఇది ప్రతి సభ్యుని నిరంతర కృషికి దక్కిన గౌరవం**

ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ చంటి ముదిరాజ్ మాట్లాడుతూ ఈ అవార్డు సమాజంలో మనం తెస్తున్న మార్పుకు, మన నిబద్ధతకు దక్కిన సగర్వ నిదర్శనం. నిరంతరం ప్రజాసేవలో భాగస్వాములవుతున్న మన కమిటీ సభ్యులందరి అలుపెరగని కృషి వల్లే ఈ రోజు ఈ ప్రతిష్ఠాత్మక వేదికపై ఈ గౌరవాన్ని అందుకోగలిగాం. ఈ పురస్కారం భవిష్యత్తులో మన బాధ్యతను మరింత పెంచింది. ఇదే స్ఫూర్తితో ప్రజాసేవలో మన సంస్థ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహిస్తుంది" అని సగర్వంగా ప్రకటించారు. తెలంగాణ ప్రభుత్వ అధికారిక పురస్కారాన్ని అందుకుని, సరికొత్త ఉత్సాహంతో ప్రజాక్షేత్రంలోకి అడుగుపెడుతున్న సమాచార హక్కు చట్టం సాధన కమిటీ సభ్యులందరికీ పలువురు ప్రముఖులు, సామాజిక విశ్లేషకులు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నారు.

**ప్రజాసేవలో సగర్వంగా.. సమాచార హక్కు చట్టం సాధన కమిటీ!**

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కడమంచి అజయ్ కుమార్,రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు అరవింద స్వామి, బాపయ్య,బోగం విష్ణు,ముచ్చర్ల మల్లేష్,మూల జితేందర్ రెడ్డి,గుడ్డేటి ప్రవీణ్,దీపక్ కులకర్ణి,శ్రవణ్,రేపాక కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్, డీజిల్ ధరల పెంపుతో సామాన్యులపై తీవ్ర భారం

**■ కూరెల్లి నాగరాజు గౌడ్ ■ పెంచిన ఇంధన ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్**

**ఉప్పల్, మే 25 (సాక్ష్యం):** దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలు మరోసారి పెరగడంతో సామాన్య ప్రజలపై తీవ్ర ఆర్థిక భారం పడుతోందని బీఆర్ఎస్ యువజన విభాగం మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరెల్లి నాగరాజు గౌడ్ ఆందోళన వ్యక్తం చేశారు. పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను కేంద్ర ప్రభుత్వం తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేశారు. సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ఆయిల్ కంపెనీలు లీటర్ పెట్రోల్‌పై రూ.2.84, డీజిల్‌పై రూ.2.86 చొప్పున ధరలు పెంచడంతో హైదరాబాద్‌లో పెట్రోల్ ధర రూ.115.58, డీజిల్ ధర రూ.103.74కు చేరిందని పేర్కొన్నారు. గత 10 రోజుల్లో నాలుగు సార్లు ఇంధన ధరలు పెరగడం ఆందోళనకరమని అన్నారు. క్రూడ్ ఆయిల్ ధరలు పెరిగాయని చెబుతూ ఇంధన ధరలను పెంచుతున్న ప్రభుత్వం, చమురు ధరలు తగ్గిన సమయంలో ప్రజలకు ఎందుకు ఉపశమనం కల్పించలేదని ఆయన ప్రశ్నించారు. రష్యా నుంచి భారీ డిస్కౌంట్లతో ఆయిల్ దిగుమతులు జరిగినప్పుడు ఆ ప్రయోజనాన్ని ప్రజలకు ఎందుకు అందించలేదని నిలదీశారు. ఇప్పుడు ఆయిల్ కంపెనీలకు నష్టాలు వస్తున్నాయనే పేరుతో ప్రజలపై అదనపు భారం మోపడం సమంజసం కాదని ఆయన విమర్శించారు. ఐదు రాష్ట్రాల



ఎన్నికల ముందు ఇంధన ధరలను పెంచబోమని బీజేపీ నాయకులు చేసిన ప్రకటనలను గుర్తు చేసిన ఆయన, ఎన్నికల అనంతరం పెద్ద ఎత్తున ధరలను పెంచడం ప్రజలను మోసం చేయడమేనని ఆరోపించారు. నిత్యావసర వస్తువుల ధరలు ఇప్పటికే పెరిగిపోతున్న నేపథ్యంలో ఇంధన ధరల పెంపు కారణంగా రవాణా ఖర్చులు మరింత పెరిగి, సామాన్య ప్రజలపై అదనపు భారంగా మారే అవకాశముందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని, రాష్ట్ర ప్రభుత్వం కూడా పెట్రోల్‌పై విధిస్తున్న వ్యాట్‌ను తగ్గించి ప్రజలకు ఉపశమనం కల్పించాలని కోరారు.

# బౌద్ధ నగర్ ప్రజలకు బీజేపీకి మద్దతు ఇవ్వాలని మేకల కీర్తి హర్ష కిరణ్ విజ్ఞప్తి

**సికింద్రాబాద్, మే 25 (సాక్ష్యం):** బౌద్ధ నగర్ బీజేపీ పార్టీ కంటెస్టెడ్ కార్పొరేటర్ మేకల కీర్తి హర్ష కిరణ్ మీడియా సమావేశం నిర్వహించి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి మద్దతు ఇచ్చి గెలిపించాలని బౌద్ధ నగర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బీజేపీ పార్టీలో చేరిన నాటి నుంచి ప్రజా సేవనే ధ్యేయంగా తీసుకుని నిరంతరం ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. బౌద్ధ నగర్ డివిజన్‌లో ఉన్న పలు సమస్యలను స్వయంగా పరిశీలించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల నాయకులు, ప్రజలను కలుపుకుని ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్నామని ఆమె చెప్పారు. గత ఎన్నికల్లో స్వల్ప మెజార్టీతో ఓటమి పాలైనప్పటికీ ప్రజలకు ఎప్పుడూ దూరం కాలేదని, ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉంటూ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని గుర్తు చేశారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసే నాయకుడే నిజమైన నాయకుడని పేర్కొన్న మేకల కీర్తి హర్ష కిరణ్, ఎన్నికల సమయంలో మాత్రమే ప్రజల వద్దకు వచ్చి హామీలు ఇచ్చే నాయకులను ప్రజలు గుర్తించాలని సూచించారు. ప్రతిరోజూ ప్రజా సమస్యలపై పోరాడే నాయకత్వానికి అవకాశం కల్పించాలని కోరారు. బౌద్ధ నగర్ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవ చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, ప్రజల ఆశీర్వాదం మరియు మద్దతుతో మరింత సేవ చేసే అవకాశం కల్పించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు హనుమంతు ముదిరాజ్, సాయ దత్తు, సత్యనారాయణ, శ్రీనివాస్, వనమాల శ్రీనివాస్, భిక్షపతి, క్రాంతి, నాగారాణి, శ్యామ్ బాలయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.





- ప్రజా సేవే ధ్యేయంగా నిరంతరం ప్రజల్లోనే ఉంటున్నామని వెల్లడి

## మాస్టర్ జీ వంటి మహనీయుడిని ప్రభుత్వాలు గుర్తించకపోవడం బాధాకరం: పీవీ రమణ

**సికింద్రాబాద్, మే 25 (సాక్ష్యం):** ప్రముఖ ప్రజా గాయకుడు, రచయిత, కవి, సామాజిక చైతన్యకర్త మాస్టర్ జీ 75వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించనున్న డైమండ్ జూబ్లీ ఉత్సవాల సన్నాహక సమావేశం హైదరాబాద్ నగరంలోని బాగ్ లింగంపల్లిలో గల సుందరయ్య విజ్ఞాన్ భవన్‌లో ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి ప్రముఖ సామాజిక నాయకులు, రచయితలు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, కళాకారులు, ప్రజాసంఘాల నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. జేబీ రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జాతీయ అధ్యక్షులు పీవీ రమణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మాస్టర్ జీ సామాజిక ఉద్యమాలకు, అంబేద్కర్ భావజాల ప్రచారానికి చేసిన సేవలు అపారమని కొనియాడారు. అంబేద్కర్ తత్వాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు మాస్టర్ జీ తన జీవితాన్నే అంకితం చేశారని ఆయన తెలిపారు. దేశవ్యాప్తంగా విశేష ఆదరణ పొందిన "అందుకో దండాలు బాబా అంబేద్కర్" గీతం కోట్లాది మందిలో సామాజిక చైతన్యాన్ని నింపిందని పేర్కొన్నారు. ఆయన రచించిన అనేక పాటలు, కవితలు, ప్రజా గేయాలు అణగారిన వర్గాల్లో ఆత్మగౌరవాన్ని పెంపొందించాయని అన్నారు. మాస్టర్ జీ కేవలం ప్రజా గాయకుడు మాత్రమే కాకుండా గొప్ప రచయిత, కవి, దర్శకుడు, ఉద్యమకారుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి అని పీవీ రమణ పేర్కొన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకే కాకుండా దేశవ్యాప్తంగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉందని తెలిపారు. తన వ్యక్తిగత జీవితాన్ని పక్కనపెట్టి సమాజం, రాష్ట్రం, దేశం కోసం నిరంతరం కృషి చేసిన మాస్టర్ జీ వంటి మహనీయుడిని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఇప్పటివరకు తగిన స్థాయిలో గౌరవించకపోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మాస్టర్ జీకి ప్రభుత్వాలు వెంటనే ప్రతిభా పురస్కారాలు, గౌరవ సన్మానాలు, పరిశోధనాత్మక గుర్తింపులు, నివాస స్థలం, గృహ సౌకర్యం వంటి గౌరవాలను ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రజల కోసం జీవితాన్ని అంకితం చేసిన కళాకారులను గౌరవించడం ప్రభుత్వాల బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో భరత్ భూషణ్ ( ఐ ఆర్ టి ఎస్ రైల్వేస్), నారగోని, భీమ్ రావు, గొల్లపల్లి దయానంద్, నల్ల సూర్యప్రకాశ్, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ పి. రవీంద్ర, ప్రముఖ న్యాయవాది సుదర్శన్, స్కైలాబ్ కుల వివక్ష పోరాట సమితి ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో పాల్గొన్నవారు మాస్టర్ జీకి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అత్యున్నత ప్రతిభా పురస్కారాలు అందించి సముచిత గౌరవం కల్పించాలని ఏకగ్రీవంగా కోరారు.



## హత్య కేసులో నిందితుడికి జీవిత కారాగార శిక్ష

**ఆర్మూర్ సాక్ష్యం న్యూస్ మే25:** మెండోరా పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన హత్య కేసులో నిందితుడికి ఎస్సీ/ఎస్టీ ప్రత్యేక కోర్టు జీవిత కారాగార శిక్ష విధిస్తూ సోమవారంతీర్పు వెలువరించింది.కేసు వివరాల్లోకి వెళితే, మెండోరా మండలంలోని బుసపూర్ గ్రామానికి చెందిన పిర్యాదిదారు సుద్ద లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు , తేది 27-08-2021 తేదీన ఉదయం సుమారు 5 గంటల సమయంలో బుసపూర్ బస్టాండ్ సమీపంలోని హోటల్ వద్ద మృతుడు సుద్ద లింగన్న టీ తాగుతూ ఉండగా ఘటన చోటుచేసుకుంది. అదే సమయంలో నిందితుడు సోమనవీన్ గురడికాపు, బొర్రయ్య మోటార్ సైకిల్‌కు నిప్పు పెట్టగా , దీనిపై లింగన్న బొర్రయ్య ప్రశ్నించగా వారిపై ఆగ్రహం వ్యక్తం చేసిన నిందితుడు చంపేస్తాను అంటూ బెదిరించి అక్కడి నుండి వెళ్లి గొడ్డలి , కొంకి తీసుకొచ్చి లింగన్నపై దాడి చేశాడు. దాడిలో లింగన్న తీవ్ర రక్తగాయాలకు గురికాగా , వెంటనే నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అయితే చికిత్స పొందుతూ లింగన్న మృతి చెందాడు. ఈ ఘటనపై మెండోరా పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.పోలీసులు సమగ్ర దర్యాప్తు చేసి సాక్ష్యాధారాలను కోర్టులో సమర్పించగా , ఎస్సీ / ఎస్టీ ప్రత్యేక కోర్టు రెండవ అడిషనల్ సెషన్ జడ్జ్ ఎస్. నారాయణ విచారణ అనంతరం నిందితుడు సోమ నవీన అలియాస్ నవీన్ రెడ్డి గురడికాపుపై అభియోగాలు రుజువైనట్లు నిర్ధారించి జీవిత కారాగార శిక్షతో పాటు, రూ.2,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. ఈ కేసులో సమర్థవంతంగా దర్యాప్తు నిర్వహించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆర్ దయాకర్ గౌడ్ , మొదటి ఐ.ఓ కే. శ్రీధర్ రెడ్డి , మెండోరా ఎస్.ఐ , రెండవ ఐ.ఓ వి. రఘు (అప్పటి ఎ.సి.పి ఆర్మూర్ ) , జె సుహాసిని జాదవ్ ఎస్సై ప్రస్తుత మెండోరా పోలీస్ స్టేషన్ , లైసెన్ ఆఫీసర్ టి. గోవిందు , కో డ్యూటీ ఆఫీసర్ ఎస్ రాజు కానిస్టేబుల్ 1825 , బి సాగర్ కానిస్టేబుల్ 710 , శ్రీ బి. విక్రమ్ కానిస్టేబుల్ 379 లను నిజాంబాద్ పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య, ఐపిఎస్. అభినందించి ప్రశంసించారు.

# గుర్తు తెలియని వ్యక్తి మృతి

**ఆర్మూర్ సాక్షి న్యూస్ మే25:**



సోమవారం ఉదయం ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి ఇ రోడ్డు దగ్గర గల ఒక మడిగే లోపల ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి మృతదేహం వున్నది అని, స్థానికుడు అయిన అజ్మత్ సమాచారం మేరకు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించాగ, ఒక మగ వ్యక్తి చనిపోయివున్నాడు, అతని వయస్సు సుమారు( 40- 45) సంవత్సరాలు వుండును, మృతదేహం కొద్దిగా ఉబ్బి పోయి ఉన్నది, మృతదేహంపై ఎరుపు రంగు చొక్కా కలదు, నలుపు రంగు చెడ్డి, ధరించి ఉన్నాడు అతని ఎత్తు సుమారుగా 5.6 ఓం కలదు. తల వెంట్రుకలు నలుపు రంగులో కలవు.గడ్డం తెలుపు రంగు లో కలదు. ఇట్టి సంఘటనపై ఆర్మూర్ టౌన్ పోలీసు లు కేసు నమోదు చేసి పంచనామా నిర్వహించి, మృతదేహాన్ని ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురి నందు భద్రపరచనైనది. మృతుడి వివరాలు తెలిసిన వారు ఆర్మూర్ ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్ ను సంప్రదించాలని, 87126 59858, 87125 77701, 87126 59752 పై సెల్ ఫోన్ నంబర్లను సంప్రదించగలరు.

# మహిళల ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి

● జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్,25 మే (సాక్ష్యం)**



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళిక లో మహిళా వారోత్సవాలలో భాగంగా ఖిలా వరంగల్ మండలంలోని పుప్పాలగుట్ట పీహెచ్‌సీలో నిర్వహించిన స్క్రీనింగ్ క్యాంప్‌ను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సోమవారం సందర్శించారు. ఈ సందర్శన లో అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణితో కలిసి క్యాంపులో నిర్వహిస్తున్న ఆరోగ్య పరీక్షలు, వైద్య సేవలను పరిశీలించారు.మహిళల ఆరోగ్య సంరక్షణ అత్యంత ముఖ్యమని పేర్కొంటూ, ప్రతి మహిళ క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రత్యేకించి గ్రామీణ ప్రాంత మహిళల్లో ఆరోగ్యంపై అవగాహన పెంచాలని, వ్యాధులను ముందస్తుగా గుర్తించి చికిత్స అందించేలా స్క్రీనింగ్ క్యాంపులను సమర్థవంతంగా నిర్వహించాలని వైద్య అధికారులను ఆదేశించారు.మహిళలకు అవసరమైన వైద్య సేవలు, మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంక్షేమ శాఖ అధికారి రాజమణి,, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సాంబశివ రావు, ఖిలా వరంగల్ తహసిల్దార్ ఇక్బాల్, సంబంధిత అధికారులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హమాలి కార్మికుల శ్రమను దోచుకుంటున్న పాలకులు

● ఈనెల 30న జనగామలో హమాలీ నాల్గవ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

● సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్యాల సోమన్న

**పాలకుర్తి,మే25(సాక్ష్యం):**



అన్ని రకాల సరుకులు ఎగుమతి దిగుమతిలో కీలక పాత్ర పోషించే హమాలి కార్మికుల శ్రమను పాలకులు దోచుకుంటున్నారని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్యాల సోమన్న విమర్శించారు. సోమవారం పాలకుర్తి మండల కేంద్రంలో హాల్ హమాలి వర్కర్స్ ఫెడరేషన్ సిఐటియు, నాల్గవ రాష్ట్ర మహాసభల కరపత్రం ఆవిష్కరించారులి. ఈ సందర్భంగా సోమన్న పాల్గొని మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు, హమాలీ కార్మికుల సమస్యలు సాధనకై కార్మికులు ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. హమాలీ కార్మికులు నిత్యం శ్రమిస్తున్న చాలీచాలని కూలీలతో దుర్భర జీవితాలతోనే కాలం వెలదీస్తున్నారని తెలిపారు. కూలీతో వారి కుటుంబాలు గడవడం అసాధ్యంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు, హమాలీ కార్మికులకు కనీస వేతనాల చట్టాలు లేవని వారి సంక్షేమం కోసం పాలకులు ఏమాత్రం పనిచేయడం లేదని విమర్శించారు, హమాలీ కార్మికులు ప్రమాదంలో చనిపోతే ప్రభుత్వం వారి కుటుంబానికి భరోసాగా పది లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలన్నారు, రాష్ట్రంలోని హమాలీల సమస్యల పైన చర్చించి భవిష్యత్తు కార్యక్రమాలు రూపొందించడానికి ఈ నెల 30న జనగామలో హాల్ హమాలి వర్కర్ ఫెడరేషన్ రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు పెండ్లి భాస్కర్, తోటరాజు, పరశురాములు, ఏ సమ్మయ్య, కత్తుల అశోక్, దండిగా పెద్దపురం, రాచర్ల రాజు, సారయ్య,ఉప్పలయ్య, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# అన్నవరంలో ప్రత్యేక పూజలు

– బీర్ల అయిలయ్య– అనిత దంపతులు

**యాదగిరిగుట్ట సాక్ష్యం న్యూస్..**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, కాకినాడ జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవాలయంలో లితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య – శ్రీమతి బీర్ల అనిత తమ 25వ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అన్నవరం దేవస్థానంలో అత్యంత ప్రాముఖ్యత కలిగిన శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించి, ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆలేరు నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో, తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా అభివృద్ధి చెందాలని స్వామివారిని ప్రార్థించారు.అలాగే తమ 25వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యక్షంగా, ఫోన్ ద్వారా, సామాజిక మాధ్యమాల ద్వారా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ బీర్ల అయిలయ్య – అనిత దంపతులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా స్వామివారి ఆశీస్సులతో ప్రజాసేవలో మరింత నిబద్ధతతో ముందుకు సాగుతామని తెలిపారు.



# రైతు పండించిన ప్రతి గింజ ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

● కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్

**పర్వతగిరి, మే 25, (సాక్ష్యం):**



రైతు పండించిన ప్రతి గింజ రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులెవరు అంధోలన పడన వసరం లేదని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్. అన్నారు . పర్వతగిరి మండలం లో ఐకెపి ఆధ్వర్యంలో కొనసాగుతున్న వరి దాన్యపు సెంటర్లను సందర్శించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సర్పంచ్ చిదురు శంకర్ తో కలిసి సందర్శించినారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , వ్యవసాయ శాఖ మంత్రి నాగేశ్వరరావు , మా ప్రజా నాయకుడు కే.ఆర్. నాగరాజు ఆధ్వర్యంలో ప్రతిరోజు మిల్లర్లతో ఐకెపి సెంటర్ నిర్వాహకులతో, సొసైటీ సెంటర్ నిర్వాహకులతో, జిల్లా అధికారులతో కలిసి మాట్లాడుతూ రైతు సంక్షేమ కోసం ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ఇప్పటివరకు చౌటపల్లి సొసైటీ పరిధిలోని 81,000 బస్తాలు కొనుగోలు చేశామని, పర్వతగిరి సొసైటీ పరిధిలోని 61,500 పై చిలుకు బస్తాలు కొనుగోలు చేశామని, అదే విధంగా ఐకెపి మహిళా సంఘాల ద్వారా 1,65,486 బస్తాలు ఇప్పటివరకు కొనుగోలు చేసామని మిగిలిన ధాన్యం కూడా కొనుగోలు చేసే విధంగా మా అధికారుల యంత్రాంగం పని చెస్తుందని శ్రీనివాస్ నాయక్ తెలిపారు. గతంలో పాలించిన నాయకులు రైతులను, కౌలు రైతులను తేమ, తరుగు పేరుతో సుమారు క్వింటాకు 10 కిలోల చొప్పున దోచుకున్నారని, మా ప్రజా ప్రభుత్వంలో దళారీ వ్యవస్థ లేకుండా నికరంగ 42 కిలోలు కాంట పెట్టి రెండు మూడు రోజులనే రైతు ఖాతా లో డబ్బులు జమ అవుతున్నాయని తెలిపారు. మొలకెత్తిన ప్రతి గింజ ప్రజా ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది రైతులను ఆదుకుంటుంది. రైతు పక్షనా కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచు శంకర్ మాట్లాడుతూ ప్రతిపక్షాలు మాటలు నమ్మి రైతులు మోసపోవద్దని, రైతులను రాజు చేయడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తుందని సర్పంచ్ తెలిపారు. రైతుల కోసం ప్రజా సంక్షేమం పథకాలు తీసుకొచ్చి రైతులకు సబ్సిడీ విత్తనాలు, సబ్సిడీ పనిముట్లు, సబ్సిడీ ఎరువులు ఇచ్చి రైతులను ఆదుకునే దిశగా మా ప్రభుత్వం పని చేస్తుందని శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు కుసం రాంచందర్, ఉపసర్పంచ్ అనిత రమేష్, వార్డ్ నెంబర్ జనగాం వెంకటేశ్వర్లు, వారితో పాటు రైతులు, హమాలి సంఘం నాయకులు, ఐకెపి నిర్వాహకులు, తదితర కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కబ్జాకు గురైన ప్రభుత్వ భూమి

– పట్టించుకోని రెవెన్యూ అధికారులు

– ప్రజావాణిలో పిర్యాదు చేసిన ఆర్ఎస్పీ

**పర్వతగిరి, మే 25,(సాక్ష్యం):**



ప్రభుత్వ భూమిని ఆక్రమించిన భూ అక్రమ దారునితో రెవెన్యూ అధికారులు కుమ్మక్కై చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారని ప్రజావాణి లో పిర్యాదు చేసినట్లు రెవల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ తెలిపారు. సోమవారం వరంగల్ కలెక్టర్ కార్యాలయం లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో కబ్జాకు గురైన ప్రభుత్వ భూమి పై పర్వతగిరి రెవెన్యూ అధికారులు పట్టించుంచుకోవడం లేదని పిర్యాదులో పేర్కొట్లు వాల్లందాస్ కుమార్ తెలిపారు. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామంలో 2006బి2007 సంవత్సరములో వడ్లకొండ గ్రామంలో 432 సర్వే నెంబర్ లో మూడెకరాల ముప్పై ఒక (3బి031) గుంటల భూమిని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇళ్లస్థలాల కోసం భూమిని కొనుగోలు చేసి ప్రభుత్వం పేరున రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రభుత్వ భూమిని వడ్లకొండ గ్రామానికి చెందిన మమ్మద్ అబ్దుల్ ఘఫూర్ మియా వడ్లకొండ గ్రామంలో కొంతమంది దళారులతో కుమ్మక్కై పేదల కోసం ప్రభుత్వం కొనుగోలు చేసిన ఇండ్ల స్థలాల భూమిని ఆక్రమంగా ఆక్రమించి ప్లాట్ లు చేసి అమ్ముతున్న మమ్మద్ అబ్దుల్ ఘఫూర్ మియా పై స్థానిక పర్వతగిరి తహసిల్దార్ అధికారులకు ఫిర్యాదు చేసి రోజులు గడుస్తున్న పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తూ న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భూ అక్రమదారుడు మమ్మద్ అబ్దుల్ ఘఫూర్ మియా పై చట్టం ప్రకారం చర్యలు తీసుకొని వడ్లకొండ గ్రామంలోయి ప్రభుత్వము ఇళ్లస్థలాల కోసం కొనుగోలు చేసిన భూమిని మండల సర్వేయర్ తో సర్వే చేయించి ప్రభుత్వ భూమికి హద్దులు నిర్ణయించి ప్రభుత్వ భూమిని కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వం అధికారులపై ఉందని గుర్తు చేస్తూ వరంగల్ రెవిన్యూ డివిజనల్ అధికారి ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

## బాల్య వివాహాలు అరికట్టాలి

సర్పంచ్ బానోత్ నిర్మల వెంకన్న

**గోవిందరావుపేట, మే 25, (సాక్ష్యం) :**



గోవిందరావుపేట మండలంలోని కోటగడ్డ, గాంధీనగర్ గ్రామలో ప్రత్యేక గ్రామసభ గాంధీనగర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ బానోత్ నిర్మల వెంకన్న అధ్యక్షతన బాల్య వివాహ రహిత గ్రామం లక్ష్యంతో సోమవారం ప్రత్యేక గ్రామసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమం మహిళలు, పిల్లలు, దివ్యాంగుల సంక్షేమ శాఖ పరిధిలోని జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ ప్రత్యేక గ్రామసభల ప్రధాన ఉద్దేశ్యం బాల్య వివాహాల నిర్మూలన, బాలికల విద్య ప్రోత్సాహం, గ్రామ స్థాయిలో చైల్డ్ ప్రొటెక్షన్ వ్యవస్థను బలోపేతం చేయడం. గ్రామాన్ని బాల్య వివాహ రహిత గ్రామంగా ప్రకటించేందుకు అవసరమైన ప్రమాణాల పై ప్రజలకు అవగాహన కల్పించారు.సభలో పాల్గొన్న అధికారులు బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాల పై వివరించి, ప్రతి వివాహానికి వయస్సు ధృవీకరణ తప్పనిసరని సూచించారు. అలాగే గ్రామంలో బాల్య వివాహాలను అడ్డుకునే చర్యలు, స్కూల్ డ్రాప్ అవుట్ బాలికల పునఃప్రవేశం, అవగాహన కార్యక్రమాల నిర్వహణ పై దృష్టి సారించారు. గ్రామ ప్రజలు బాల్య వివాహాలు జరగనివ్వమని సంకల్పం వ్యక్తం చేసి, గ్రామాన్ని బాల్య వివాహ రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని ప్రతిజ్ఞ చేశారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారులు గ్రామ స్థాయిలో నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తూ, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.ఈ గ్రామసభలో గాంధీ నగర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి రఘు, ఉప సర్పంచ్ వల్లపు మహేష్, వార్డు సభ్యులు, మాలోత్ శంకర్, భూక్య మంజుల, కూరాకుల సురేష్, లిక్కి కుమారస్వామి, తేజావత్ హుని, గాంధీనగర్ గ్రామం ప్రజలు, ఐ సి డి ఎస్ ఇన్చార్జి సీడీపీఓ విజయ , జిల్లా బాలల పరిరక్షణ విభాగం నుండి సోషల్ వర్కర్ శ్రీమతి జ్యోతి, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎం సిబ్బంది మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### పౌష్టికాహారం తీసుకుంటే అనారోగ్యం బారినపడకుండా

# మనల్ని మనం కాపాడుకోవచ్చు: జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి

**సాక్ష్యం న్యూస్ రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ 25**



రంగారెడ్డి జిల్లా కలెక్టర్ పౌష్టికాహారం తీసుకుంటే అనారోగ్యం బారినపడకుండా మనల్ని మనం కాపాడుకోవచ్చని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రక్రియలో భాగంగా సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయ ఆవరణలో మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా వారోత్సవాలులో న్యూట్రిషన్ మిషన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయితో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పోషకాహార మేళ లో భాగంగా ఏర్పాటు చేసిన స్టాల్ లో జిల్లాలోని వివిధ ప్రాజెక్టుల నుండి ప్రదర్శించిన పలు పదార్థాలను రుచి చూసి చాలా బాగున్నాయని తెలిపారు. అంగన్వాడీ ద్వారా గర్భిణులకు ఈ విధమైన పౌష్టికారాన్ని అందించాలని తెలిపారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 6వ తేదీ నుండి ప్రారంభమైన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రక్రియలో ఇప్పటి వరకు ప్రతి వారం ఒక్కో థీమ్ తో



కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, ఇప్పటి వరకు నిర్వహించిన థీమ్ లను కింది స్థాయి నుండి పై అధికారి వరకు అందరూ సమార్ధవంతంగా పని చేసి విజయవంతం చేయడం జరిగింది. అదే విధంగా నేటి (సోమవారం) నుండి ప్రారంభమయిన మహిళా వారోత్సవాలను కూడా అందరూ సమిష్టిగా పని చేసి విజయవంతం చేయాలని సూచించారు. మనం నాణ్యమైన ఆహారం తీసుకోవడం ద్వారా వ్యాధుల బారినపడకుండా మనల్ని మనం కాపాడుకోగలుగుతామని అన్నారు. సేంద్రీయ పద్ధతిలో పండించిన ఆహారాన్ని తీసుకోవాలని అన్నారు. అంగన్ వాడి టీచర్లు గ్రామీణస్థాయి మహిళలకు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా కలిగే ప్రయోజనాల పై అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రభుత్వం గర్భిణీ మహిళలకు, శిశు సంక్షేమం కోసం అంగన్వాడీ ద్వారా పలు పోషక విలువలు కలిగిన బలవర్ధకమైన ఆహారాన్ని అందిస్తుంది. పోషకాహార మేళ ను ప్రజలకు, అధికారులకు ఒక అవగాహన కల్పించడం కోసం నిర్వహించడం జరిగిందని అన్నారు అదనపు కలెక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ మన శరీరం మనం ఉన్నంత వరకు ఉంటుంది. అందుచేత మనం మన శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవాలని, నాణ్యమైన ఆహారాన్ని తీసుకోవాలని, తద్వారా మనకు ఏవిధమైన వ్యాధులు దరి చేరకుండా ఉంటామని అన్నారు. మహిళా వారోత్సవాలలో భాగంగా న్యూట్రిషన్ ఫుడ్ ఎగ్జిబిషన్, అంగన్వాడీ లబ్ధి దారులు, తల్లితండ్రుల చేత వంటలపోటీలు నిర్వహించడం జరిగినది. ఇందులో భాగంగా సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు న్యూట్రిషన్ ఫుడ్ పైన అవగాహన కలిగిస్తూ స్టాల్స్ నందు తృణధాన్యాలు, పప్పు ధాన్యాలు, కూరగాయలు మరియు పండ్లకు సంబంధించిన ఆహార పదార్థాలను స్టాల్ లో ప్రదర్శనకు పెట్టడం జరిగింది. జంక్ ఫుడ్ యొక్క దుష్ప్రభావాలు మరియు న్యూట్రిషన్ ఫుడ్ యొక్క లాభాలను వివరిస్తూ చాట్స్ ని ప్రదర్శించడం జరిగింది. హెల్త్ డిపార్ట్మెంట్ వారి సహకారంతో గర్భిణి బాలింతలు మరియు కిశోర బాలికలకు రక్త హీనత పరీక్షలు నిర్వహించడం జరిగినది. గర్భిణి బాలింతలకు ఐరన్ ఫోలిక్ ఆసిడ్ మాత్రలు, వంటల పోటీలలో గెలుపొందిన వారికి కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శారద, పిడి డిఆర్డిఓ/డిడబ్ల్యూఓ శ్రీలత, సిపిఓ సౌమ్య, జనరల్ మేనేజర్ శ్రీలక్ష్మి, అనిత, పిడి మెప్మా, సిడిపిఓ శాంతి కుమారి, 7 ప్రాజెక్టు ల సిడిపిఓ లు, సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, మరియు ఐఓ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు



సాక్ష్యం
రాష్ట్రీయం
హైదరాబాద్
మంగళవారం 26 మే 2026


## న్యాయవాది కాజా మొయిజుద్దీన్ హత్యను ఖండిస్తున్నాం

### – చౌటుప్పల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తాడూరి పరమేష్

**చౌటుప్పల్ మే 25 (సాక్ష్యం )**



న్యాయవాది కాజా మొయిజుద్దీన్ హత్యను ఖండిస్తూ చౌటుప్పల్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం న్యాయవాదులు విధులను బహిష్కరించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ ఆర్ అసోసియేషన్ అధ్యక్షుడు తాడూరి పరమేష్ మాట్లాడుతూ.. హైదరాబాదులో ప్రత్యర్థులు న్యాయవాది మొయిజుద్దీన్ పై దారుణంగా దాడి చేసి హత్య చేసిన వారిని తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. న్యాయవాదిపై ముందే వచ్చి బెదిరించి దాడి చేసిన నేపథ్యంలో పోలీసులు సరైన భద్రత అందించలేదని ఇది విచారకరమని అన్నారు. మరణించిన న్యాయవాదుడి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం తగినంత భద్రత కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా కోరారు. న్యాయవాద రక్షణ చట్టం అమలులోకి వచ్చినప్పటికీ న్యాయవాదులపై దాడులు కొనసాగడంపై ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా న్యాయవాదులపై దాడులు జరగకుండా ప్రభుత్వం అరికట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భారసోసియేషన్ ఉపాధ్యక్షులు పిట్టల భిక్షమయ్య, సహాయ కార్యదర్శి మక్తల నరసింహ, కల్చరల్ సెక్రటరీ దేశగోని శ్రీశైలం, కార్యవర్గ సభ్యులు ఏం.డి ఖయ్యూం పాషా, పి. కిరణ్, మాజీ అధ్యక్షులు బాల్యం వెంకట చలపతి న్యాయవాదులు ముత్యాల సత్తిరెడ్డి, తడక మోహన్, రాపోలు వేణు, జల్లా రమేష్, జక్కర్తి శేఖర్, నాగరాజు, రవీందర్, రాఘవేంద్ర,శంకర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నక్సల్బరీ పోరాట స్ఫూర్తిని కొనసాగించాలి

### – సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా

**పాలకుర్తి,మే25 (సాక్ష్యం):**



నక్సల్బరీ పోరాట స్ఫూర్తిని కొనసాగించాలని సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా పిలుపునిచ్చారు. సోమవారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ ఆధ్వర్యంలో నక్సల్బరీ పోరాట అమరుల స్మారక దినాన్ని (మే 25) పాటించారు. ఆ చారిత్రిక ఉద్యమంలో మరణించిన అమరవీరులకు ముందుగానివాళులర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన పార్టీ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా, జిల్లా కార్యదర్శి గుమ్మడి రాజుల సాంబయ్య మాట్లాడారు. 1967 మే నెలలో పశ్చిమబెంగాల్ రాష్ట్రంలోని డార్జిలింగ్ జిల్లాలో నక్సల్బరీ గ్రామంలో చారిత్రాత్మక సాయిధ రైతాంగ తిరుగుబాటు ఉద్యమం కామ్రేడ్ చారు మజుందార్ నాయకత్వంలో ప్రారంభమైందని తెలిపారు. ఆనాటి ప్రభుత్వం రైతాంగ ఉద్యమాన్ని క్రూరంగా అణచి వేసిందని ఫలితంగా రైతులు కూలీలు చిన్నారులు ఆ ఉద్యమంలో అమరత్వం పొందారని గుర్తు చేశారు. ఆ పోరాటం దేశవ్యాప్తంగా విస్తరించి సిపిఐ (ఎంఎల్) ఉద్యమంగా రూపుదిద్దుతుందని వారు అన్నారు. నక్సల్బరీ ఉద్యమం గ్రామీణ పేద రైతుల హక్కుల కోసం డిమాండ్ చేసిందని, వసంత మేఘ గర్జనగా పేరొందిందని అన్నారు. ప్రభుత్వాలు మారిన, పాలకులు మారిన భారతదేశ ప్రజల సమస్యలు బాధలు తీరలేదన్నారు. దోపిడి, అణచివేత, అసమానతలు, నిరుద్యోగం పెరిగిపోయిందని, ప్రజలను కుల మతం పేరుతో విభజిస్తూ పరిపాలన కొనసాగిస్తున్నారని, దేశంలో మతోన్మాద పరిపాలన ప్రజల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చి వేసిందని వారు తెలిపారు. ప్రశ్నించే శక్తులను అర్బన్ నక్సల్ పేరుతో వేధిస్తున్నారని, ఉపా లాంటి నల్ల చట్టాలను ప్రయోగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మిక రైతు విద్యార్థి యువజన మహిళల హక్కుల కోసం నక్సల్ బరి పోరాటం అందించిన ఉద్యమస్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను నిర్మించాలని పిలుపునిచ్చారు. పార్టీ మండల కార్యదర్శి కొనకటి కళింగరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు అనంతోజు రజిత, జిల్లా నాయకులు జీడి సోమయ్య, తూర్పాటి సారయ్య, గాయాల బాబు, గ్యార రాజు, పెద్ది రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

# శివాలయంలో ఉత్సవ సేవ

**యాదగిరి కొండ సాక్ష్యం న్యూస్**



యాదాద్రి అనుబంధ ఆలయం శివాలయంలో శ్రీ పర్వత వర్ధిని రామలింగేశ్వరుని ఆలయంలో సోమవారం పురస్కరించుకొని ప్రత్యేక పూజలు.. యాదాద్రి కొండ పై అనుబంధ దేవాలయం శివాలయంలో పర్వత వర్ధిని శ్రీ రామలింగేశ్వరుడు కి అర్చకులు రుద్రాభిషేకం, రుద్ర హోమం ప్రత్యేక పూజలు చేశారు. పార్వతీ దేవిని కొలుస్తూ శివాలయం ప్రధాన అర్చకులు ఆధ్వర్యంలోని అర్చకులు కుంకుమార్చన జరిపారు. ఉదయం,శివునికి అభిషేక పూజలు నిర్వహించారు. వివిధ రకాల పూలతో, బిల్వ పత్రాలతో ,ప్రత్యేకంగా అలశీకరించి, స్వామి వారిని ఆరాధించారు. వేద మంత్రోచ్చారణ చేత ప్రత్యేక మంగళ హారతులతో స్వామి వారిని కొలిచారు.స్వామి వారిని భక్తులకు దర్శింప చేశారు.

## సహృదయ అనాధాశ్రమంలో పండ్ల పంపిణీ

**యాదగిరిగుట్ట సాక్ష్యం న్యూస్..**



ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత ఐలయ్య పెళ్లిరోజు సందర్భంగా సహృదయ అనాధాశ్రమంలో పండ్ల పంపిణీ చేసిన యాదాద్రి భువనగిరి జిల్లా సెక్రెటరీ గుండు నరసింహ గౌడ్. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యాదిగిరి గుట్ట మండల ఉపాధ్యక్షులు మైలార్ గూడెం ఉపసర్పంచ్ బండి అశోక్, యాదగిరిగుట్ట టౌన్ ఉపాధ్యక్షులు కౌకుంట్ల బాల్ రెడ్డి సీనియర్ మైనార్టీ నాయకులు ఎస్కే జమాల్, చింతకింది రాజునేత, గోర్ల నరేష్ నేత, షేక్ హుస్సేన్, ఆరే సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఐటీడీఏ గిరిజన దర్బార్‌లో సమస్యలపై వినతుల స్వీకరణ

**ఏటూరునాగారం, మే 25, (సాక్ష్యం) :**



మండలంలోని ఐటీడీఏ పరిధిలోని గిరిజన గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని గిరిజనులు సోమవారం మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయంలో గిరిజన దర్బార్లో ఏపీఓ నాగోరావుకు వినతులు అందజేశారు. కాగ తాడ్వాయి మండలం బందాల గ్రామంలో ఆర్ఎఫ్ఆర్ పట్టా భూముల్లో బోరు బావులు, కరెంటు అనుమతి ఇవ్వాలని బందాల సర్పంచ్ మంకిడి శ్రీలత ఏపీఓకు విన్నవించారు. గ్రామం పరిధిలో పోచాపురం, బొల్లెపల్లి, నర్సాపురం, అల్లిగూడెం గ్రామాల్లో బోరులు, కరెంటు సౌకర్యాలను అటవీశాఖ అధికారులు అడ్డుకుంటున్నారని తెలిపారు. బందాల గ్రామంలోని కోడిశాల ఆర్అండ్ బీ రోడ్డు నుంచి పోచాపురం, పోచాపురం నుంచి అల్లిగూడెం వరకు ఆరు కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం చేపట్టాలని, బొల్లెపల్లి నుంచి పోచాపురం వరకు 5 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం చేపట్టాలని సర్పంచ్ విన్నవించారు. ఈ రోడ్డు నిర్మాణానికి అటవీశాఖ అధికారులు అడ్డుకుంటున్నారని తెలిపారు. ఐటీడీఏ పరిధిలోని గిరిజన రైతులకు పోడు పట్టాలున్నాయని, రైతు భరోసా వస్తుందని, కానీ రైతులకు పట్టాదారు పుస్తకాలు లేవని అలాంటి వారిని గుర్తించి పట్టాదారు పుస్తకాలు ఇవ్వాలని ఆదివాసీ గిరిజన సంఘం ములుగు జిల్లా అధ్యక్షుడు దుగ్గి చిరంజీవి ఏపీఓను కోరారు. 30 మంది రైతులతో కలిసి ఏపీఓకు వినతి పత్రాలను అందజేశారు. మండలంలోని షాపెల్లిలో చేపల చెరువుల్లో గిరిజనేతరులు పట్టుకుంటున్నారని ఆరోపిస్తూ ఏపీఓకు కోరగంట్ల లక్ష్మణ్ రావు వినతి పత్రాలను అందజేశారు. ఉద్యోగ అవకాశాలు కావాలని, బోరు మంజూరు చేయాలని ఇలా అనేక మంది గిరిజనులు వినతి పత్రాలను అందజేశారు. మంగపేట మండలం చుంచుపల్లికి చెందిన కొమురం రామకృష్ణ ఇందిరమ్మ ఇల్లు కావాలని ఏపీఓకు విన్నవించారు. కాంట్రాక్టు అటెండర్ జాబ్ ఇప్పించాలని బానోత్ రాములు విన్నవించారు. గతంలో బానోతు దేవ్ సింగ్ గతంలో ఐటీడీఏలో అటెండర్గా పనిచేశారని, ఈ ఏడాది జనవరిలో మరణించారన్నారు. ఆయన స్థానంలో నాకు ఉద్యోగం ఇప్పించాలని వేడుకున్నారు. మంగపేట పీహెచ్సీ లో స్టాఫ్ నర్సు ఉద్యోగం ఇప్పించాలని మంగపేట మండలం శనిగకుంటకు చెందిన బొడ్డు రాజమణి విన్నవించారు. తాడ్వాయి కి చెందిన గౌరబోయిన పరమయ్య ఆర్ ఓఎఫ్ఆర్ పట్టా బుక్ ఇప్పించాలని కోరారు. తాడ్వాయి మండల కేంద్రానికి చెందిన ఆగబోయిన నర్సక్క ఆర్ఎస్ఆర్ పట్టా ఇప్పించాలని వేడుకున్నారు. బుస్సాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని లక్నవరం టూరిజం లో నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించాలని బుస్సాపురం యువత సురేష్, లావణ్య కోరారు. మేడారం ఆదివాసీ మ్యూజియంలో పనిచేస్తున్న నాకు వేతనం పెంచాలని తాడ్వాయి మండల కాల్వపెల్లికి చెందిన సిద్దబోయిన నాగరాణి ఏపీఓను కోరారు. సర్దార్ వల్లబాయిపటేల్ ఇన్స్ ట్యూట్ లో బీటెక్ చేస్తున్నానని, ల్యాప్టాప్, ఆర్థిక సహాయం ఇప్పించాలని గూడూరు మండలం జంగుతండాకు చెందిన గుగులోతు సంగీత ఏపీఓను కోరారు. నీటి సౌకర్యం లేక పంటలు ఎండుతున్నాయని, ఐదు ఎకరాల ఆర్ఓఎస్ఆర్ పట్టా ఉన్నప్పటికీ నీటి సౌకర్యం లేక పంటల సాగు చేయలేకపోతున్నానని, గిరివికాసం పథకం కింద బోరు మంజూరు చేయాలని తాడ్వాయి మండలం గంగారానికి చెందిన మల్కం దేవయ్య అన్నారు.

### సూర్యాపేట జిల్లా బీజేపీ కార్యవర్గ

## సభ్యుడిగా భూమా శ్రీనివాసరావు నియామకం

**కోదాడ మే 25,( సాక్ష్యం)**



భారతీయ జనతా పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్న పార్టీ నాయకుడు అడ్లూరు గ్రామ నుంచి భూమా శ్రీనివాసరావును సూర్యాపేట జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యుడిగా పార్టీ అధిష్టానం నియమించింది. సోమవారం ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు భూమా శ్రీనివాసరావుకు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ పట్ల నిబద్ధతతో పనిచేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నందుకు గుర్తింపుగా ఈ పదవి లభించిందని నాయకులు పేర్కొన్నారు. భవిష్యత్తులో పార్టీ అభివృద్ధికి మరింత శక్తివంతంగా పనిచేస్తానని భూమా శ్రీనివాసరావు తెలిపారు. సూర్యాపేట జిల్లాలో భారతీయ జనతా పార్టీని గ్రామస్థాయి వరకు బలోపేతం చేయడంతో పాటు ప్రజలకు పార్టీ సిద్ధాంతాలను చేరవేయడానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ నియామకంతో పార్టీ కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం నెలకొన్నది.

## అంతర్జాతీయ హ్యాండ్‌బాల్ పోటీలకు కొడకండ్ల శ్రీరామ్ ఎంపిక

### ఆదుకోవాలని వేడుకోలు

**హనుమకొండ 25 మే (సాక్ష్యం)**



హనుమకొండ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థలో శిక్షణ పొందుతున్న వరంగల్ కొత్తవాడకు చెందిన యువ హ్యాండ్‌బాల్ క్రీడాకారుడు కొడకండ్ల శ్రీరామ్ అంతర్జాతీయ హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపిక కావడం జిల్లాకు గర్వకారణమని మాజీ కార్పొరేటర్ బసవరాజు కుమారస్వామి, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు చిప్ప వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ నెల 27 నుంచి జూన్ 8వ తేదీ వరకు ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని రుద్రాపూర్‌లో నిర్వహించనున్న ఇండియన్ నేషనల్ హ్యాండ్‌బాల్ కోచింగ్ క్యాంప్‌కు శ్రీరామ్ ఎంపిక కావడం విశేషమన్నారు. అనంతరం జూన్ 10 నుంచి 14వ తేదీ వరకు బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలో నిర్వహించనున్న అంతర్జాతీయ హ్యాండ్‌బాల్ పోటీల్లో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నాడు.హనుమకొండ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థలో హ్యాండ్‌బాల్ కోచ్ విష్ణువర్ధన్ పర్యవేక్షణలో శిక్షణ పొందుతున్న శ్రీరామ్ తన ప్రతిభ, క్రమశిక్షణ, పట్టుదలతో జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు సాధించి అంతర్జాతీయ స్థాయికి ఎదగడం అభినందనీయమని, గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చిన ఒక యువకుడు నిరంతర సాధనతో దేశ స్థాయి జట్టులో స్థానం సంపాదించడం ఇతర యువ క్రీడాకారులకు ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. జిల్లాకు చెందిన క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ వేదికలపై రాణించడం యువతకు ప్రేరణనిస్తోందని, క్రీడల పట్ల అంకితభావం, కష్టపడే తత్వం, క్రమశిక్షణ ఉంటే ప్రపంచ స్థాయిలోనూ విజయాలు సాధించవచ్చని శ్రీరామ్ నిరూపించాడని, ఓరుగల్లు కీర్తిని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్తున్న శ్రీరామ్‌కు అన్ని వర్గాల ప్రజలు ప్రోత్సాహం అందించాలని కోరారు. పేద కుటుంబం నుంచి అంతర్జాతీయ స్థాయికి... పేద కుటుంబానికి చెందిన శ్రీరామ్ ఇప్పటివరకు 12 జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో, 20 రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి ఎన్నో ప్రశంసలు అందుకున్నాడు. తన కఠోర శ్రమతో రాష్ట్ర స్థాయి నుంచి జాతీయ స్థాయికి, అక్కడి నుంచి అంతర్జాతీయ స్థాయికి ఎదిగి ఓరుగల్లు ప్రతిష్ఠను దేశవ్యాప్తంగా చాటుతున్నాడు.శ్రీరామ్ తండ్రి సునీల్ సంప్రదాయ వృత్తి అయిన వడ్ల (కార్పెంటర్) పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితులు బలహీనంగా ఉండటంతో అంతర్జాతీయ పోటీలకు వెళ్లేందుకు అవసరమైన ఖర్చులు భరించడం కష్టంగా మారిందని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రయాణ ఖర్చులు, కిట్, ఇతర అవసరాల కోసం ఆర్థిక సహాయం అవసరమని తెలిపారు.అంతర్జాతీయ వేదికపై భారతదేశానికి ప్రాతినిధ్యం వహించే అవకాశం ప్రతి క్రీడాకారుడికి రావడం అరుదైన గౌరవమని, ఇలాంటి సమయంలో దాతలు, క్రీడాభిమానులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి శ్రీరామ్‌కు ఆర్థికంగా చేయూతనందించాలని విజ్ఞప్తి చేశారు. సరైన ప్రోత్సాహం లభిస్తే భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి దేశానికి పతకాలు తీసుకురాగల సామర్థ్యం శ్రీరామ్‌కు ఉందని పేర్కొన్నారు. సహాయం చేయదలచిన వారు ఫోన్‌పే నెంబర్ 6305046603(కొడకండ్ల మాదేవి)కు ఆర్థిక సహాయం అందించి ఈ యువ క్రీడాకారుడిని ప్రోత్సహించాలని కోరారు.

# ప్రజల ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టాలి

### • వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**హనుమకొండ 25 మే (సాక్ష్యం)**



ప్రజా సమస్యలకు ప్రజా ఫిర్యాదులపై అధికారులు క్షేత్ర స్థాయిలో విచారణ చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. ప్రతి సోమవారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయం నందు నిర్వహించే ప్రజా ఫిర్యాదులను కార్యక్రమంలో కమిషనరేట్ నలుమూలల నుండి ఫిర్యాదుదారులు తమ సమస్యలను పోలీస్ కమిషనర్ కి స్వయంగా తెలియజేశారు. సమస్యలను విన్న పోలీస్ కమిషనర్ సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు ఇచ్చి బాధితుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించినప్పుడు పోలీసుల పట్ల నమ్మకం పెరుగుతుందని తెలిపారు. సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయంలో దాదాపు 6 ఫిర్యాదులను సేకరించడం జరిగింది. వచ్చిన ఫిర్యాదులలో కుటుంబ సమస్యలు, భార్యాభర్తల సమస్యలు, కేసుల పురోగతి, భూ సమస్యలు, తదితర విషయాలు ఉన్నట్లు సీపీ తెలిపారు. కమిషనరేట్ వ్యాప్తంగా అసాంఘిక కార్యకలాపాలపై ఎలాంటి సమాచారం ఉన్న 8712685257 నంబర్ కు వాట్సప్ ద్వారా తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని పోలీస్ కమిషనర్ తెలిపారు.

**యువ షూటర్‌ను అభినందించిన పోలీస్ కమిషనర్**

కమలాపూర్ ప్రాంతానికి చెందిన స్పోర్ట్స్ షూటర్ గా రాణిస్తున్న ప్రస్తుతం పదవ తరగతి పూర్తి చేసుకున్న సంగేమ్ తనిసి నూతనముగా స్పోర్ట్స్ గన్ కొనుగోలు చేయడం జరిగింది. దీనిని వినియోగించేందుకు సీపీ అనుమతి తప్పని సరి కావడంతో సంబంధిత అధికారులతో పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ను సోమవారం కలుసుకున్న నేపథ్యంలో క్రీడాకారుడు కావడంతో యువ షూటర్ తనిసితో పోలీస్ కమిషనర్ ముచ్చటిస్తూ ఆమె సాధించిన విజయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం భవిష్యత్తు మరిన్ని విజయాలు సాధించాలని కోరుతూ సీపీ యువ షూటర్ కు అభినందనలు తెలిపారు.

## గర్భిణీలు పోషకాహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### • జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్,25 మే(సాక్ష్యం)** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మొదటి రోజు మహిళా వారోత్సవాల్లో మొదటి రోజు న్యూట్రిషన్ మిషన్ కార్యక్రమాలను జిల్లా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పరిశీలించారు. మహిళలు, పిల్లల ఆరోగ్య పరిరక్షణలో పోషకాహారం కీలకమని ఆమె పేర్కొన్నారు. జిల్లా కలెక్టరేట్ లో ఫుడ్ క్యాంపిషన్ ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో స్వయం సహాయక గ్రూప్ సెంబర్లతో ప్రోటీన్ విటమి హెల్తి ఫుడ్ తయారీ చేసి వాటి యొక్క ప్రయోజనాలను జిల్లా కలెక్టర్ కి వివరించడం జరిగింది.జిల్లాలో నిర్వహించిన పోషకాహార అవగాహన కార్యక్రమాలు, వంటల పోటీలు, గర్భిణీల ఆరోగ్య పరీక్షలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. గర్భిణీలు తరచుగా హెమోగ్లోబిన్ పరీక్షలు చేయించుకోవాలని, ఐరన్ మాత్రలతో పాటు విటమిన్–సి అధికంగా ఉండే ఆహారం తీసుకోవాలని సూచించారు.అదేవిధంగా స్థానికంగా లభించే మిల్లెట్స్, పప్పుధాన్యాలు, ఆకుకూరలు వంటి పోషకాహార ఆహారాలను ప్రతిరోజూ ఆహారంలో భాగం చేసుకోవాలని మహిళలకు సూచించారు. పోషకాహార లోపం, రక్తహీనత తగ్గించడం ద్వారా మహిళలు, పిల్లల ఆరోగ్య స్థితిని మెరుగుపరచడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ గణేష్, డిఆర్ఓ విజయలక్ష్మి,జిల్లా సంక్షేమ అధికారి బి. రాజమణి, వైద్య ఆరోగ్య శాఖ అధికారి సాంబశివరావు, మెప్మా డిఎంసి రేణుక అధికారులు, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఏసీబీకి పట్టుబడ్డ డీఈ శ్రీకాంత్



**పాలకుర్తి,మే25 (సాక్ష్యం)**

పాలకుర్తి ఇరిగేషన్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న డీఈ శ్రీకాంత్ హన్మకొండ భవానీనగర్‌లోని తన ఇంట్లో రూ.50 వేల లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. అధికారిక పనుల కోసం లంచం తీసుకుంటున్న సమయంలో దాడి చేసి ఆయనను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

## ఆదర్శమూర్తి చిట్టూరి హైమావతి మృతి బాధాకరం

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు ఎర్నేని బాబు

కోదాడ మే 25, (సాక్ష్యం)

ఆదర్శమూర్తి చిట్టూరి హైమావతి మృతి బాధాకరమని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటరత్నం బాబు సిపిఐ సీనియర్ నాయకులు వార్డు కౌన్సిలర్ బతినేని హనుమంతరావు అన్నారు సోమవారం ఆమె భౌతిక కాయం వద్ద పూలమాల ఘటించి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డులో అభివృద్ధి కార్యక్రమాలకు తన వంతు తోడ్పాటు అందిస్తూ ఎంతోమందికి ఆదర్శమూర్తిగా నిలిచారని అన్నారు అందరిని ఆప్యాయతగా పలకరిస్తూ ప్రజా సేవలో ముందుండి పలువురికి ధైర్యాన్ని నింపుతూ అండగా నిలిచారని ఆమె సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాదు బిజెపి సీనియర్ నాయకులు కనగాల వెంకటరామయ్య కనగాల నారాయణ చిట్టిబాబు లైటింగ్ ప్రసాద్ చిట్టూరి శ్రీనివాసరావు రావెళ్ల కృష్ణారావు నాగేశ్వరరావు బంధువులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## తమ కుమారుడి కేసును పారదర్శకంగా విచారణ చేపట్టాలి

### మృతుడి తండ్రి బల్గూరి మైసయ్య విజ్ఞప్తి

కోదాడ మే 25, (సాక్ష్యం)

కోదాడ మండలం గణపవరం గ్రామంలో ఇటీవల హత్యకు గురైన బల్గూరి గణేష్ కేసును పోలీసులు పారదర్శకంగా విచారణ చేపట్టి అసలు నిందితులకు



శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని మృతుడి తండ్రి బల్గూరి మైసయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం గణపవరం గ్రామంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో బల్గూరి మైసయ్య మాట్లాడుతూ పోలీసులు యాప్ కోణంలో కాకుండా ప్రేమ వ్యవహారం, ఇతర కారణాల్లో అన్వేషించి తగిన విచారణ చేసి హత్యకు కారణాలను బయటకు వెలికితీయాలని కోరారు. అసలు దోషులెవరో గుర్తించి వారికి శిక్షపడే వరకు తాము న్యాయపోరాటం చేస్తామన్నారు. ఈ విలేకర్ల సమావేశంలో బల్గూరి మైసయ్య కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు పాల్గొన్నారు.

## కొట్టుకున్న కేసులో 10 మందిని విచారించిన కోదాడ పట్టణ పోలీసులు

### పరీక్షల్లో గంజాయి సేవించినట్లు ఏలాంటి పాజిటివ్ రిపోర్టు రాలేదు. కోదాడ పట్టణ ఇన్స్పెక్టర్ శివ శంకర్

కోదాడ మే 25,( సాక్ష్యం):

ఈ నెల 17 వ తేదీన కోదాడ పట్టణ కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రి ముందు జరిగిన ఘర్షణకు సంభందించి దాడి కేసు నమోదు చేశామని ఇన్స్పెక్టర్ శివ శంకర్ తెలిపినారు. సోమవారం రాత్రి ఆయన కోదాడలో మాట్లాడుతూ అనంతగిరి మండలంకు చెందిన కూలీలు ట్రాక్టర్ ట్రాలీ లో రాతీ స్థంబాలు వేసుకుని లోడ్ తో తొగర్రాయి నుండి కోదాడ పట్టంలోకి వచ్చి ఖమ్మం అడ్డ రోడ్డు నుండి



అనంతగిరి వైపు వెళ్లే క్రమంలో గవర్నమెంట్ హస్పట్ వద్ద తప్పుడు మార్గంలో ఒక ద్విచక్ర వాహనంపై ఇద్దరు యువకులు వస్తూ ట్రాక్టర్ వైపు దుసుకొస్తారు, దీనికి సంభందించి ట్రాక్టర్ పై ఉన్న వ్యక్తులు ద్విచక్ర వాహనాలను మందలించగా ద్విచక్ర వాహనం పై ఉన్న వ్యక్తులు నాగులమీరా, గౌస్ లు ఇద్దరూ మాది లోకల్ మమ్ములను ఎదిరిస్తావా అని ట్రాక్టర్ వారిపై దాడికి పాల్పడ్డారు, అంతేకాక ద్విచక్ర వాహనదారులు మరి కొంతమంది స్నేహితులను పిలిపించి ట్రాక్టర్ పై ఉన్న ఆధాం, కోటేశ్వరావు లపై భౌతికంగా దాడి చేసి గాయపరిచారు, దీనికి సంబంధించి కోటేశ్వరరావు కొడుకు ఉపేందర్ పట్టణ పీఎస్ నందు ఫిర్యాదు ఇవ్వడం జరిగినది. ఈ ఫిర్యాదుపై గుంపుగా భౌతిక దాడి చేసిన కేసు నమోదు చేయడం జరిగినది. ఈ కేసు కు సంబంధించి పదిమంది నిందితులను విచారించడం జరిగిందని నిందితుల కు యూరిన్ టెస్టింగ్ కిట్స్ ద్వారా గంజాయి పరీక్షలు కూడా చేశామని, దీనిలో గంజాయి తాగినట్లు ఎలాంటి పాజిటివ్ రిపోర్ట్ రాలేదు అని సీఐ శివ శంకర్ తెలిపినారు. ఎవరైనా ఇలాంటి చట్ట ఉల్లంఘన చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణలో అనుక్షణం పోలీస్ శాఖ పని చేస్తుందని గంజాయి లాంటి మాదకద్రవ్యాల నిర్మూలన కోసం నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. గంజాయి నిర్మూలనలో భాగంగా నార్కోటిక్ డాగ్ తో పట్టణంలో విస్తృతంగా తనిఖీలు కూడా నిర్వహించడం జరిగిందని గుర్తు చేశారు. పట్టణంలో యువత గంజాయి తాగి దాడులకు పాల్పడుతున్నారంటూ సోషల్ మీడియాలో ప్రచారం చేశారని దీనిలో వాస్తవం లేదని సిఐ తెలిపారు. గంజాయి అలవాటు ఉండి గతంలో కేసుల్లో ఉన్న వారిపై పటిష్టంగా నిఘా ఉంచామని అన్నారు.

## ఈడీ విచారణకు హాజరైన అమోయ్ కుమార్

హైదరాబాద్,మే 25(సాక్ష్యం): భూదాన్ భూముల వ్యవహారంలో ఈడీ దర్యాప్తు కొనసాగుతోంది. ఈ కేసుకు సంబంధించి సీనియర్ ఐఏఎస్ అధికారి అమోయ్ కుమార్.. సోమవారం ఈడీ విచారణకు హాజరయ్యారు. భూదాన్ భూముల వ్యవహారంలో మనీ లాండరింగ్ కోణంలో ఐఏఎస్ అధికారిని ఈడీ విచారిస్తోంది. అమోయ్ కుమార్ రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా ఉన్న సమయంలో జరిగిన అక్రమ భూమి బదిలీలపై ఈడీ దర్యాప్తు చేస్తోంది. 2024లో అమోయ్ కుమార్‌ను పలుమార్లు ఈడీ అధికారులు విచారించిన విషయం తెలిసిందే. తాజాగా సోమవారం విచారణకు రావాల్సిందిగా ఐఏఎస్ అధికారికి ఈడీ మరోసారి సమన్లు జారీ చేసింది. మూడు సేల్ డీడ్లు, బ్యాంకు ఖాతాలు, ఆస్తుల వివరాలు అందజేయాలని నోటీసుల్లో పేర్కొంది.

# వేముల పి.పి.సి సెంటర్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మహబూబ్‌నగర్, మే 25 ( సాక్ష్యం బ్యూరో )

అకాల వర్షాల నేపథ్యంలో కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుంచి మిల్లులకు తరలించే ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అన్నారు. సోమవారం మూసాపేట్ మండలంలోని వేముల గ్రామం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని (పి.పి.సి) జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, హైదరాబాద్ నుంచి వచ్చిన పౌర సరఫరాల డైరెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్‌తో కలిసి సందర్శించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అకాల వర్షాల వల్ల కొనుగోలు చేసిన ధాన్యం తడిసిపోకుండా ఉండేందుకు కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని పి.పి.సి సెంటర్ నిర్వాహకులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రంలో నింపి ఉన్న గన్నీ సంచులను మిల్లులకు ఎందుకు తరలించలేదని అధికారులను ప్రశ్నించగా, సరిపడా రవాణా వాహనాలు అందుబాటులో లేకపోవడం వల్ల ఆలస్యం జరుగుతోందని



నిర్వాహకులు తెలిపారు. దీనిపై స్పందించిన కలెక్టర్ జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ రవి నాయక్, జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్‌లకు అదనపు లారీలను వెంటనే ఏర్పాటు చేసి ధాన్యం సంచులను తక్షణమే మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే మిల్లుల వద్ద ధాన్యం సంచుల అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని, ట్రక్ షీట్ వివరాలను ఓపీఎంఎస్ యాప్‌లో ఆలస్యం చేయకుండా అప్‌లోడ్ చేయాలని సూచించారు.

రైతులకు చెల్లింపులు త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మూసాపేట్ మండలంలో ఇప్పటివరకు ఎంత ధాన్యం కొనుగోలు చేశారనే విషయాన్ని కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. మండలంలోని నాలుగు కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 420 మంది రైతుల నుంచి 2,617.2 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు అధికారులు తెలిపారు. మరో మూడు నుంచి నాలుగు రోజుల్లో సుమారు 3,000 ధాన్యం బస్తాలు కొనుగోలు చేసే అవకాశం ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ దరావత్ జానకి, జిల్లా పౌర సరఫరాల సంస్థ డీఎం రవి నాయక్, జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్, మూసాపేట్ మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి : జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మహబూబ్‌నగర్, మే 24 ( సాక్ష్యం బ్యూరో )

మహిళలు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అన్నారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక – 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న మహిళా





వారోత్సవాల సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి పోషణ కార్యక్రమం స్టాల్‌ను, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 6వ తేదీ నుంచి ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రతి వారం ఒక్కో థీమ్‌తో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గర్భిణీలు, బాలింతలు పోషకాహార లోపం లేకుండా సమతుల్య ఆహారం తీసుకునేలా అంగన్‌వాడీ టీచర్లు మహిళలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లు పాటిస్తూ జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండేలా సామూహిక పోషకాహార అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. స్థానికంగా లభించే ఆకుకూరలు, కూరగాయల ద్వారా తక్కువ ఖర్చుతోనే మంచి పోషక విలువలు, విటమిన్లు పొందవచ్చని తెలిపారు. అందుబాటులో ఉన్న దినుసులతో పోషక విలువలు కలిగిన వంటకాల తయారీపై మహిళలకు అవగాహన కల్పించాలని సూచించారు. మెడికల్ క్యాంపులో మహిళలకు ఐరన్ శాతం పరీక్షలు నిర్వహించారు. గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు అవసరమైన పోషకాహారాన్ని అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా సక్రమంగా అందించాలని కలెక్టర్ ఆదేశించారు.

కార్యక్రమంలో భాగంగా స్థానికంగా లభించే తక్కువ ఖర్చుతో కూడిన పోషకాహార పదార్థాలతో తయారు చేసిన వంటకాలను ప్రదర్శించారు. అలాగే ఆరోగ్య శాఖతో సమన్వయం చేసుకొని గర్భిణీ స్త్రీలకు రక్తహీనత (అనీమియా) పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో నర్సింహులు, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి జరీనా బేగం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కొండల్ రావు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యత ప్రమాణాలు పాటించని ఆర్టీసి డిపో పనుల కాంట్రాక్టర్

### అక్రమంగా చెరువు మట్టి త్రవ్వకాలు

ఏటూరునాగారం, మే 25, (సాక్ష్యం) : ఏటూరునాగారం మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్ డిపో పనులకు నాణ్యమైన గ్రావెల్ వాడకుండా సదరు కాంట్రాక్టర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎదురుగా ఉన్న ఓంపెల్లి చేరువులో మట్టి త్రవ్వకలు చేసి రాత్రింబవళు అక్రమ మట్టి రవాణాకు పాల్పడుతున్నారు. మండల కేంద్రంలో కొనసాగుతున్న ఆర్టీసీ డిపో పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని పలువురు ఆరోపించినప్పటికిని అధికారులు పట్టించుకోక పోవడంతో సదరు కాంట్రాక్టర్ స్థానిక గుత్తేదారులతో నాణ్యత లేని పనులను





కొనసాగిస్తున్నాడని ఆరోపణలున్నాయి. అంతేకాకుండా డిపో పనుల నిమిత్తం నాణ్యమైన గ్రావెల్ వాడకుండా చెరువు మట్టి పోసి నిబంధనలకు తూట్లు పోడుస్తున్నాడనడం నిదర్శనంగా కనపడుతున్నా అధికారులు చర్యలు తీసుకోవ దంలో విఫలమౌతున్నారనే కాంట్రాక్టర్ పనులే నిదర్శనంగా కనపడుతున్నాయి. గత రెండు రోజులుగా స్థానిక గుత్తేదారులు నిబంధనలకు విరుద్ధంగా అర్ధరాత్రి వేళలో చెరువులో జేసీబీ వాహనంతో పదుల సంఖ్యలో ట్రాక్టర్ లు నడుపుతూ మట్టి రవాణా చేయడం పై రెవేన్యూ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా కనిపిస్తున్నాయి. అక్రమ చేరువు మట్టి త్రవ్వకాల రవాణాను నిలిపి వేసి, ఇప్పటి వరకు నిబంధనలకు విరుద్ధంగా చేపట్టి రవాణా చేసిన మట్టి పై రెవేన్యూ శాఖ అధికారులు ఫెనాల్టీ వేసి ప్రభుత్వాదాయానికి దోహదపడాలని అంతేకాకుండా బస్ డిపో పనులు నాణ్యతగా కొనసాగాలని, అందుకు అధికారులు సహకరించాలని మండల ప్రజలు కోరుచున్నారు.

## రాబోయే పది రోజుల్లో దాన్యం సేకరణ పూర్తి చేస్తాం

### – ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

చౌటుప్పల్, మే 25 (సాక్ష్యం ):

రాబోయే పది రోజుల్లో ధాన్యం సేకరణ పూర్తి చేస్తామని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. సోమవారం చౌటుప్పల్



మండలం అంకిరెడ్డి గూడెం గ్రామం లోని రైతులకు కేటాయించిన ప్రైవేటు గోదామును వారు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మునుగోడు నియోజకవర్గంలో ప్రతి ధాన్యపు గింజని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు. దీంట్లో భాగంగా చౌటుప్పల్ మండలంలోని అంకిరెడ్డి గూడెం గ్రామంలో 12 వేల మెట్రిక్ టన్నుల కెపాసిటీ గల ప్రైవేట్ గోదామును రైతుల ధాన్యం నిలువ చేయడానికి కేటాయించామని తెలియజేశారు. ఈ గోదాం లక్ష్యా యాభై వేల క్వింటాళ్ల సామర్థ్యం గల గోదామని తెలియజేశారు.

వచ్చే పది రోజుల్లో ధాన్యం సేకరణ పూర్తిచేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ధ్యానం సేకరణ పై ఎప్పటికప్పుడు ప్రభుత్వ పెద్దల తో, ఉన్నతాధికారులతో మాట్లాడుతూనే ఉన్నానని తెలిపారు. చౌటుప్పల్ లో రెండు రెట్లు, నారాయణపూర్ మండలంలో నాలుగు రెట్లు ఈసారి ఎక్కువ ధాన్యం పెరిగిందని, ధాన్యం దిగుబడి ఎక్కువ పెరగడం, హమాలీల కొరత, కొందరు మిల్లర్ల వ్యవహారం తో ధాన్యం సేకరణ ఆలస్యమైన మాట వాస్తవమైనవి అన్నారు. రాత్రింబవళ్లు కష్టపడి రైతులకు మద్దతుగా ఉండాలని ఆలోచనలతో ప్రజా ప్రభుత్వం చేస్తుందని, రాష్ట్రంలో ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని పేర్కొన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్, మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్,వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, చౌటుప్పల్ మండల మున్సిపాలిటీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు, రైతులు, వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొండూరులో ముగిసిన సమ్మర్ క్యాంపు సందడి

### విద్యార్థుల ప్రతిభ వెలికి తీయడం అభినందనీయం: సర్పంచ్ రాయిని యాకన్న

రాయపర్తి, మే 25, (సాక్ష్యం):

విద్యార్థులల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడం అభినంద నీయమని సర్పంచ్ రాయిని యాకాన్న అన్నారు. రాయపర్తి మండలం కొండూరు జడ్పీహెచ్ఎస్ కొండూరు పాఠశాల యందు



15 రోజుల సమ్మర్ క్యాంపు ముగింపు కార్యక్రమం నకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. విద్యార్థుల సృజనాత్మకత, క్రమశిక్షణ, శారీరక దృఢత్వం, సాంస్కృతిక విలువలను పెంపొందించేందుకు నిర్వహించిన సమ్మర్ క్యాంప్ ముగింపు కార్యక్రమం ఎంతో వైభవంగా జరిగింది. విద్యార్థులు శారీరక సమతుల్యత, ఏకాగ్రత మరియు పరస్పర సహకారాన్ని ప్రతిబింబించే విధంగా వివిధ రకాల యోగ పిరమిడ్లను అద్భుతంగా ప్రదర్శించార న్నారు . ఈ కార్యక్రమంలో విద్యార్థులు యోగ పిరమిడ్లు, సందేశాత్మక నృత్యాలు, పల్లెటూరి విశిష్టతను తెలియజేసే ప్రదర్శనలు, అలాగే డ్రాయింగ్ ప్రదర్శనల ద్వారా తమ ప్రతిభను చాటుకున్నారు. చిన్నారుల గ్రూప్ యోగ ఆసనాలు సృజనాత్మక యోగ ఆకృతులు పాల్గొన్న ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ప్రదర్శించిన యోగ పిరమిడ్లు యోగ ద్వారా శారీరక దృఢత్వం పెరుగడం,మానసిక ప్రశాంతత ఏకాగ్రత మరియు జ్ఞాపకశక్తి మెరుగుపడడం, క్రమశిక్షణ, సమన్వయం, ఆరోగ్యకరమైన జీవనశైలి అలవడుతుందనే సందేశాన్ని అందించారు. విద్యార్థులు పల్లెటూరి సంస్కృతి, సంప్రదాయాలు, ప్రకృతి సౌందర్యం మరియు గ్రామీణ జీవన విధానాన్ని ప్రతిబింబించేలా అద్భుతమైన నృత్య ప్రదర్శనలు చేశారు. నీటి ప్రాముఖ్యతను వివరిస్తూ మూకాభినయనం అద్భుతంగా ప్రదర్శించారు. విద్యార్థులు తమ నృత్యాల ద్వారా గ్రామీణ సంస్కృతిని కాపాడుకోవాల్సిన అవసరాన్ని మరియు ప్రకృతి పట్ల ప్రేమను ప్రేక్షకులకు చక్కగా తెలియజేశారు. సమ్మర్ క్యాంప్‌లో విద్యార్థులు రూపొందించిన చిత్రాలను ప్రత్యేకంగా ప్రదర్శించారు. డ్రాయింగ్ ప్రదర్శన విద్యార్థుల ఊహాశక్తి, కళాత్మక నైపుణ్యం, ప్రకృతి దృశ్యాలు, పల్లెటూరి జీవనం, పర్యావరణ పరిరక్షణ, మరియు సామాజిక బాధ్యతను సామాజిక సందేశాలు ప్రతిబింబించాయి. సమ్మర్ క్యాంప్ ముగింపు కార్యక్రమం విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసే వేదికగా నిలిచింది. యోగ పిరమిడ్లు శారీరక మరియు మానసిక ఆరోగ్య ప్రాముఖ్యతను తెలియజేయగా, నృత్యాలు మరియు డ్రాయింగ్ ప్రదర్శనలు సామాజిక విలువలు, పల్లెటూరి సంస్కృతి మరియు వృక్షాల ప్రాధాన్యత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించాయి. ముగింపు కార్యక్రమమునకు ప్రధానోపాధ్యాయులు శ్రీమతి కొనతం పద్మలత అధ్యక్షత వహించగా, గ్రామ సర్పంచ్ రాయిని యాకన్న , అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ అబేధాబేగం, విశిష్ట అతిథిగా గన్నారం ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని శ్రీలత, గౌరవ అతిథిలు గా విచ్చేశారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, సృజనాత్మకత మరియు జట్టు భావనను పెంపొందించుకున్నారని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి సర్పంచ్ రాయిని యాకన్న గారు తెలిపారు. విద్యార్థుల ప్రతిభను అభినందించారు. ప్రధానోపాధ్యాయులు ఈ సమ్మర్ క్యాంప్ విజయవంతం కావడానికి కృషి చేసిన ఉపాధ్యాయులు, ఇన్స్ట్రక్టర్లు రాజు, రాకేష్, సాంబయ్య, రమేష్,ల కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రామ్ రెడ్డి , వివిఆర్ ఆచార్య, రఘు, సత్య నారాయణ, నాగ రాజు, శ్యామ్ సుందర్, భోజ్యా నాయక్ గారు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణాకర్, గ్రామస్తులు,విద్యార్థుల తల్లిదండ్రులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చింతలగూడెం గ్రామపంచాయతీ నూతన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

చౌటుప్పల్ మే 25( సాక్ష్యం )

చౌటుప్పల్ మండలం చింతలగూడెంలో 28 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని, 5 లక్షల వ్యయంతో నిర్మించిన ప్రాథమిక





పాఠశాల ప్రహరీ గోడ ను మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన చేతుల మీదుగా సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, అర్హులైన ప్రతి పేదవారికి ప్రభుత్వ ఫలాలు అందేలా చూస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్, మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, చింతలగూడెం గ్రామ సర్పంచ్ ముసుకు అంజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల మున్సిపాలిటీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, చింతలగూడెం గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, అధికారులు, పార్టీ శ్రేణులు, ప్రజలు పాల్గొన్నారు.






# ప్లేఆఫ్స్‌కు రంగం సిద్ధం..

ఐపీఎల్ 2026 సీజన్ ప్లేఆఫ్స్ రేసు ఎట్టకేలకు ఒక కొలిక్కి వచ్చింది. ముంబైలోని వాంఖడే స్టేడియంలో ఆదివారం జరిగిన ఉత్కంఠభరిత పోరులో ముంబై ఇండియన్స్‌పై రాజస్థాన్ రాయల్స్ 30 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ గెలుపుతో రాజస్థాన్ రాయల్స్ పాయింట్ల పట్టికలో టాప్-4 లో నిలిచి చివరి ప్లేఆఫ్స్ బెర్త్‌ను సొంతం చేసుకుంది. కోల్‌కతా నైట్ రైడర్స్, పంజాబ్ కింగ్స్ జట్లతో తీవ్ర పోటీ నెలకొన్నప్పటికీ, రాజస్థాన్ అద్భుత ప్రదర్శనతో ఆ రెండు జట్లను రేసు నుండి పూర్తిగా తప్పించింది. ఇప్పటికే ప్లేఆఫ్స్ చేరిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ టైటాన్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లతో కలిసి రాజస్థాన్ రాయల్స్ నాకౌట్ దశకు చేరుకోవడంతో ఈ సీజన్ లీగ్ మ్యాచ్‌ల ఉత్కంఠ ముగిసింది. ఈ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ ఆటగాడు జోఫ్రా ఆర్చర్ ఆల్‌రౌండ్ ప్రదర్శనతో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. బ్యాటింగ్‌లో కేవలం 15 బంతుల్లోనే 32 పరుగులు బాదడమే కాకుండా, బౌలింగ్‌లో 4 ఓవర్లలో 17 పరుగులిచ్చి 3 వికెట్లు పడగొట్టాడు. మొదట బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ నిర్ణీత ఓవర్లలో 205 పరుగులు చేయగా, లక్ష్య ఛేదనలో ముంబై ఇండియన్స్ 175 పరుగులకే పరిమితమైంది. ముంబై బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ 60 పరుగులతో ఒంటరి పోరాటం చేసినా జట్టును గెలిపించలేకపోయాడు. మే 26 తేదీన ధర్మశాల వేదికగా జరిగే క్వాలిఫైయర్-1 మ్యాచ్‌లో పట్టికలో అగ్రస్థానంలో ఉన్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, రెండో స్థానంలో ఉన్న గుజరాత్ టైటాన్స్ తలపడనున్నాయి. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు నేరుగా ఫైనల్‌కు చేరుకుంటుంది. ఆ తర్వాత మే 27 తేదీన ముల్లాన్‌పూర్‌లో జరిగే ఎలిమినేటర్ మ్యాచ్‌లో మూడో స్థానంలో ఉన్న సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుతో నాలుగో స్థానంలో ఉన్న రాజస్థాన్ రాయల్స్ ఢీకొంటుంది. ఇందులో ఓడిన జట్టు టోర్నీ నుండి నిష్క్రమిస్తుంది. ఎలిమినేటర్‌లో గెలిచిన జట్టు, క్వాలిఫైయర్-1 లో ఓడిన జట్టుతో మే 29 తేదీన ముల్లాన్‌పూర్‌లోనే క్వాలిఫైయర్-2 మ్యాచ్ ఆడుతుంది. ఇందులో విజేతగా నిలిచిన జట్టు మే 31 తేదీన అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగే గ్రాండ్ ఫైనల్‌లో టైటిల్ కోసం పోరాడుతుంది. నిజానికి ఈ ఏడాది ఫైనల్ మ్యాచ్ బెంగళూరులో జరగాల్సి ఉన్నప్పటికీ, కొన్ని స్థానిక భద్రతా కారణాల వల్ల బీసీసీఐ ఈ వేదికను అహ్మదాబాద్‌కు మారుస్తూ గతంలోనే నిర్ణయం తీసుకుంది.

# చరిత్ర సృష్టించిన నొవాక్ జకోవిచ్

## ఫ్రెంచ్ ఓపెన్‌లో నొవాక్ జకోవిచ్ శుభారంభం

సెర్బియన్ టెన్నిస్ దిగ్గజం నొవాక్ జకోవిచ్ సరికొత్త చరిత్ర సృష్టించాడు. అతడు మాజీ టెన్నిస్ ప్లేయర్ రోజర్ ఫెదరర్ ఆల్‌టైమ్ రికార్డ్‌ను బ్రేక్ చేశాడు. ప్రస్తుతం రోలాండ్ గారోస్ (ఫ్రెంచ్ ఓపెన్) 2026లో ఆడుతున్నాడు. అయితే ఈ టోర్నీలో తొలి మ్యాచ్‌లో బరిలోకి దిగడంతోనే నొవాక్ తన కెరీర్‌లో అరుదైన ఘనత సొంతం చేసుకున్నాడు. మే 24న ఫ్రెంచ్ ఓపెన్ ప్రారంభమైంది. ఈ టోర్నీలో తొలి రోజే నొవాక్ తన మొదటి పోరులో ఫ్రెంచ్ ఆటగాడు గియోవన్నీ మ్పెట్షి పెరికార్డ్‌ను ఢీ కొట్టాడు. అయితే ఈ మ్యాచ్‌లో అతడు గ్రౌండ్‌లోకి దిగడంతోనే రికార్డు సాధించాడు. గ్రాండ్ స్లామ్ టోర్నమెంట్ పురుషుల విభాగంలో 'మెయిన్ డ్రా'లో అత్యధికసార్లు పాల్గొన్న ఆటగాడిగా నొవాక్ తన పేరును రికార్డుల్లోకెక్కించుకున్నాడు. ఒక గ్రాండ్‌స్లామ్ టోర్నమెంట్‌లో పాల్గొనడం నొవాక్‌కు ఇది 82వ సారి. ఇందులో రౌండ్ ఆఫ్ 128, రౌండ్ ఆఫ్ 64, రౌండ్ ఆఫ్



32, రౌండ్ ఆఫ్ 16, క్వార్టర్ ఫైనల్స్, సెమీ ఫైనల్స్, ఫైనల్స్ ఉన్నాయి. ఈ క్రమంలోనే ఈ సెర్బియన్ స్టార్ రోజర్ ఫెదరర్ రికార్డును బ్రేక్ చేశాడు. ఫెదరర్ తన కెరీర్‌లో 81 'మెయిన్ డ్రా' మ్యాచ్‌లు ఆడాడు. సుదీర్ఘ కెరీర్‌లో నొవాక్ ఫ్రెంచ్ ఓపెన్‌లో పాల్గొనడం ఇది 22వ సారి. దీంతో ఫ్రెంచ్ ఓపెన్‌లో అత్యధిక సార్లు పాల్గొన్న ఆటగాడిగానూ నిలిచాడు. ప్రస్తుతం ఫ్రెంచ్ స్టార్ రిచర్డ్ గాస్కెట్ (22సార్లు)తో సమానంగా నొవాక్ సంయుక్తంగా అగ్రస్థానంలో కొనసాగుతున్నారు. ఇక అతడు ఇప్పటిదాకా మూడుసార్లు ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్ నెగ్గాడు. గతంలో 2016, 2021, 2023లలో ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్‌ను జకోవిచ్ కైవసం చేసుకున్నాడు. ఇప్పుడు నాలుగో టైటిల్ సాధించడమే లక్ష్యంగా బరిలోకి దిగాడు. కెరీర్‌లో 22వసారి ఫ్రెంచ్ ఓపెన్‌లో పాల్గొన్న నొవాక్ టోర్నీలో శుభారంభం చేశాడు. పురుషుల సింగిల్స్ మ్యాచ్‌లో గియోవన్నీ మ్పెట్షి పెరికార్డ్‌పై 5-7, 7-5, 6-1, 6-4 తేడాతో విజయం సాధించాడు. అయితే మ్యాచ్‌లో నొవాక్ మొదటి రౌండ్‌లో తన సెట్‌ను కోల్పోయాడు. ఆ తర్వాత నొవాక్ అద్భుతంగా పుంజుకున్నాడు. వరుసగా మూడు సెట్లలో నెగ్గి మ్యాచ్‌ను కైవసం చేసుకున్నాడు. ఇక రెండో మ్యాచ్‌లో ఫ్రెంచ్ ప్లేయర్ వాలెంటైన్ రాయర్‌ను నొవాక్ ఎదుర్కోనున్నాడు. ఈ మ్యాచ్ బుధవారం (మే 27) జరగనుంది.



# అదరగొట్టిన అర్జున్ టెండూల్కర్..

క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ తనయుడు అర్జున్ టెండూల్కర్ లక్నో సూపర్ జెయింట్స్ తరఫున అరంగేట్రం చేశాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 )లో భాగంగా శనివారం పంజాబ్ కింగ్స్ తో జరిగిన పోరులో అతడు ప్లేయింగ్ ఎలెవెన్‌లో ఆడాడు. ఈ మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ నెగ్గి ప్లే ఆఫ్స్ ఆశలను సజీవంగా ఉంచుకుంది. 2025 వరకు కూడా అర్జున్ టెండూల్కర్ ముంబై ఇండియన్స్‌కు ప్రాతినిధ్యం వహించాడు. ఒకటి రెండు మ్యాచ్‌లు కూడా ఆడాడు. అయితే 2026 సీజన్‌కు ముందు ట్రేడ్ ద్వారా లక్నో సూపర్ జెయింట్స్‌కు మారాడు. రంజీల్లో కూడా ముంబై తరుఫున అవకాశాలు రావడం లేదనే ఉద్దేశంతో గోవాకు అర్జున్ టెండూల్కర్ మారాడు.ఇక లక్నోకు మారిన తర్వాత కూడా అర్జున్ టెండూల్కర్‌కు వెంటనే అవకాశాలు రాలేదు. తొలి 13 మ్యాచ్‌లకు అతడు డ్రింక్స్ మోస్తూ కనిపించాడు. అయితే 14వ మ్యాచ్‌లో లక్నో తరఫున ఆడే అవకాశం వచ్చింది. ఈ సీజన్‌లో లక్నో అట్టర్ ఫ్లాప్ ప్రదర్శన చేసింది. కేవలం 4 మ్యాచ్‌ల్లోనే నెగ్గింది. 8 పాయింట్లతో సీజన్‌ను చివరి స్థానంతో ముగించింది.పంజాబ్ కింగ్స్‌తో జరిగిన పోరులో అర్జున్ టెండూల్కర్‌కు అవకాశం రాగా.. తొలుత బ్యాటింగ్‌లో 5 బంతుల్లో 5 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. ఇక బౌలింగ్‌లో మాత్రం ఆకట్టుకున్నాడు. 4 ఓవర్లు వేసిన అర్జున్ టెండూల్కర్ 36 పరుగులు ఇచ్చి ఒక వికెట్ తీశాడు. అదే సమయంలో ఎన్నో మ్యాచ్‌ల అనుభవం ఉన్న ఇతర బౌలర్లు ధారాళంగా పరుగులు సమర్పించుకున్నారు. పంజాబ్ కింగ్స్‌తో జరిగిన పోరులో అర్జున్ టెండూల్కర్‌వే బెస్ట్ బౌలింగ్ ఫిగర్స్. షమీ 2 వికెట్లు తీసినా 45 పరుగులు సమర్పించుకున్నాడు. ప్రిన్స్ యాదవ్ 3 ఓవర్లలో 32 పరుగులు.. మోసిన్ ఖాన్ 4 ఓవర్లలో 48 పరుగులు.. దిగ్వేష్ రాతీ 3 ఓవర్లలో 39 పరుగులు ఇచ్చుకున్నారు. వీరు ఈ సీజన్‌లో చాలా మ్యాచ్‌లే ఆడారు. అయితే వీరి కంటే అర్జున్ టెండూల్కర్ బెటర్‌గా బౌలింగ్ చేయడం విశేషం.అర్జున్ టెండూల్కర్ లక్నో డెబ్యూ అనంతరం సచిన్ టెండూల్కర్ ఎక్స్ వేదికగా ట్వీట్ వేశాడు. క్రికెట్‌లో సహనం చాలా ముఖ్యమన్నారు. తండ్రిగా గర్విస్తున్నానంటూ పేర్కొన్నాడు. నీకు ఎంతో ఇష్టమైన క్రికెట్ కోసం కష్టపడంటూ సలహా ఇచ్చాడు. ఈ క్రమంలో తొలి 13 మ్యాచ్‌ల్లో అవకాశాలు రాకపోయినా.. ఏ మాత్రం నిరాశ పడకుండా చివరి వరకు స్ఫూర్తితో ఉన్నావనే అదే నీకు అవకాశాన్ని తెచ్చిందని సచిన్ పేర్కొన్నాడు. ప్రస్తుతం ఈ ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.



# గేల్ రికార్డు బద్దలు కొడతా..

ఐపీఎల్ 2026 సీజన్లో రాజస్థాన్ రాయల్స్ యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ తన అద్భుతమైన బ్యాటింగ్‌తో అదరగొడుతున్నాడు. లీగ్ దశలో ప్రపంచ స్థాయి బౌలర్లను కూడా ఊచకోత కోస్తూ తన జట్టును ప్లేఆఫ్స్ చేర్చడంలో ఈ బీహార్ కుర్రోడు కీలక పాత్ర పోషించాడు. ముంబై ఇండియన్స్ జట్టుతో జరిగిన డూ ఆర్ డై మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ గెలిచి టాప్-4లో అడుగుపెట్టిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఆరెంజ్ క్యాప్ రేసులో దూసుకుపోతున్న వైభవ్ సూర్యవంశీ.. తాజాగా క్రికెట్ ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచే ఓ కీలక ప్రకటన చేశాడు. టీ20 క్రికెట్ చరిత్రలోనే ఎవరికీ సాధ్యం కాని రీతిలో డబుల్ సెంచరీ బాదుతానని వైభవ్ సూర్యవంశీ ధీమా వ్యక్తం చేశాడు. ఇటీవల ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ కెవిన్ పీటర్సన్ హోస్ట్ చేస్తున్న 'ది స్విచ్' అనే టాక్ షోలో వైభవ్ సూర్యవంశీ పాల్గొన్నాడు. ఈ సందర్భంగా పీటర్సన్‌తో మాట్లాడుతూ.. యూనివర్స్ బాస్ క్రిస్ గేల్ ఐపీఎల్‌లో నెలకొల్పిన ఒకే ఇన్నింగ్స్‌లో అత్యధిక పరుగుల (175లి) ఆల్‌టైమ్ రికార్డును తాను బద్దలు కొట్టాలనుకుంటున్నట్లు వెల్లడించాడు. "నాకు టీ20 క్రికెట్‌లో 200 పరుగులు చేయాలని ఉంది. నేను గనుక ఒక మ్యాచ్‌లో పూర్తి 20 ఓవర్లు క్రీజులో నిలబడి బ్యాటింగ్ చేయగలిగితే.. కచ్చితంగా క్రిస్ గేల్ రికార్డును దాటి డబుల్ సెంచరీ మార్క్‌ను అందుకుంటాను" అని వైభవ్ సూర్యవంశీ అత్యంత నమ్మకంతో స్పష్టం చేశాడు. 2013 ఐపీఎల్ సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరఫున గేల్ చేసిన 175 పరుగుల రికార్డు ఇప్పటివరకు పదిలంగా ఉంది. ఈ సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ తరఫున ఓపెనర్‌గా బరిలోకి దిగుతున్న వైభవ్ సూర్యవంశీ అద్భుతమైన ప్రదర్శనతో ఆకట్టుకుంటున్నాడు. ఇప్పటివరకు ఆడిన 14 మ్యాచ్‌ల్లో 41.64 సగటుతో, ఏకంగా 232.27 అనే అద్భుతమైన స్ట్రైక్ రేట్‌తో 583 పరుగులు సాధించాడు. ఇందులో ఒక సెంచరీ (హైదరాబాద్‌పై 103 పరుగులు) తో పాటు 3 హాఫ్ సెంచరీలు కూడా ఉన్నాయి.

# పద్మశ్రీ పురస్కారంతో మెరిసిన హర్మన్‌ప్రీత్ కౌర్

భారత మహిళల క్రికెట్ జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సోమవారం, మే 25, 2026న పద్మశ్రీ పురస్కారాన్ని ప్రదానం చేశారు. ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో, దేశ క్రికెట్‌కు ఆమె చేసిన విశేష కృషికి ఈ ఉన్నత గౌరవం దక్కింది. ఆమె నాయకత్వంలోనే గత నవంబర్‌లో భారత మహిళల జట్టు స్వదేశంలో ప్రపంచకప్‌ను గెలిచి చారిత్రక విజయాన్ని అందుకుంది. ఈ విజయంలో ఆమె కీలక పాత్ర పోషించారు. ప్రతిష్టాత్మక అవార్డును స్వీకరించడానికి క్రీమ్ రంగు సంప్రదాయ దుస్తులలో హాజరైన ఆమె అందరి దృష్టిని ఆకర్షించారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన మొదటి పౌర పురస్కారాల ప్రదానోత్సవంలో రాష్ట్రపతి రెండు పద్మ విభూషణ్‌లు, ఆరు పద్మ భూషణ్‌లు, 58 పద్మశ్రీ అవార్డులను అందించారు. 2026 సంవత్సరానికి మొత్తం 131 పద్మ పురస్కారాలకు కేంద్రం ఆమోదం లభించింది. వీటిలో ఐదు పద్మ విభూషణ్‌లు, 13 పద్మ భూషణ్‌లు, 113 పద్మశ్రీలు ఉన్నాయి. మిగిలిన గ్రహీతలను రెండో విడతలో సత్కరించనున్నారు.క్రీడా రంగం నుండి హర్మన్‌ప్రీత్ కౌర్ తో సహా పలువురు ప్రముఖులకు పద్మ పురస్కారాలు లభించాయి; భారత పురుషుల క్రికెట్ కెప్టెన్ రోహిత్ శర్మకు కూడా పద్మశ్రీ లభించినా హాజరు కాలేదు. టెన్నిస్ దిగ్గజం విజయ్ అమృత్‌రాజ్‌కు పద్మభూషణ్; బల్‌దేవ్ సింగ్, భగవాన్‌దాస్ రాయ్‌క్వార్, కె. పంజనీవేల్, ప్రవీణ్ కుమార్, సవితా పునియాకు పద్మశ్రీలను



అందించారు. హర్మన్‌ప్రీత్ కౌర్ తన తరం అత్యంత డైనమిక్, ప్రభావవంతమైన క్రికెటర్లలో ఒకరిగా నిలిచారు. ఆమె నాయకత్వ పటిమ భారత మహిళల క్రికెట్‌ను సరికొత్త శిఖరాలకు చేర్చింది. గత జనవరిలో ఈ అవార్డుకు ఎంపికైన ఆమె, తన విశేషమైన కెరీర్‌లో మరో మైలురాయిని అధిగమించారు.

# పంజాబ్ యంగ్ ప్లేయర్లపై యువీ ఫైర్!

2026 ఐపీఎల్ నుంచి పంజాబ్ కింగ్స్ అనూహ్య రీతిలో నిష్క్రమించింది. తొలి ఏడు మ్యాచ్‌ల్లో ఓటమి ఎరుగని ఆ జట్టు, సెకండ్ హాఫ్‌లో ఘోర ప్రదర్శనతో వరుసగా ఆరు మ్యాచ్‌ల్లో ఓడింది. ఎట్టకేలకు చివరి లీగ్ మ్యాచ్ నెగ్గినా ప్లేఆఫ్స్ చేరకుండానే ఇంటిబాట పట్టింది. దీంతో ఆ జట్టు వివాదాల్లో నిలిచింది. ప్లేయర్లపై, ఫ్రాంచైజీపై అనేక ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమంలో లీగ్ స్టేజ్ ముగిసిన తర్వాత మాజీ క్రికెటర్ యువరాజ్ సింగ్ పంజాబ్ యువ ఆటగాళ్లపై చేసిన కామెంట్స్ ఇప్పుడు వైరల్‌గా మారాయి. జట్టుకు చెందిన పలువురు ఆటగాళ్లను 'చెప్పులతో కొట్టే సమయం వచ్చింది' అని అన్నాడు. ఈ సీజన్‌లో పంజాబ్ తమ చివరి మ్యాచ్ లఖ్‌నవూతో ఆడింది. ఈ మ్యాచ్ అనంతరం పంజాబ్ కింగ్స్ ఆటగాడు హర్‌ప్రీత్ బ్రార్ తన సోషల్ మీడియాలో ఒక పోస్ట్ చేశాడు. ఆ పోస్ట్‌లో హర్‌ప్రీత్‌కు ఇరువైపులా బౌలర్ అర్ష్‌దీప్ సింగ్, ఓపెనింగ్ బ్యాటర్ ప్రియాంశ్ ఆర్య కూడా కూర్చొని ఉన్నారు. ఈ పోస్టులో అతడు అర్ష్‌దీప్ సింగ్‌ను 'బ్లాగర్' అని, ప్రియాంశ్ ఆర్యను 'స్లాగర్' అని హర్‌ప్రీత్ సంబోధించాడు. ఈ పోస్ట్‌కు యువీ స్పందించాడు. "మీ అందరినీ చెప్పు దెబ్బలు కొట్టాల్సిన సమయం వచ్చింది" అని కామెంట్ రాసుకొచ్చాడు. దీంతో ఇది వైరల్‌గా మారింది. వాస్తవానికి అర్ష్‌దీప్, అభిషేక్ శర్మ, ప్రియాంశ్ ఆర్య హర్‌ప్రీత్ బ్రార్‌లాంటి యువ క్రికెటర్లు యువరాజ్‌ను గురువుగా భావిస్తారు. వాళ్లకు యువీ శిక్షణ కూడా ఇచ్చాడు. ఈ సీజన్ ప్రారంభానికి ముందు కూడా యువరాజ్ సింగ్ పంజాబ్ జట్టుకు చెందిన ఈ ఆటగాళ్లకు శిక్షణ ఇచ్చాడు. ఈ కారణంగానే యువ ఆటగాళ్లు కూడా యువరాజ్ పట్ల ఎంతో గౌరవంగా ఉంటారు. అందుకే తన శిష్యులు చేసే తప్పుల పట్ల యువరాజ్ సింగ్ తరచుగా బహిరంగంగానే తన ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తుంటాడు. ఈ క్రమంలోనే వాళ్లపై ఉన్న చనువుతో యువీ అలా అన్నాడన్నమాట!వాస్తవానికి ఈ సీజన్‌లో అర్ష్‌దీప్ సింగ్‌పై పంజాబ్ భారీ అంచనాలు పెట్టుకుంది. కానీ అతడి నుంచి ఆశించిన స్థాయిలో ప్రదర్శన రాలేదు. మొత్తం 14 మ్యాచ్‌లలో అతడు 14 వికెట్లు మాత్రమే తీయగలిగాడు. పైగా 10.20 ఎకానమీ రేటుతో పరుగులు ఇచ్చాడు. మరోవైపు హర్‌ప్రీత్ బ్రార్‌కు కేవలం 2 మ్యాచ్‌ల్లోనే ఆడే అవకాశం వచ్చింది. ఆ రెండు మ్యాచ్‌ల్లోనూ అతడు పెద్దగా ఆకట్టుకోలేదు. 2 వికెట్లు మాత్రమే తీయగలిగాడు. ప్రియాంశ్ ఆర్య వీళ్లిద్దరి కంటే కాస్త బెటర్‌గా ఆడాడు.



అతడు ఈ సీజన్‌లో 13 మ్యాచ్‌ల్లో 364 పరుగులు సాధించాడు. స్ట్రైక్ రేట్ 200 ఉండడం విశేషం. కానీ, టోర్నమెంట్ చివరి దశకు వచ్చేసరికి అతడు కూడా ఫామ్ కోల్పోయాడు. ఇది పంజాబ్‌ను తీవ్రంగా దెబ్బతీసింది. అయితే పేసర్ అర్ష్‌దీప్ సింగ్ తనకు ఖాళీ టైమ్ దొరికినప్పుడు ఇన్‌స్టా రీల్స్ చేస్తుంటాడు. డ్రెస్సింగ్ రూమ్‌లో సరదా సంఘటనల్ని వీడియో తీసి సోషల్ మీడియాలో అప్లోడ్ చేస్తుంటాడు. ఈ క్రమంలోనే రీసెంట్‌గా ముంబయి ఇండియన్స్ ప్లేయర్ తిలక్ వర్మను 'అంధేరా' అనే పదంతో సంభోదించడం కాంట్రవర్సీ అయ్యింది.

# పెద్ది' కోసం నిజాయితీగా, ప్రాణం పెట్టి పనిచేశాం

## రాసిపెట్టుకోండి.. 'పెద్ది' వన్ ఆఫ్ ది బెస్ట్ ఫిల్మ్స్ అవుతుంది
## బెంగళూరు ప్రెస్ మీట్ లో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ మోస్ట్ ఎవైటెడ్ యాక్షన్ డ్రామా 'పెద్ది' దేశవ్యాప్తంగా హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. ఈ చిత్రం ఇప్పటికే అద్భుతమైన గ్లింప్స్, రెండు చార్ట్ బస్టర్ పాటలు, పవర్ ఫుల్ థియేట్రికల్ ట్రైలర్‌తో ప్రేక్షకులను మెస్మరైజ్ చేస్తోంది. బుచ్చి బాబు సానా దర్శకత్వంలో మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. పెద్ది జూన్



4న ప్రపంచవ్యాప్తంగా ఘనంగా విడుదల కానుంది. జూన్ 3న ప్రత్యేక ప్రీమియర్‌లు ప్రదర్శించనున్నారు. ఈ నేపథ్యంలో చిత్ర బృందం బెంగళూరులో గ్రాండ్ ప్రెస్ మీట్ నిర్వహించింది. బెంగళూరు ప్రెస్ మీట్ లో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ మాట్లాడుతూ.. కన్నడ ప్రేక్షకులందరికీ నమస్కారం. అభిమానులందరికీ హృదయ పూర్వక ధన్యవాదాలు. నాకు నచ్చిన పని, తెలిసిన పని చేస్తూ ఇంత ప్రేమను పొందడం అదృష్టంగా భావిస్తున్నాను. మీ అందరికీ, దేవుడికి నమస్కరిస్తున్నాను. దాదాపు రెండున్నర సంవత్సరాల తర్వాత మళ్లీ మీ ముందుకు వస్తున్నాను. ఈ సినిమా కోసం మేమంతా ఎంతో నిజాయితీగా, ప్రాణం పెట్టి పనిచేశాం. రాసిపెట్టుకోండి... ఇది వన్ ఆఫ్ ది బెస్ట్ ఫిల్మ్స్ అవుతుంది. శివన్న నాకు ఒక ఫాదర్, ఒక అంకుల్, ఒక బ్రదర్‌లాంటి వారు. ఆయన భారతీయ సినీ పరిశ్రమలో ఒక లెజెండ్, కన్నడ చిత్రసీమకు చక్రవర్తి. అలాంటి గొప్ప నటుడితో కలిసి పనిచేయడం నా జన్మ ధన్యమైందని భావిస్తున్నాను. ఏఆర్ రెహమాన్ గారు ఈ చిత్రంలో భాగం కావడం చాలా ఆనందంగా ఉంది. జాన్వీ గారు కూడా ఈ సినిమా కోసం ఎంతో నిజాయితీగా పనిచేశారు. మా నిర్మాత సతీష్ గారికి ఇది తొలి చిత్రం. ఆయన హార్ట్ ఫుల్ గా చేశారు. బుచ్చిబాబు లేకపోతే ఈ సినిమా లేదు. అలాగే జగపతిబాబు గారికి, డీవోపీ రత్నవేలు గారికి ధన్యవాదాలు. ఈ సినిమా జరగడానికి ప్రధాన కారణమైన సుకుమార్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు. నా జీవితంలో నేను చేసిన మోస్ట్ ఇన్స్పైరింగ్ ఫిలిం 'పెద్ది'. జూన్ 4న మీరందరూ తప్పకుండా థియేటర్లలో ఈ సినిమాను చూస్తారని కోరుకుంటున్నాను. కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. రామ్ చరణ్ చాలా కష్టపడి ఈ స్థాయికి వచ్చారు. తన తొలి సినిమా నుంచి ఇప్పటి వరకు ఎంతో నిజాయితీగా పనిచేస్తూ వచ్చారు. తల్లిదండ్రులు, పవన్ కళ్యాణ్ గారు, అభిమానుల ఆశీర్వాదాలు ఆయనకు ఎప్పుడూ వుంటాయి. ఒక సందర్భంలో పవన్ కళ్యాణ్ గారు, రామ్ చరణ్ గారు ఒక కార్యక్రమంలో పక్కపక్కనే కూర్చున్నారు. వారి మధ్య ఆప్యాయత నన్ను ఎంతో హత్తుకుంది. నాకు పునీత్‌తో ఉన్న అనుబంధం లాంటిదే. రామ్ చరణ్ అంటే నాకు చాలా ఇష్టం. ఆయనతో కలిసి పనిచేయడం ఎంతో ఆనందంగా అనిపించింది. నిర్మాత సతీష్ గారు, దర్శకుడు బుచ్చిబాబు గారు, రత్నవేలు గారు అందరూ నాకు ఎంతో ప్రేమ, ఆప్యాయత చూపించారు. 'పెద్ది' సినిమాతో రామ్ చరణ్ గారికి కచ్చితంగా నేషనల్ అవార్డు వస్తుందని నేను నమ్ముతున్నాను. చిరంజీవి గారంటే మనందరికీ ఎంతో అభిమానం. ఆయన పుట్టినరోజు సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలో నేను కూడా పాల్గొని రక్తదానం చేశాను. ప్రేక్షకులు చిరంజీవి గారి కుటుంబాన్ని ఎంతో ప్రేమిస్తారు. అలాంటి ఆప్యాయతను నేను ఎక్కడా చూడలేదు. మన మధ్య భాషా భేదాలు లేవు. మంచి కళాకారులను మనం ఎప్పుడూ ప్రేమతో ఆదరిస్తాం. ఈ సినిమాలో ఒక పాత్ర ఉందని చెప్పగానే నేను వెంటనే చేస్తానని చరణ్ గారికి చెప్పాను. బుచ్చిబాబు గారు నా పాత్రను ఎంతో అద్భుతంగా తీర్చిదిద్దారు.

మా ఇద్దరి మధ్య ఉండే బాండింగ్ ప్రేక్షకులను తప్పకుండా ఆకట్టుకుంటుంది. ఈ సినిమాలో బలమైన భావోద్వేగం ఉంది. బుచ్చిబాబు గారు చెప్పిన కథ ప్రతి ప్రేక్షకుడిని కచ్చితంగా కనెక్ట్ చేస్తుంది. 'పెద్ది' పాత్ర ప్రతి ఒక్కరి హృదయంలో నిలిచిపోతుంది. జూన్ 4 కోసం నేనూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. హీరోయిన్ జాన్వీ కపూర్ మాట్లాడుతూ.. నమస్తే బెంగళూరు. జూన్ 4న మా 'పెద్ది' సినిమా విడుదల కానుంది. ఇది చాలా ప్రత్యేకమైన కథ. అందరూ తప్పకుండా థియేటర్లలో చూసి ఆదరిస్తారని ఆశిస్తున్నాను. దర్శకుడు బుచ్చిబాబు గారు అద్భుతమైన కథను తెరకెక్కించారు.

ఈ సినిమాలో రామ్ చరణ్ గారితో కలిసి నటించడం నాకు ఎంతో ఆనందంగా ఉంది. అలాగే మన కన్నడ సూపర్ స్టార్ శివన్న గారితో ఒక సీన్‌లో నటించే అవకాశం రావడం నా జీవితంలో గొప్ప గౌరవంగా భావిస్తున్నాను. జూన్ 4న మీరందరూ థియేటర్లలో 'పెద్ది'ని చూసి ఎంజాయ్ చేస్తారని ఆశిస్తున్నాను. నిర్మాత వెంకట సతీష్ కిలారు మాట్లాడుతూ: అందరికీ నమస్కారం.

'పెద్ది'లాంటి ప్రతిష్టాత్మక చిత్రాన్ని నిర్మించే అవకాశం రావడం నా అదృష్టంగా భావిస్తున్నాను. ఇది ఒక అద్భుతమైన స్పోర్ట్స్ డ్రామా. కుటుంబ సమేతంగా చూసే అన్ని అంశాలు ఇందులో ఉన్నాయి. రామ్ చరణ్ గారు ఈ సినిమా కోసం అహర్నిశలు కష్టపడ్డారు. ఆయన అంకితభావం, శ్రమ స్క్రీన్‌పై ప్రతి క్షణంలో కనిపిస్తుంది. మేమంతా ఎంతో ప్రేమతో ఈ సినిమాను రూపొందించాం. జూన్ 4న మీరందరూ థియేటర్లలో 'పెద్ది'ని చూసి ఎంజాయ్ చేస్తారని ఆశిస్తున్నాను.




# వేణు ఉడుగుల చేతుల మీదుగా 'సింగిల్ రాజు' టైటిల్, గ్లిమ్స్ విడుదల

టాలీవుడ్‌లో మరో అందమైన గ్రామీణ ప్రేమకథ ప్రేక్షకుల ముందుకు రానుంది. విశ్వస్, మౌనిక, దివ్య ప్రధాన పాత్రల్లో, ఎస్.ఎస్. వర్మ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'సింగిల్ రాజు'. విభిన్నమైన టైటిల్‌తో ఇప్పటికే ఆసక్తి రేకెత్తిస్తున్న ఈ సినిమా టైటిల్ పోస్టర్, గ్లిమ్స్ విడుదల కార్యక్రమం హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్స్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దర్శకుడు, నిర్మాత వేణు ఉడుగుల ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన చేతుల మీదుగా 'సింగిల్ రాజు' టైటిల్ పోస్టర్‌తో పాటు గ్లిమ్స్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వేణు ఉడుగుల మాట్లాడుతూ.. "ఎస్.ఎస్. వర్మ, విశ్వస్ ఇద్దరూ నాకు ఎంతో ఇష్టం. ఈ సినిమా కథ వినగానే చాలా ఇంట్రెస్టింగ్‌గా అనిపించింది. ఎంతో దృఢ సంకల్పంతో ఈ సినిమాను ప్రారంభించారు. చాలా బాగా తెరకెక్కిస్తున్నారు. చిత్ర యూనిట్ మొత్తం మంచి కష్టపడి పనిచేస్తోంది. ఈ సినిమా పెద్ద విజయాన్ని అందుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని తెలిపారు. దర్శకుడు ఎస్.ఎస్. వర్మ మాట్లాడుతూ.. "వేణు ఉడుగుల అన్న సపోర్ట్ లేకపోతే ఈ సినిమా సాధ్యమయ్యేది కాదు. ఈ సినిమా కోసం నాకంటే ఎక్కువగా మా అమ్మానాన్నలు కష్టపడ్డారు. ప్రేక్షకులను తప్పకుండా అలరించే మంచి ఎంటర్‌టైనర్‌గా 'సింగిల్ రాజు' నిలుస్తుందనే నమ్మకం ఉంది" అన్నారు. హీరో విశ్వస్ మాట్లాడుతూ.. "దర్శకుడు ఎస్.ఎస్. వర్మ మేము ఎంతో ప్యాషన్ తో చేస్తున్న సినిమా. విలేజ్ లో షూటింగ్ జరుగుతున్నప్పుడు అక్కడ అందరూ సపోర్ట్ చేశారు. మా సినిమా ను ప్రతి ఒక్కరు ఆదరించాలని కోరుకుంటున్నాం." అని అన్నారు. హీరోయిన్లు మౌనిక, దివ్య మాట్లాడుతూ.. మా సినిమా అందరికి నచ్చుతుందనే నమ్మకం ఉంది. విలేజ్ బ్యాక్ గ్రౌండ్ లో జరిగే కథలో అన్ని ఎలిమెంట్స్ ఉంటాయి. డైరెక్టర్ కు థాంక్స్. టీమ్ అందరూ సపోర్ట్ చేశారు. అని అన్నారు. టైటిల్ లోగోలో కనిపిస్తున్న 'బ్రోకెన్ హార్ట్' ఎమోజీని బట్టి ఈ చిత్రం యూత్‌ఫుల్ లవ్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్నట్లు తెలుస్తోంది. గ్రామీణ నేపథ్యంతో తెరకెక్కుతున్న ఈ సినిమాపై ఇప్పటికే ఆసక్తి నెలకొంది. త్వరలోనే నటీనటులు, ఇతర విశేషాలను చిత్ర బృందం అధికారికంగా ప్రకటించనుంది.

# ఘనంగా 'బ్లాస్ట్ జోన్' ప్రెస్ మీట్.. మే 28న థియేటర్లలో భారీ విడుదల!

యాక్షన్ కింగ్ అర్జున్ సర్జా, ప్రీతి ముకుందన్, అభిరామి ప్రధాన పాత్రల్లో నటించిన మోస్ట్ అవేటెడ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'బ్లాస్ట్ జోన్' చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా విడుదల చేస్తోంది. సుభాష్ కె రాజ్ దర్శకత్వంలో ఏజీఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మించిన ఈ చిత్రానికి 'కేజీఎఫ్' ఫేమ్ రవి బస్రూర్ సంగీతం అందించడం విశేషం. మే 28న ఈ చిత్రం థియేటర్లలో సందడి చేయడానికి సిద్ధంగా ఉన్న నేపథ్యంలో, సోమవారం హైదరాబాద్‌లోని పార్క్ హయత్ హోటల్‌లో చిత్ర యూనిట్ ప్రెస్ మీట్ నిర్వహించింది. ఈ సందర్భంగా యాక్షన్ కింగ్ అర్జున్ సర్జా మాట్లాడుతూ.. "అందరికీ హృదయకపూర్వక నమస్కారాలు. ఈ 'బ్లాస్ట్ జోన్' సినిమా నాకు ఎంతో ప్రత్యేకమైనది. సినిమా పూర్తయిన తర్వాత అవుట్ పుట్ చూసుకొని సంతృప్తి చెందే సినిమాలు కొన్ని ఉన్నాయి. అలాంటి సినిమా 'బ్లాస్ట్ జోన్'. మన తల్లిదండ్రులకో, మన వాళ్ళకో అన్యాయం జరిగితే న్యాయం కోసం మనం ఖచ్చితంగా పోరాడతాం. అయితే ఈ సమాజంలో ఎవరికి అన్యాయం జరిగినా పోరాడాలి అనే సందేశాన్ని ఈ సినిమా చెబుతుంది. ఎవరో వచ్చి మనల్ని కాపాడతారు అని ఎదురు చూడకుండా, మనల్ని మనం కాపాడుకోవడానికి ఏం చేయాలి? తల్లిదండ్రులుగా ఆడబిడ్డల్లో ధైర్యాన్ని ఎలా నింపాలి? వంటి అద్భుతమైన అంశాలు ఇందులో ఉంటాయి. నేను ఎన్నో సినిమాల్లో యాక్షన్ సన్నివేశాలు చేశాను. కానీ, ఈ సినిమాలో అభిరామి, ప్రీతి ముకుందన్ నాకంటే బాగా ఫైట్లు చేశారు. ప్రత్యేకంగా మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ పొంది, ఈ సినిమా కోసం ఎంతో కష్టపడ్డారు. 'బ్లాస్ట్ జోన్' సినిమాలో ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి. రవి బస్రూర్ గారు అద్భుతమైన నేపథ్య సంగీతం అందించారు. నేపథ్య సంగీతం కోసం ఏకంగా 40-45 రోజులు కేటాయించారు. సాంకేతికంగా ప్రతి విభాగం అద్భుతంగా పని చేసింది. విజువల్స్ బాగుంటాయి. ఫైట్స్ చాలా కొత్తగా ఉంటాయి. ఈ సినిమాలో నా పాత్ర ఎంతో ఆసక్తికరంగా ఉంటుంది. పిట్ట కొంచెం కూత ఘనం అన్నట్టుగా మా సుభాష్ కె రాజ్ వయసులో చాలా చిన్నవాడు కానీ, గొప్పగా సినిమాను తెరకెక్కించాడు. ఇది విభిన్నమైన చిత్రం. మీ అందరికీ ఖచ్చితంగా నచ్చుతుంది. తమిళంలో అగ్ర నిర్మాణ సంస్థ ఏజీఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ మా సినిమాను నిర్మించడం గర్వంగా ఉంది. అలాగే తెలుగులో ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ద్వారా నాగవంశీ గారు తెలుగు రాష్ట్రాల్లో మా సినిమాను విడుదల చేస్తుండటం సంతోషంగా ఉంది. ఇది మీకు డబ్బింగ్ సినిమాలా అనిపించదు. ప్రతి పాత్ర మీకు కనెక్ట్ అవుతుంది. ఇది మహిళా సాధికారతకు కమర్షియల్ అంశాలు జోడించి చేసిన గొప్ప చిత్రం 'బ్లాస్ట్ జోన్'. ఈ సినిమాను మీరందరూ మే 28న థియేటర్లలో చూసి ఎంజాయ్ చేయండి." అన్నారు. నటి అభిరామి మాట్లాడుతూ..



"అందరికీ నమస్కారం. 'బ్లాస్ట్ జోన్' ట్రైలర్ మీ అందరికీ నచ్చిందని అనుకుంటున్నాను. ఇలాంటి మంచి మాస్ మూవీతో మీ ముందుకు వస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది. ఇంత మాస్ క్యారెక్టర్ నేనెప్పుడూ చేయలేదు. ఒక చిన్న ఫైట్ కూడా చేయలేదు. సాధు మనిషిని నేను. అలాంటి నన్ను ఈ సినిమాలో నన్ను కొత్తగా చూపించారు మా దర్శకుడు. ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డాను. గాయం కూడా అయింది. మీకు వినోదం అందించడం కోసం ఏమైనా చేయొచ్చు. టీమ్ అందరం ఎంతో కష్టపడి ఈ సినిమా చేశాము. ప్రత్యేక శిక్షణ కూడా తీసుకున్నాను. ట్రైలర్ కు అద్భుతమైన స్పందన లభించింది. ఇదొక మాస్ మసాలా ఫిల్మ్. విజువల్స్, మ్యూజిక్, స్టంట్స్ అద్భుతంగా ఉంటాయి. ఇది ఖచ్చితంగా థియేటర్లో చూసి అనుభూతి చెందాల్సిన సినిమా. మే 28న థియేటర్లలో 'బ్లాస్ట్ జోన్' సినిమా చూసి ఎంజాయ్ చేయండి." అన్నారు. నటి ప్రీతి ముకుందన్ మాట్లాడుతూ.. "అందరికీ నమస్కారం. మన 'బ్లాస్ట్ జోన్' మూవీ మే 28న థియేటర్లలో విడుదలవుతోంది. మీ అందరూ థియేటర్లో సినిమాను చూసి ఆదరిస్తారని కోరుకుంటున్నాను. తెలుగు ట్రైలర్ పై ప్రేక్షకుల ఎంతో ప్రేమ కురిపించారు. ఈ సినిమా తెలుగులో ఘన విజయం సాధిస్తుందనే నమ్మకం ఉంది. తెలుగులో మా సినిమాను విడుదల చేస్తున్న సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ కు ధన్యవాదాలు." అన్నారు. దర్శకుడు సుభాష్ కె రాజ్ మాట్లాడుతూ.. "అందరికీ నమస్కారం. ముందుగా నన్ను, నా కథను నమ్మి నాకు ఈ అవకాశమిచ్చిన నిర్మాత అఘోరం గారికి ధన్యవాదాలు. ఈ సినిమాలో మీరు వింటేజ్ అర్జున్ గారిని చూస్తారు. తమిళ్ లాగానే తెలుగులో కూడా అర్జున్ గారికి ఎందరో అభిమానులు ఉన్నారు. ఈ సినిమా అర్జున్ గారి అభిమానులకు ఒక ట్రీట్ లా ఉంటుంది. ప్రీతి ముకుందన్ గారు, అభిరామి గారు అద్భుతంగా నటించారు. ఈ సినిమాను నమ్మి, తెలుగులో విడుదల చేస్తున్న సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నాగవంశీ గారికి కృతజ్ఞతలు. 'బ్లాస్ట్ జోన్' ట్రైలర్ కింద నేను కామెంట్స్ చూశాను. మీ అందరికీ ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయని అర్థమైంది. మీ అంచనాలకు ఏ మాత్రం తగ్గకుండా ఈ సినిమా ఉంటుంది. 'బ్లాస్ట్ జోన్' సినిమా మీ అందరికీ నచ్చుతుందనే నమ్మకం ఉంది. ఇందులోని ప్రతి పాత్ర మీకు కనెక్ట్ అవుతుంది." అన్నారు. అసోసియేట్ క్రియేటివ్ ప్రొడ్యూసర్ ఐశ్వర్య కల్పాత్తి మాట్లాడుతూ.. "తెలుగులో మా చిత్రాన్ని భారీస్థాయిలో విడుదల చేస్తున్న సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నాగవంశీ గారికి కృతజ్ఞతలు. భవిష్యత్ లో సితార భాగస్వామ్యంతో మరిన్ని సినిమాలు చేయాలని కోరుకుంటున్నాను. మా సినిమాకు మీడియా నుంచి లభిస్తున్న మద్దతుకు ధన్యవాదాలు. మీరందరూ మా సినిమాను చూసి ఆదరిస్తారని ఆశిస్తున్నాను." అన్నారు.

# జూన్‌లో ప్రారంభం కానున్న తెలుగు తొలి ట్రావెల్ OTT ప్లాట్‌ఫామ్

## కాన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ సందర్భంగా 'బిగ్ బాస్' ఫేమ్ శ్రీ సత్య చేతుల మీదగా 'విహారి OTT' గ్లోబల్ విజన్ ఆవిష్కరణ



ప్రతిష్టాత్మకమైన కాన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ లో విహారి OTT టీమ్ ప్రత్యేక ప్రివ్యూ విడుదల చేసింది. దీంతో తెలుగు డిజిటల్ ఎంటర్‌టైన్‌మెంట్ ట్రావెల్ స్టోరీల రంగంలో కొత్త అధ్యాయం ప్రారంభమైంది. 18 ఏళ్లుగా ట్రావెల్ కార్యక్రమాలతో ప్రేక్షకులను అలరిస్తున్న విహారి, ఇప్పుడు పూర్తిస్థాయి గ్లోబల్ ట్రావెల్ OTT ప్లాట్‌ఫామ్‌గా మారుతోంది. తెలుగు మీడియాలో ట్రావెల్ షోలలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న విహారి, ప్రపంచంలోని పర్యాటక ప్రదేశాలు, సంస్కృతి, సంప్రదాయాలు, రుచులు, ప్రత్యేకతలను ప్రేక్షకులకు చేరవేసింది. ఇప్పటికే టెలివిజన్ ద్వారా ఎన్నో అద్భుతమైన ప్రయాణ కథనాలు అందించిన విహారి, ఇప్పుడు OTT రూపంలో మరింత విస్తృతంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. తెలుగు భాషలో ట్రావెల్‌కు మాత్రమే అంకితమైన తొలి OTT ప్లాట్‌ఫామ్‌గా విహారి OTT జూన్‌లో గ్రాండ్‌గా ప్రారంభం కానుంది.

# నెట్‌ఫ్లిక్స్‌లో ధనుష్ కర

కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ నటించిన యాక్షన్ థ్రిల్లర్ 'కర' సినిమా కోసం ఎదురుచూస్తున్న అభిమానులకు ప్రముఖ ఓటీటీ దిగ్గజం నెట్‌ఫ్లిక్స్ అదిరిపోయే వార్త చెప్పింది. థియేటర్లలో సందడి చేసిన ఈ చిత్రం ఇప్పుడు డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. ఇప్పటికే మే 28 నుంచి స్ట్రీమింగ్ ప్రారంభం కానుందనే వార్తలు వినిపించగా.. తాజాగా ఈ మూవీ భాషల విషయంలో కూడా అధికారిక స్పష్టత వచ్చింది. కేవలం తమిళ ప్రేక్షకులకు మాత్రమే కాకుండా దేశవ్యాప్తంగా ఉన్న సినీ అభిమానులను దృష్టిలో పెట్టుకుని నెట్‌ఫ్లిక్స్ ఈ చిత్రాన్ని పాన్ ఇండియా స్థాయిలో అందుబాటులోకి తీసుకురానుంది. తమిళంతో పాటు తెలుగు, హిందీ, కన్నడ, మలయాళం భాషల్లో కూడా ఈ సినిమాను మే 28 నుంచి స్ట్రీమింగ్ చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. దీనికి సంబంధించిన పోస్టర్‌ను సోషల్ మీడియా వేదికగా విడుదల చేయడంతో అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది. దర్శకుడు విఘ్నేష్ రాజా తెరకెక్కించిన ఈ చిత్రంలో ధనుష్ 'కరస్వామి' అనే లోకల్ దొంగ పాత్రలో కనిపించనున్నారు. తన కెరీర్‌లో మరో డిఫరెంట్ క్యారెక్టర్‌తో ప్రేక్షకులను ఆకట్టుకునేందుకు ప్రయత్నించారు. సినిమా థియేటర్లలో విడుదలైనప్పుడు మిక్స్‌డ్ రెస్పాన్స్ వచ్చినప్పటికీ.. ధనుష్ నటన, యాక్షన్ సన్నివేశాలు మంచి ప్రశంసలు అందుకున్నాయి.

## పర్సెంటేజీల కోసం ఎగ్జిబిటర్ల ఆందోళన

### రంగంలోకి దిగిన మెగాస్టార్ చిరంజీవి

తెలుగు చలనచిత్ర పరిశ్రమలో గత కొన్ని రోజులుగా నిర్మాతలు, సింగిల్ స్క్రీన్ థియేటర్ల యజమానుల మధ్య కొనసాగుతున్న వివాదం ఇప్పుడు కీలక దశకు చేరుకుంది. కలెక్షన్లలో వాటా పద్ధతి అయిన 'పర్సంటేజ్ సిస్టమ్' అంశంపై రెండు వర్గాల మధ్య విభేదాలు మరింత తీవ్రరూపం దాల్చడంతో, పరిశ్రమలో పెద్దదిక్కుగా భావించే మెగాస్టార్ చిరంజీవి ఈ సమస్య పరిష్కారానికి స్వయంగా ముందుకు వచ్చారు. తెలంగాణ ఎగ్జిబిటర్ల అసోసియేషన్ ప్రతినిధులు చిరంజీవిని ఆయన నివాసంలో కలవనున్నట్లు సమాచారం.

ప్రస్తుతం మల్టీప్లెక్స్‌లలో కలెక్షన్ల ఆధారంగా పర్సంటేజ్ షేరింగ్ విధానం అమలులో ఉంది. అయితే సింగిల్ స్క్రీన్ థియేటర్ల విషయంలో మాత్రం



పాత ఫిక్స్‌డ్ రెంటల్ పద్ధతినే కొనసాగిస్తున్నారని ఎగ్జిబిటర్లు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఓటీటీ ప్లాట్‌ఫామ్‌ల ప్రభావం, విద్యుత్ ఛార్జీల పెరుగుదల, నిర్వహణ ఖర్చులు భారీగా పెరగడం వల్ల సింగిల్ స్క్రీన్ థియేటర్ల పరిస్థితి క్లిష్టంగా మారిందని వారు చెబుతున్నారు. సినిమా హిట్ అయినా, ఫ్లాప్ అయినా ఒకే స్థిర అద్దె చెల్లించాల్సి రావడం తమపై తీవ్ర ఆర్థిక భారం పెడుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దేశంలోని ఇతర ప్రాంతాల్లో అమలవుతున్న రెవెన్యూ షేరింగ్ విధానాన్ని ఇక్కడ కూడా అమలు చేయాలని ఎగ్జిబిటర్లు డిమాండ్ చేస్తున్నారు. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు సనా దర్శకత్వంలో తెరకెక్కిన భారీ చిత్రం 'పెద్ది' జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సినిమా విడుదల సమయంలోనే ఈ వివాదం మరింత వేడెక్కింది. 'పెద్ది' సినిమా నుంచే పర్సంటేజ్ విధానం అమలు చేయాలని తెలంగాణ ఎగ్జిబిటర్ల సంఘం పట్టుబడుతున్నట్లు తెలుస్తోంది. పరిశ్రమలో పెద్ద సమస్యలు వచ్చినప్పుడు ముందుండి స్పందించే వ్యక్తిగా చిరంజీవికి ప్రత్యేక గుర్తింపు ఉంది. ఈసారి ఒకవైపు తన కుమారుడు రామ్ చరణ్ సినిమా విడుదల, మరోవైపు థియేటర్ల యజమానుల సమస్యలు ఉండటంతో ఆయన ఈ వివాదంలో జోక్యం చేసుకున్నట్లు తెలుస్తోంది

Published ,printed and owend by Sudheer Kumar Katepally printed at Sree sesha Sai enterprises , plot no .98/part 1,co-operative industrial estate phase-II, Gandhi nagar Hyderabad,Medchal Malkajgiri , Telangana-500037. Published at 6-3-553,Flat no .G2, CLassic Court Ane A, opp:NKM Grand hotel, Erramanzil Colony, Somajiguda, Hyderabad, Telangana-500082.Editor : Sudheer kumar katepally ph: 9000657700 PRGI NO: TGTEL/26/A2380